PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 45 సంచిక : 147 | విజయవాడ, సోమవారం 29 డిసెంబర్ 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Monday 29 December 2025 | Rs

కేరళలో బిజెపిని పెంచుతున్న కాంగ్రెస్

- ముఖ్యమంత్రి పినరయి విజయన్ విమర్శ
- మట్టత్తూర్‌లో హస్తం గుర్తుతో గెలిచినవారంతా కాషాయ పార్టీలోకే..

7

హంపి, అర్జున్‌లకు కాంస్యం

న్యూఢిల్లీ : దోహాలో జరిగిన వరల్డ్ ర్యాపిడ్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో భారత్‌కు చెందిన కోనేరు హంపి, అర్జున్ ఇరిగైశి కాంస్యాలు సాధించారు. మహిళల విభాగంలో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన హంపి మూడోస్థానంలో సరిపెట్టుకున్నారు. అలగ్జాండ్ర (రష్యా), జూ జినర్ (చైనా)తో కలిసి సంయుక్తంగా 8.5 పాయింట్లు సాధించినా టైబ్రేకర్ స్కోరు తక్కువగా ఉండటంతో హంపి చివరి కాంస్యం గెలిచారు. పురుషుల విభాగంలో మాగ్నస్ కార్లసన్ మరోసారి టైటిల్‌ను నిలబెట్టుకున్నాడు.రెండో స్థానంలో రష్యాకు చెందిన అర్టెమైవ్ 9.5 పాయింట్లతో నిలిచాడు. ఇక భారత్ గ్రాండ్ మాస్టర్ అర్జున్ ఇరిగేశి 9.5 పాయింట్లతో క్యాంస పతకం సాధించాడు.

విస్తీర్ణం హెచ్చు తగ్గులపై నచ్చజెప్పేదెలా?

పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీపై అధికారుల్లో ఆందోళన

రాష్ట్ర వ్యాప్తంగా2వ తేది నుండి ప్రారంభం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా భూములు రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో భూ యజమానులకు రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పులను సరిచేయడంతో పాటు భూ విస్తీర్ణాన్ని సవరించి పాస్‌పుస్తకాలు పంపిణీ చేయడమనేది ఇప్పుడు రెవెన్యూ యంత్రాంగానికి కత్తిమీద సాములాగా మారింది. గ్రామ సభలను 2026 జనవరి 2నుంచి 9 వ తేదీ వరకు నిర్వహించాలని ప్రభుత్వం షెడ్యూల్‌ను ప్రకటించింది. జిల్లా కేంద్రాలతో పాటు, మండల కేంద్రాలు, గ్రామాల జాబితాను ఈనెల30లోగా ఆయా జిల్లా కలెక్టర్లు సిసిఎల్‌ఎ కార్యాలయానికిపంపాలంటూ ఈనెల 24న Rev02 -12022/243/2025LRI SEC- ccla ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈనేపథ్యంలో పాస్ పుస్తకాలు పంపిణీ చేసేందుకు ఆయా గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి రైతుల అనుమానాలను నివృత్తి చేస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వం ఇప్పటికే ఆదేశాలిచ్చింది. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధుల సమక్షంలో పాస్‌పుస్తకాల పంపిణీని ప్రభుత్వం ఓ పండుగ వాతావరణంలో పంపిణీ చేయాలని భావిస్తున్నప్పటికీ రెవెన్యూ సిబ్బందిలో తెలియని ఆందోళన నెలకొంది. ముఖ్యంగా భూ విస్తీర్ణం రికార్డుల్లో కంటే ఐదు సెంట్లు కంటే ఎక్కువ

వ్యత్యాసం ఉన్న భూ యజమానులకు ఎలా సర్ది చెప్పాలన్నది అధికారుల్లో చర్చనీయాంశమైనది. కొన్ని సమయాల్లో పక్కన ఉన్న వారి భూమిలో కలిసి ఉంటే ఆ భూమిని తగ్గిన వారికి కలిపి ఇవ్వాల్సి ఉంటుంది. దానికి భూ యజమానులు ఏ మేర సహకరిస్తారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తగ్గినా, పెరిగినా అటువంటి వారిని నచ్చజెప్పి సమస్యను పరిష్కరించే బాధ్యత స్థానిక రెవెన్యూ అధికారులపై ప్రభుత్వం పెట్టింది. మరోవైపు పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ సందర్భంగా భూ యజమాని ఐకెవైసితో పాటు బయోమెట్రిక్ చేయాల్సి ఉంటుంది. దీంతో భూ యజమానులు తాము ప్రకటించిన తేదీల్లో గ్రామ సభలకు ఏ మేర హాజరవుతారు? భూములున్న వారందరూ ఎక్కడెక్కడో ఉండే వారి సంఖ్య అధికంగానే ఉన్నట్లు రెవెన్యూ సిబ్బంది పేర్కొంటున్నారు. అంతేకాకుండా భూ యజమానుల్లో నిరక్ష్యరాస్యులు అధికంగా ఉండటం కూడా ఒక సమస్యగా మారుతుందని భావిస్తున్నారు. గత ప్రభుత్వం అప్పటి ముఖ్యమంత్రి ఫోటోతో భూహక్కు హక్కు పత్రాల పేరుతో(పట్టాదారు పాస్ పుస్తకాలు) పంపిణీ చేసిన వాటిని తాజా కార్యక్రమంలో వెనక్కి తీసుకోవాల్సిఉంటుంది. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా వెనక్కి తీసుకోవాల్సిన పాస్‌పుస్తకాలు 21.86 లక్షల వరకు ఉన్నట్లు గణాంకాలు సూచిస్తున్నాయి. రెవెన్యూ అధికారులు వాటిని వెనక్కి తీసుకుని వాటి స్థానంలో రికార్డులు సరిచేసిన బుక్స్‌ను ఆయా భూ యజమానులకు పంపిణీ చేయాల్సి ఉంటుంది.

రైతుల పాలిట శాపంగా 22(ఎ)

పబ్లిక్ గ్రీవెన్స్‌లో ప్రభుత్వానికి అందే వినతిపత్రాల్లో 90శాతం భూములకు సంబంధించిన రెవెన్యూ అంశాలే ఉంటున్నాయి. భూ వివాదాలను సత్వరమే పరిష్కరించాలని ముఖ్యమంత్రి పలు మార్లు ఆదేశించినప్పటికీ స్వల్ప సమస్యలు మాత్రమే పరిష్కారమవుతున్నాయి. అత్యధిక శాతం దరఖాస్తులు రెవెన్యూ కార్యాలయాల్లో మూలుగుతున్నాయి. భూములు రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో ఆయా భూ యజమానులకు సంబంధించిన వాటిలో ఏదో ఒకటి రెండు సర్వే నెంబర్లు 22(ఎ)లో నమోదై ఉండి పరిష్కారానికి నోచుకోని వాటిని తాజాగా పంపిణీ చేసే పట్టాదారు పాస్ పుస్తకాల్లో ఆయా నెంబర్లు నమోదు కావని రెవెన్యూ అధికారులు పేర్కొంటున్నారు.

జాయింట్ ఎల్‌పిఎమ్‌ల సంగతేంటి ?

భూముల రీ సర్వేకు ప్రారంభంలో గడువు తక్కువ ఇవ్వడంతో గ్రామ సర్వేయర్లు, మిగతా 7లో

నరసాపురం లేస్‌క్రాఫ్ట్ భేష్

- మన్ కీ బాత్‌లో ప్రధాని ప్రశంస

ప్రజాశక్తి - న్యూఢిల్లీ బ్యూరో

నరసాపురం లేస్ క్రాఫ్ట్‌పై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తన మన్ కీ బాత్‌లో ప్రశంసలు కురిపించారు. ఆదివారం మన్ కీ బాత్ 129వ ఎపిసోడ్‌లో ప్రధాని మోడీ పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం లేస్ కళ గురించి ప్రస్తావించారు. ప్రస్తుత మార్కెట్‌లో లేస్ క్రాఫ్ట్ చర్చనీయాంశంగా మారిందన్నారు. తరతరాల నుంచి మహిళలే ఈ అరుదైన కళను కాపాడుతూ వస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నాబార్డుతో కలిసి లేస్ క్రాఫ్ట్ కళాకారులకు కొత్త డిజైన్లు, నైపుణ్యాలు నేర్పిస్తోందని, ప్రస్తుతం దీని మార్కెట్ వేగంగా విస్తరిస్తోందన్నారు. ప్రభుత్వ మద్దతుతో ప్రజలు ఈ కళకు కొత్త హంగులను చేర్చి ముందుకు తీసుకెళ్తున్నారని అభినందించారు. లక్షలమంది మహిళలు ఉపాధి పొందుతున్న ఈ కళకు జీఐ గుర్తింపు కూడా ఉందన్నారు.

అలాగే 2025 సంవత్సరంలో భారతదేశం సాధించిన విజయాలను కూడా ప్రధాని గుర్తుచేసుకున్నారు. ఈ ఏడాది భారత్ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చూపిన ధైర్యం, స్వదేశీ ఆయుధాలు, టెక్నాలజీ ఉపయోగం ద్వారా సాధించిన విజయాలను మోడీ ప్రశంసించారు.. అంతర్జాతీయ కేంద్రానికి చేరుకున్న తొలి భారతీయుడిగా చరిత్ర సృష్టించిన శుభాన్షు శుక్లాను అభినందించారు.. మోడీ తన ప్రసంగంలో మహిళా సాధికారత వంటి అంశాలను కూడా ప్రస్తావించారు. వోకల్ ఫర్ లోకల్‌ను మరింత బలోపేతం చేయాలని, దేశీయ ఉత్పత్తులను ప్రోత్సహించాలని ప్రధాని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ప్రధాని ప్రశంసలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రాచీన కళలకు రాష్ట్రం నిలయం అన్నారు. లేస్ ఉత్పత్తులను మరింత ప్రోత్సహిస్తామని, బలోపేతం చేస్తామంటూ సోషల్ మాధ్యమం ఎక్స్‌లో తెలిపారు.

ఐఎన్ఎస్ వాఘ్‌శీర్‌లోకి ప్రవేశించే ముందు అభివాదం చేస్తున్న రాష్ట్రపతి ముర్ము, చిత్రంలో నౌకాదళ చీఫ్ అడ్మిరల్ దినేశ్ కె త్రిపాఠి

జలాంతర్గామిలో రాష్ట్రపతి ముర్ము ప్రయాణం

న్యూఢిల్లీ : దేశ రాష్ట్రపతి, త్రివిధ దళాల అత్యున్నత కమాండర్ ద్రౌపది ముర్ము ఆదివారం జలాంతర్గామిలో ప్రయాణం చేశారు. తద్వారా జలాంతర్గామిలో ప్రయాణించిన రెండో రాష్ట్రపతిగానే కాకుండా తొలి మహిళా రాష్ట్రపతిగా ముర్ము చరిత్ర సృష్టించారు. 2006లో నాటి రాష్ట్రపతి ఎపిజె అబ్దుల్ కలాం ఐఎన్ఎస్ సింధు రక్షక్‌లో ప్రయాణించారు. కర్ణాటకలోని కర్వార్ నౌకాదళ స్థావరం నుంచి రాష్ట్రపతి ముర్ము ప్రయాణం సాగింది. కల్వారి క్లాస్ జలాంతర్గామి ఐఎన్ఎస్ వాఘ్‌శీర్‌లో రాష్ట్రపతి ప్రయాణించారు. ఆమె వెంట నౌకదళ స్టాప్ చీఫ్ అడ్మిరల్ దినేష్ కె త్రిపాఠి కూడా ఉన్నారు.

ఉన్నావో అత్యాచార కేసులో బిజెపి మాజీ ఎమ్మెల్యే కుల్దీప్ సింగ్ సెంగర్ బెయిల్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ న్యూఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ఆందోళన చేస్తున్న యువత (వార్త 7వ పేజీలో)

రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న ఐలు జాతీయ నాయకులు సుంకర రాజేంద్ర ప్రసాద్, వేదికపై పెనుమల్లి మధు, వడ్డే శోభనాద్రీశ్వరరావు, ప్రభాకర్‌రెడ్డి, కేశవరావు, రంగారావు, కెవివి ప్రసాద్, మాల్యాద్రి

అప్పలరాజుపై పీడీ యాక్టు తొలగించాలి

- ఇనుమూరు గిరిజనులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి
- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రైతు నాయకుడు అప్పలరాజుపై పీడీ యాక్టును ఉపసంహరించాలని, తక్షణమే జైలు నుంచి విడుదల చేయాలని రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక, ప్రజా సంఘాల రౌండే టేబుల్ సమావేశంలో వక్తలు డిమాండ్ చేశారు. అలాగే ఏలూరు జిల్లా ఇనుమూరు గ్రామ గిరిజనులపై పెట్టిన అక్రమ కేసులను రద్దు చేయాలని, వారికి తగిన రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేపట్టనున్నట్లు హెచ్చరించారు. విజయవాడలోని బాలోత్సవ భవన్‌లో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎపి రైతు సంఘాల సమన్వయ సమితి రాష్ట్ర కన్వీనర్, మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ.. అసాంఘిక శక్తులు, రౌడీ షీటర్లు, గూండాలు, గంజాయి వ్యాపారులు, మానవ అక్రమ రవాణాకు పాల్పడే వారిపై పెట్టాల్సిన పీడీ యాక్టును రైతు సంఘం అనకాపల్లి జిల్లా కార్యదర్శి అప్పలరాజుపై బనాయించి, సెంట్రల్ జైలులో నిర్బంధించడాన్ని తీవ్రంగా ఖండించారు. భూసేకరణకు అడ్డుతగిలే వారిని సహించేది లేదనే ఒక సందేశాన్ని ఇచ్చేందుకే ప్రభుత్వం ఈ చర్యకు పాల్పడిందన్నారు. ఇనుమూరులో గిరిజనులపై పెట్టిన అక్రమ కేసులు తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా ప్రజా పోరాటాలతో పాటు, న్యాయ పోరాటానికి సిద్ధం కావాలని సూచించారు.

ఐలు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రభుత్వం చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఈ చట్టాలను ప్రయోగించకుండా, ప్రజల తరపున పోరాడే వారిపై ఇటువంటి కేసులు పెట్టడం దుర్మార్గమన్నారు. నెల్లూరులో పెంచలయ్యను గంజాయి ముఠాలు హత్య చేస్తే వారిపై పీడీ యాక్టును ప్రయోగించలేదన్నారు. మాజీ ఎంపి పి మధు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఉద్యమాలపై ఎద్దుయెత్తున దాడి చేసేందుకు సిద్ధమయిందని చెప్పారు.

మత్స్యకారులు జీవనోపాధిని దెబ్బతీయడంపై పోరాడుతున్న వ్యక్తిపై పీడీ యాక్టు పెట్టి జైలుకు పంపడం తగదన్నారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. అనకాపల్లి జిల్లాలో వివిధ ప్రాజెక్టులకు చేపట్టిన భూసేకరణకు అడ్డుపడుతున్నందుకే అప్పలరాజుపై పీడీ యాక్టు నమోదు చేశారన్నారు. సుప్రీంకోర్టు న్యాయవాది పి సురేష్, ఐలు రాష్ట్ర నాయకులు కోటేశ్వరరావు.. అప్పలరాజుపై పీడీ యాక్టుకు వ్యతిరేకంగా న్యాయ పోరాటానికి సిద్ధమైనట్లు చెప్పారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఏలూరు జిల్లా, ఇనుమూరు గిరిజన చట్టాలకు వ్యతిరేకంగా ఎస్ఐ, తహశీల్దారు గిరిజనేతర భూస్వాముల పక్షాన చేరి గిరిజనులపై దాడులు చేయడమే కాకుండా, గిరిజనులను అక్రమ అరెస్టులను చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. తక్షణమే గిరిజనులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని, వారికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తూ.. తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం హరిబాబు మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో భూసేకరణకు వ్యతిరేకంగా పోరాడుతున్న జాయింట్ యాక్షన్ కమిటీలను సమన్వయం చేసుకుని ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా పెద్దయెత్తున పోరాటం చేయాలని సూచించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ఎస్‌కెఎం నాయకులు చుండూరు రంగారావు, హరినాథ్, వై కేశవరావు, కెవివి ప్రసాద్, వివిధ సంఘాల నాయకులు మరీదు ప్రసాద్, గిరిరాజు, అంద్ర మాల్యాద్రి, కొల్లాటి శ్రీనివాసరావు, శ్రీనివాస కుమారి తదితరులు మాట్లాడారు.

చరిత్ర మార్చేది శ్రామికులే

- అంతిమ విజయం వారిదే..
- శ్రమ కవనంలో కవులు, రచయితలు, గాయకులు

ప్రజాశక్తి- ప్రత్యేక ప్రతినిధి

చరిత్రను మార్చేది శ్రామిక వర్గమేనని, ఎప్పటికైనా అంతిమ విజయం వారిదేనని పలువురు కవులు, గాయకులు ఉద్ఘాటించారు. శ్రమ నుంచే సంపద సృష్టిజరుగుతుందని, దాన్ని పెట్టుబడిదారులు లాభంగా చెప్పుకుంటున్నారని వివరించారు. సిఐటియు అఖిల భారత 18వ మహాసభ సందర్భంగా విశాఖ బీచ్ రోడ్డులోని ఎయు ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న శ్రామిక

ఉత్సవ్ రెండవ రోజైన ఆదివారం శ్రమ కవనం పేరిట శతాధిక కవి, గాయక సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా సాహితీ స్రవంతి రాష్ట్ర కార్యదర్శి చీకటి దివాకర్ అధ్యక్షతన జరిగిన ప్రారంభ సభలో ప్రముఖ రాజకీయ విశ్లేషకులు, సాహితీ స్రవంతి రాష్ట్ర గౌరవాధ్యక్షులు తెలకపల్లి రవి మాట్లాడుతూ ప్రజా సమస్యలు, వాటిపై పాలకవర్గాలు, ప్రజల మధ్య పరస్పర వర్గ సంఘర్షణ

మాట్లాడుతున్న తెలకపల్లి రవి, చిత్రంలో గంటేడ గౌరునాయుడు, చీకటి దివాకర్, అడపా రామకృష్ణ, గార రంగనాథం, సత్యాజీ, కంచరాన భుజంగరావు తదితరులు

ఉన్నచోటే సాహిత్యం మరింతగా పెరుగుతుందని, అందుకు ఉత్తరాంధ్ర నిదర్శనమని తెలిపారు. సంఘర్షణ, సమస్యలు ఉన్నచోటే కళలు, సాహిత్యం పుట్టుకొస్తాయన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు కుట్రలు సాగుతున్నాయని, విలువైన భూములు, కొండలు, చివరకు చారిత్రక బౌద్ధారామాలు కూడా ఆక్రమణకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటివాటికి వ్యతిరేకంగా పోరాడిన రైతు సంఘం నేత అప్పలరాజుపై పీడీ చట్టం మోపి జైలుకు పంపారని అన్నారు. గురజాడ, శ్రీశ్రీ వంటి కవులు విశాఖ ప్రాంతవాసులేనని, వీరి వారసత్వం ఉత్తరాంధ్రలో అడుగడుగునా కనిపిస్తోందని వివరించారు. ప్రజాస్వామ్య స్ఫూర్తిని నింపే బౌద్ధ అవశేషాలు ఈ ప్రాంతంలో ఎక్కడికక్కడా కనిపిస్తాయని, వాటిని కూడా కబ్జా చేయడం ద్వారా మంచిని మంటగలుపుతున్నారని తెలిపారు. అలనాటి కవులు, రచయితలు సొంతలాభం కొంతమానుకుని పొరుగువారికి పాటుపడమని గొంతు వినిపించినప్పటికీ నేడు ఆక్రమణలు, దురాక్రమణలు పెరిగిపోతున్నాయని తెలిపారు. కవులు, కళాకారులు ప్రజా సమస్యలపై నిత్యం గొంతు విప్పాలని ఆకాంక్షించారు. అభ్యుదయ కవి, రచయిత గంటేడ గౌరునాయుడు మాట్లాడుతూ పని, పాట కవల పిల్లలని, వాటికి ఎల్లలు లేవని అన్నారు. దుర్మార్గమైన వ్యవస్థలో బతుకుతున్నామని, మన ఆలోచనలను పసిగట్టి, నిఘాపెట్టి, అణచివేసే వ్యవస్థలో ఉన్నామని తెలిపారు. అయినా, మన గొంతు మూగబోవడానికి వీల్లేదన్నారు. సమాజానికి కవులు, గాయకులు, రచయితలు మార్గనిర్దేకులుగా ఉండాలని కోరారు. చాలామంది కవులు కనిపించకుండానే సమాజ చైతన్యాన్ని రగిలిస్తున్నారని తెలిపారు. సాహితీ ప్రస్థానం వర్కింగ్ ఎడిటర్ సత్యాజీ మాట్లాడుతూ శ్రామికులు, కవులు, గాయకుల మధ్య నిరంతర మైత్రి కొనసాగాలని ఆకాంక్షించారు. రచయిత గార రంగనాథం రాసిన 'అమెరికాలో ఆరంగేట్రం' అనే పుస్తకాన్ని తెలకపల్లి రవి, మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్.శర్మ తదితరులు ఆవిష్కరించారు. ప్రముఖ కవులు, రచయితలు గంటేడ గౌరునాయుడు, నల్లి ధర్మారావులకు శ్రమ అవార్డులను సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు అందజేశారు. కార్యక్రమంలో అరసం నాయకులు ఉప్పల అప్పలరాజు, కవి, రచయిత ఫ్రాన్సిస్ పాల్గొన్నారు.

నేడు కేబినెట్ సమావేశం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర మంత్రివర్గ సమావేశం సోమవారం ఉదయం 11 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో జరగనుంది. ఈ సమావేశంలో జిల్లాల పునర్విభజన, డివిజన్ కేంద్రాలు, మండలాల మార్పులు, చేర్పులు గురించి సుదీర్ఘ చర్చ జరిగే అవకాశం ఉంది. అంతేకాకుండా ఎస్ఐపిబిలో తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా పారిశ్రామిక వర్గాలకు భూ కేటాయింపులు, రాయితీలు గురించి కూడా చర్చించే అవకాశం ఉంది. వీటితోపాటు తాజా రాజకీయ పరిణామాలు, జగన్ పుట్టిన రోజు సందర్భంగా ఆ పార్టీ కేడర్ బహిరంగంగా కత్తులు పట్టుకుని తిరగడం, శాంతి భద్రతలపైనా చర్చ జరిగే అవకాశం ఉన్నట్లు స మాచారం.

సీలేరు ఆశ్రమ పాఠశాలలో గిరిజన విద్యార్థిని మృతి

ప్రజాశక్తి- సీలేరు (అల్లూరి జిల్లా)

అల్లూరి సీతారామరాజు జిల్లా జికె వీధి మండలం సీలేరు గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థిని పాంగి నందిని (11) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందింది. వార్డెన్ తెలిపిన వివరాల ప్రకారం... విద్యార్థిని నందినికి శనివారం జ్వరంగా ఉండడంతో పాఠశాల వార్డెన్ స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లారు. వైద్యసిబ్బంది పరీక్షించి జ్వరం లేదని, హిమోగ్లోబిన్ శాతం 4.5 మాత్రమే ఉందని చెప్పి మందులు ఇచ్చి పంపేశారు. నందిని తండ్రి సుబ్బారావుకు వార్డెన్ నాగశకుంతల ఫోన్ ద్వారా ఈ విషయం తెలియజేసి ఆ విద్యార్థినిని పాఠశాలకు తీసుకొచ్చారు. నందినికి నీరసం తగ్గపోవడంతో మళ్లీ ఆస్పత్రికి తీసుకెళ్లేందుకు ఆదివారం వార్డెన్ సిద్ధమయ్యారు. విద్యార్థినికి టిఫిన్ పెట్టారు.

ఆ తర్వాత కొంతసేపటికే పాఠశాలలో నందిని కళ్లు తిరిగి ఒక్కసారిగా పడిపోయింది. దీంతో, వెంటనే సీలేరు ప్రభుత్వాస్పత్రికి ఆమెను తరలించారు. వైద్యాధికారి పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం 12

నందిని (ఫైల్)

గంటలకు నందిని తండ్రి గాలికొండ పంచాయతీ గేజింగ్ గ్రామం నుంచి పాఠశాలకు వచ్చారు. అప్పటికే తన కుమార్తె మృతి చెందడంతో మృతదేహాన్ని చూసి బోరున విలపించారు. అనంతరం అంబులెన్స్‌లో మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించారు.

ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి : సిపిఎం

రక్తహీనతలో మృతి చెందిన విద్యార్థిని నందిని కుటుంబానికి ప్రభుత్వం రూ.20 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని గాలికొండ ఎంపిటిసి (సిపిఎం) అంపరంగి బుజ్జిబాబు కోరారు. నందిని గ్రామానికి ఆయన వెళ్లి మృతికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆదివారం విలేకర్లతో బుజ్జిబాబు మాట్లాడుతూ నందిని తండ్రి సుబ్బారావు నిరుపేద కుటుంబానికి చెందిన గిరిజనుడని తెలిపారు. ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

తెలుగు ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షులుగా సురేష్‌బాబు

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

తెలుగు ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షులుగా నిర్మాత సురేష్‌బాబు (ప్రోగ్రెసివ్ ప్యానల్) ఎన్నికయ్యారు. ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన ఫిల్మ్ ఛాంబర్ ఎన్నికల్లో మన ప్యానల్ పేరిట చిన్న నిర్మాతలు, ప్రోగ్రెసివ్ ప్యానల్ పేరుతో పెద్ద నిర్మాతలు పోటీ పడ్డారు. ఈ ఎన్నికల్లో ప్రోగ్రెసివ్ ప్యానెల్ తన బలాన్ని నిరూపించుకుంది. మొత్తం 48 మంది కార్యవర్గానికి జరిగిన ఈ ఎన్నికల్లో ప్రోగ్రెసివ్ ప్యానెల్ నుంచి 31, మన ప్యానెల్ నుంచి 17 మంది గెలుపొందారు. కార్యదర్శిగా అశోక్ కుమార్, ఉపాధ్యక్షులుగా సూర్య దేవర నాగవంశీ, భరత్ చౌదరి, కోశాధికారిగా ముత్యాల రామదాసు గెలుపొందారు. జాయింట్ సెక్రటరీగా మోహన్ వడ్లపట్ల, విజయేందర్‌రెడ్డి విజయం సాధించారు. తెలుగు ఫిల్మ్‌ఛాంబర్‌లో మొత్తం 3,355 మంది సభ్యులు ఉన్నారు. ఛాంబర్ అధ్యక్ష, కార్యదర్శులతో పాటు 12 మంది ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా వ్యవహరించనున్నారు. ఈ ఎన్నికల్లో గెలిచిన నూతన కార్యవర్గం 2027 వరకు కొనసాగనుంది.

పెట్రేగి పోతున్న భూమాఫియా

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో భూ మాఫియా పెట్రేగిపోతోంది. భూముల ధరలకు పలు ప్రాంతాల్లో రెక్కలు వస్తుండటంతో రాజకీయ నేతల కనుసన్నల్లోని మాఫియా కన్ను విలువైన భూములపై పడింది. గతేడాదితోపోల్చితే ఈ ఏడాది ప్రాపర్టీ కేసుల నమోదు సంఖ్య పెరిగింది. ఆస్తులకు సంబంధించి కడప, అల్లూరి సీతారామరాజు, గుంటూరు, అన్నమయ్య, శ్రీసత్యసాయి, పార్వతీపురం మన్యం జిల్లాల్లో అత్యధికంగా నమోదైనట్లు గణాంకాలు సూచిస్తున్నాయి. మరో వైపు విశాఖపట్టణం, విజయనగరం, అనకాపల్లి ప్రాంతాల్లో భూ వివాదాలకు సంబంధించి ఫిర్యాదులు ప్రభుత్వానికి అందుతున్నాయి. ఆస్తి వివాదాలకు ప్రధానంగా రెవెన్యూ రికార్డులు సరిగా లేకపోవడం, ఆర్ఓఆర్‌లో ఒక పేరు ఉంటే వెబ్‌ల్యాండ్‌లో మరొకరి పేరు నమోదు చేయడం. జాయింట్ ఎల్‌పిఎమ్‌లు, రికార్డుల్లో విస్తీర్ణానికి, క్షేత్రస్థాయిలో భూ విస్తీర్ణానికి తేడా ఉండటం వివాదాలకు ప్రధాన కారణంగా గుర్తించారు. అంతేకాకుండా ప్రాపర్టీ (ఆస్తులు, భవనాలు) కు ధరలు పెరగడం కూడా వివాదాలు పెరిగేందుకు కారణంగా భావిస్తున్నారు. ప్రధాన నగరాల్లో సిసి కెమెరాలు, డ్రోన్లతో పర్యవేక్షిస్తున్నప్పటికీ నేరాలు అదుపులోకి రాక పోవడం శాంతి భద్రతలకు సవాల్‌గా మారిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. వైఎస్ఆర్ కడప జిల్లాలో 2023 డిసెంబరు నుంచి 2024 నవంబరువరకు 390 ప్రాపర్టీ కేసులు నమోదు కాగా, 2024 డిసెంబరు నుంచి 2025 నవంబరు వరకు 547 కేసులు నమోదయ్యాయి. అల్లూరి సీతారామరాజు జిల్లాలో గతేడాది 53 కేసులు నమోదు కాగా, ఈ ఏడాది 65 కేసులు నమోదయ్యాయి. అన్నమయ్య జిల్లాలో గతేడాది 316 కేసులు నమోదు కాగా ఈ ఏడాది 375 కేసులు నమోదయ్యాయి. గుంటూరు జిల్లాలో గతేడాది 1049 కేసులు నమోదు కాగా, ఈ ఏడాది 1303 కేసులు నమోదైనట్లు గణాంకాలు సూచిస్తున్నాయి.

ప్రాపర్టీ కేసులు నమోదు (జిల్లాల వారీగా)

జిల్లా	2023 డిసెంబరు నుంచి 2024 నవంబరు వరకు	2024 డిసెంబరు నుంచి 2025 నవంబరు వరకు	పర్సెంటేజీ /ట్రెండ్
వైఎస్ఆర్ కడప	380	547	44.0
అల్లూరి సీతారామరాజు	53	65	22.6
అన్నమయ్య	316	375	18.7
గుంటూరు	1,049	1,203	14.7
పార్వతీపురం మన్యం	109	123	12.8
శ్రీసత్యసాయి	402	445	10.7
అంబేద్కర్ కోనసీమ	408	451	10.5
పల్నాడు	558	606	8.6
ఏలూరు	916	974	6.3
శ్రీకాకుళం	389	412	5.9
విశాఖపట్టణం	1128	1189	5.4
నెల్లూరు	816	848	3.9

'అయోధ్య' ను సందర్శించిన చంద్రబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అయోధ్యలోని రామాలయాన్ని ఆదివారం సందర్శించారు. హైదరాబాద్ నుంచి ఆయన నేరుగా అయోధ్యకు వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన అక్కడ మీడియాతో మాట్లాడుతూ అయోధ్యలో నిర్మించిన రామమందిరం సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఎన్నో వివాదాల అనంతరం ఆలయం నిర్మితమై దేశ ప్రజల కల సాకారమైందని చెప్పారు.

నిర్మలా సీతారామన్‌తో భేటీ

కేంద్ర ఆర్థిక శాఖమంత్రి నిర్మలా సీతారామన్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమావేశమయ్యారు. గన్నవరం విమానాశ్రయంలో వీరి భేటీ ఆదివారం రాత్రి జరిగింది. అయోధ్య సందర్శనకు వెళ్లిన చంద్రబాబు, పశ్చిమ గోదావరి జిల్లా పర్యటన ముగించుకున్న నిర్మలా సీతారామన్ ఇరువురు గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మర్యాదపూర్వకంగా సమావేశమైన ఇద్దరు పలు అంశాలపై చర్చించారు. అనంతరం చంద్రబాబు పెద్ద అవుటపల్లిలోని మాజీ ఎంపి కంభంపాటి రామ్మోహన్‌రావు నివాసానికి వెళ్లారు.ఇటీవల తల్లిని కోల్పోయిన రామ్మోహన్‌రావును ఆయన పరామర్శించారు.

ఇస్లాం ప్రబోధకులు రహిమహుల్లాహ్ కన్నుమూత

ప్రజాశక్తి- నెల్లూరు ప్రతినిధి/ అమరావతి బ్యూరో

నెల్లూరుకు చెందిన ప్రముఖ ఇస్లాం ప్రబోధకులు, ఆధ్యాత్మి కవేత్త హజ్రత్ మౌలానా ముఫ్తీ అబ్దుల్ వహాబ్ సాహెబ్ ఖాసిమీ రషాది (రహిమ హుల్లాహ్) ఆదివారం కన్నుమూశారు. కొంతకాలంలో ఆయన అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన తుదిశ్వాస విడిచారు. ఇస్లామియ పండితుడు, ఇస్లామియా న్యాయ నిపుణుడు (ఫకీహ్) అయిన ఆయన 60 ఏళ్లకుపైగా ఇస్లామియ విద్య, ఖురాన్-హదీస్ బోధనలతో గడిపారు. నెల్లూరులోని జామియా నూరుల్ హుదా మదర్సాలో సేవలందించారు. 50 ఏళ్లుగా రాష్ట్ర తబ్లిక్-ఏ-జమాత్ అధ్యక్షుడిగా ఉన్నారు. 2008 నుంచి రాష్ట్ర జమియత్-ఉలామాకు గౌరవాధ్యక్షునిగా కూడా వ్యవహరిస్తున్నారు. నెల్లూరులో 50 ఏళ్ల క్రితం మదర్సా జామియా నూరుల్ హుదా అరబిక్ కాలేజీ ఏర్పాటులో కీలకపాత్ర పోషించిన ఆయన అప్పటి నుంచి దాని వ్యవస్థాపక అధ్యాపకునిగా కొనసాగుతున్నారు. జీవితామంతా ఇస్లాం మన ప్రబోధకునిగా పనిచేసిన మౌలానా ముఫ్తీ అబ్దుల్ వహాబ్ సాహెబ్ నెల్లూరు జిల్లాలోనే తొలి ముఫ్తీగా గుర్తింపు పొందారు.

చంద్రబాబు, జగన్ దిగ్భ్రాంతి

రహిమహుల్లాహ్ మృతి పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రహిమహుల్లాహ్ మరణ వార్త తెలిసి దిగ్భ్రాంతికి గురయ్యామని చంద్రబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన జీవితంలో 60 ఏళ్లకు పైగా కాలాన్ని ఇస్లామీయ విద్య, ఖుర్ఆన్-హదీస్ బోధన, జామియా నూరుల్ హుదా మదర్సా సేవకు అంకితం చేశారని తెలిపారు. అరబీ సాహిత్యం, ఫిఖ్, హదీస్, ఇతర ఇస్లామీయ శాస్త్రాల్లో ప్రావీణ్యం సాధించారని పేర్కొన్నారు. నెల్లూరు జిల్లా తొలి ముఫ్తీగా గుర్తింపు పొందిన రహిమహుల్లాహ్ మృతి సేవా రంగానికి తీరని లోటు అని వైఎస్ జగన్ తన ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎమ్‌డి ఫరూక్ ప్రభృతులు కూడా రహిమహుల్లాహ్ మృతి పట్ల సంతాపం ప్రకటించారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

నేడు విశాఖ-అరకు ప్రత్యేక రైలు

ప్రజాశక్తి- ఎంవిపి కాలనీ (విశాఖపట్నం)

ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ఈస్ట్ కోస్ట్ రైల్వే ఈ నెల 29న విశాఖపట్నం-అరకు మధ్య ఒక ప్రత్యేక రైలును నడపనున్నట్లు వాల్తేర్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ కె.పవన్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 08525 నెంబర్ విశాఖపట్నం-అరకు ప్రత్యేక రైలు ఉదయం 8.30 గంటలకు విశాఖలో బయలుదేరి, ఉదయం 11.45 గంటలకు అరకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో 08526 నెంబర్ అరకు-విశాఖపట్నం ప్రత్యేక రైలు మధ్యాహ్నం రెండు గంటలకు అరకులో బయలుదేరి సాయంత్రం ఆరు గంటలకు విశాఖ వస్తుంది. ఈ రైలు మార్గమధ్యలో సింహాచలం, కొత్తవలస, శృంగవరపుకోట, బొర్రా గుహలు స్టేషన్లలో ఆగుతుందని, ప్రయాణికులు, పర్యాటకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కె.పవన్ కుమార్ కోరారు.

దావోస్‌కు నలుగురు ఐఎఎస్‌లు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

దావోస్ పర్యటనకు నలుగురు ఐఎఎస్ అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతినిచ్చింది. వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమశాఖ కార్యదర్శి సౌరబ్‌గౌర్, ఎపిఇడిబి సిఇఒ సిఎం సాయికాంత్ వర్మ, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సిఇఒ పి ధాత్రిరెడ్డి, ఎపిఎస్ఎఫ్ఎల్ ఎమ్‌డి గీతాంజలి శర్మ దావోస్ పర్యటనకు వెళ్లనున్నారు. ఈ పర్యటనకు అనుమతినిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ ఆదివారం జిఒ 2482ను విడుదల చేశారు. దావోస్ సమావేశానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌తో పలువురు మంత్రులు హాజరుకానున్నారు.

రాజకీయ పార్టీల కార్యాలయాల్లో అంతర్గత కమిటీల ఏర్పాటుకు కృషి

- రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌కు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి లేఖ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాజకీయ పార్టీల కార్యాలయాల్లో అంతర్గత కమిటీల ఏర్పాటుకు మహిళా కమిషన్ కృషి చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజకు ఆదివారం ఆయన లేఖ రాశారు. పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధక చట్టం రాష్ట్రంలో అన్ని చోట్లా అమలు చేసేందుకు అవసరమైన సవరణలు చేసేందుకు మహిళా కమిషన్ చేస్తున్న ప్రయత్నం హర్షణీయమని పేర్కొన్నారు. తమ పార్టీ కేంద్ర కమిటీ ఆదేశాలపై రాష్ట్రంలో తాము అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రాజకీయ పార్టీలకు మినహాయింపు ఉన్నప్పటికీ.. ఈ చట్టం అమల్లోకి వచ్చిన నాటి నుంచి తమ పార్టీ దీనిని అమలు చేయడానికి అవసరమైన చర్యలు చేపట్టిందని వివరించారు. 2018లో జరిగిన తమ పార్టీ అఖిల భారత మహాసభల్లో ఈ చట్టాన్ని అన్ని పార్టీ కార్యాలయాల్లో అమలు చేయాలని తీర్మానించిందని తెలిపారు. ఆ మేరకు తమ పార్టీ కేంద్ర కమిటీ కార్యాలయంలో ఐసిని ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. అంతేకాక రాష్ట్ర, జిల్లా కార్యాలయాల్లోనూ అమలు పరిచేందుకు పూనుకుందని వివరించారు. ఈ మేరకు తమ రాష్ట్రంలోనూ అంతర్గత కమిటీని ఏర్పాటు చేశామని వివరించారు.

కమిటీ వివరాల్తో తమ రాష్ట్ర కార్యాలయంలో బహిరంగంగా బోర్డు కూడా పెట్టామని తెలిపారు. పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులు పెరుగుతోన్న దృష్ట్యా ఈ చట్టం అమలు అవశ్యకత పెరిగిందని, అన్ని పార్టీలూ దీనిని అమలు జరిపేలా కృషి చేయాలని చైర్‌పర్సన్‌ను కోరారు. పోష్ చట్టం ద్వారా శ్రామిక మహిళలకు రక్షణ కల్పించేందుకు ఆయా యాజమాన్యాలు చట్టపరమైన చర్యలు తీసుకునేలా పర్యవేక్షణ చేయాలని కోరారు. ప్రత్యేకించి రాజకీయాల్లోకి చురుగ్గా ముందుకొస్తున్న వారికి తగిన భరోసా కల్పించాలని కోరారు. నిష్పక్షపాతంగా ముఖ్యంగా కొంతమంది అధికార పార్టీ నాయకుల, ప్రజా ప్రతినిధుల అహంకార పూరిత, పురుషాధిక్య చర్యల నుంచి రక్షణకు మహిళా కమిషన్ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. అన్ని రాజకీయ పార్టీల కార్యాలయాల్లో అంతర్గత కమిటీ ఏర్పాటుకు మహిళా కమిషన్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని ఆశించారు. రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటుచేసిన బోర్డు నకలను లేఖతో పాటు జత చేశారు. రాష్ట్ర కేంద్రంలో మహిళా వేధింపుల వ్యతిరేక అంతర్గత కమిటీని రాష్ట్ర కార్యదర్శివర్గం నియమించిందని తెలిపారు. ఇందులో కె ధనలక్ష్మి (చైర్‌పర్సన్), పి నిర్మల (కర్నూలు), వాసంతి (ఎక్స్‌టర్నల్ మెంబర్, గుంటూరు), బిఆర్ తులసీరావు (ఎంబివికె), రాజగోపాల శర్మ ఉన్నారని తెలిపారు.

సిఐటియు మహాసభలకు రూ.1.60 లక్షల విరాళం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విశాఖపట్నంలో జరుగుతున్న సిఐటియు జాతీయ మహాసభలు సందర్భంగా రూ.1.60 లక్షల విరాళాన్ని రైతు, కౌలు రైతు సంఘాలు అందజేశాయి. రాష్ట్ర వ్యాప్తంగా రైతులు, కౌలు రైతులు, ప్రజల నుంచి రైతు సంఘం రూ.1.10 లక్షలు, కౌలు రైతు సంఘం రూ.50 వేలు, 3 క్వింటాళ్ల పంచదారను విరాళాలు కింద సేకరించాయి. విజయవాడలోని బాలోత్సవ భవన్‌లో ఆదివారం జరిగిన ఒక కార్యక్రమంలో సేకరించిన విరాళం చెక్కులను సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి ఉమామహేశ్వరరావుకు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె ప్రభాకర్ రెడ్డి, కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం హరిబాబు అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం సీనియర్ నాయకులు వై కేశవరావు ఎం సూర్యనారాయణ, పివి ఆంజనేయులు, సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, మత్స్యకారులు, మత్స్యకార్మికుల సంఘం రాష్ట్ర నాయకులు కొల్లాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సూర్యలంక బీచ్‌కు గవర్నర్

ప్రజాశక్తి - బాపట్ల

వ్యక్తిగత పర్యటనలో భాగంగా కుటుంబ సభ్యులతో కలిసి రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆదివారం మధ్యాహ్నం బాపట్ల మండలం పాండురంగాపురం సూర్యలంక బీచ్ గోల్డెన్ సాండ్స్‌కు వచ్చారు. ఆయనకు జాయింట్ కలెక్టర్ భావన, బాపట్ల ఎంఎల్ఎ నరేంద్రవర్మరాజు, బాపట్ల ఆర్‌డిఒ పి.గ్లోరియా, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఎస్.విజయమ్మ, బాపట్ల తహశీల్దార్ షేక్ సలీమా, డిఎస్‌పిలు రామాంజనేయులు, జగదీష్ నాయక్, తదితరులు స్వాగతం పలికారు.

గవర్నర్‌కు స్వాగతం పలుకుతున్న బాపట్ల ఎమ్మెల్యే నరేంద్రవర్మ

పిపిపి విధానానికి స్వస్తి పలకాలి : సిపిఐ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో వైద్య కళాశాలలను ప్రైవేటీకరించే యోచనను విరమించుకోవాలని, పిపిపి విధానానికే స్వస్తి పలికి నూతన ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రభుత్వమే నిర్మించి నిర్వహించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు, విద్యార్థి, యువజన, ప్రజా సంఘాలు, మేధావులు అందరూ ముక్తకంఠంతో పిపిపి విధానాన్ని వ్యతిరేకిస్తున్నట్లు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నూతన వైద్య కళాశాలల నిర్మాణం కోసం భూములు, భవనాల నిర్మాణం, వనరులు, మౌలిక సదుపాయాలను ప్రభుత్వమే కల్పించాలన్నారు. విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేసేందుకు ప్రైవేటుకు అవకాశం కల్పించడం విచారకరమన్నారు. కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న పిపిపి విధానం ప్రభుత్వ, ప్రజా ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు దోచి పెట్టడమేనన్నారు.

ప్రాణాలు తీసిన అతివేగం

- చెట్టును ఢీకొన్న వ్యాన్
- ఇద్దరు యువకులు దుర్మరణం

ప్రజాశక్తి- గజపతినగరం

అతివేగం రెండు నిండు ప్రాణాలను బలిగొంది. విజయనగరం జిల్లా గజపతినగరం రైల్వే స్టేషన్ జంక్షన్‌కు అతి సమీపంలో ఆదివారం తెల్లవారుజామున జరిగిన ఈ ఘటనకు సంబంధించి పోలీసుల కథనం ప్రకారం.... విశాఖ నగరంలోని కంచరపాలెం ప్రాంతానికి చెందిన పొట్నూరు వినయ్ కుమార్ (35), ఎల్లబెల్లి దినేష్ (24) బేకరీ కిరాణా సామాన్ల వ్యాపారం రీత్యా శనివారం సాయంత్రం రాయగడ వెళ్లారు. తిరుగు ప్రయాణంలో తమ మారుతి వ్యాన్‌లో విశాఖ వస్తున్నారు. అతివేగం వల్ల అదుపు తప్పి గజపతినగరం రైల్వే స్టేషన్ సమీపంలో రోడ్డు పక్కనే ఉన్న చింత చెట్టును వ్యాన్ ఢీకొనడంతో అక్కడికక్కడే ఇద్దరూ మృతి చెందారు. స్థానిక ఎస్ఐ కిరణ్ కుమార్ నాయుడు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేయాలి

- జనసేన ఎమ్మెల్సీలు నాగబాబు, హరిప్రసాద్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రజా సేవే పరమావధిగా పనిచేసే అతికొద్ది మంది నేతల్లో జనసేన అధ్యక్షులు పవన్‌కల్యాణ్ ఒకరని, ప్రతి ఒక్కరూ పార్టీ మూల సిద్ధాంతాలకు కట్టుబడి పని చేయాలని కార్యకర్తలకు పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు, ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్ పిలుపునిచ్చారు. మంగళగిరి సికె కన్వెన్షన్‌లో ఆదివారం చార్టర్ అకౌంటెంట్ పెనుగొండ సుబ్బారాయుడు ఆధ్వర్యాన నాగబాబు సమక్షంలో పలువురు ఆర్యవైశ్యులు జనసేనలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పోలవరం ప్రాజెక్టుకు పొట్టి శ్రీరాములు పేరు పెట్టి గౌరవించుకోవాలని పవన్‌కల్యాణ్ సూచనను తాము సమర్థిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస్, ఎపి మెడికల్ సర్వీసెస్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి సీతతారామన్

చదువుతో పాటు క్రీడలకూ ప్రాధాన్యత

- విద్యార్థులకు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ సూచన

ప్రజాశక్తి - నరసాపురం (పశ్చిమగోదావరి జిల్లా)

చదువుతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని విద్యార్థులకు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ సూచించారు. పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం మండలం పెదమైనవానిలంకలో ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ల్యాబ్‌ను ఆమె ప్రారంభించారు. యూనియన్ బ్యాంకు ఆర్థిక సహకారంతో ఈ ల్యాబ్ నెలకొల్పారు. ఈ సందర్భంగా మంత్రి కొద్దిసేపు విద్యార్థులతో ముచ్చటించారు. తీరప్రాంత యువత ఉన్నత చదువులు చదివి దేశానికి, రాష్ట్రానికి మంచి సేవలందించాలన్నారు. ప్రపంచస్థాయిలో దేశానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చేది విద్య, క్రీడలేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్‌వర్మ, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పెదమైనవానిలంక డిజిటల్ భవన్‌లో 'సైయెంట్ ఎఐ అండ్ ఫ్యూచర్ స్కిల్స్ హబ్'ను మంత్రి నిర్మలా సీతారామన్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సైయెంట్ వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ బివిఆర్ మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజధాని రైతు రామారావు కుటుంబానికి రూ.50 లక్షలు పరిహారం చెల్లించాలి

- అంత్యక్రియల్లో పాల్గొన్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు

ప్రజాశక్తి - తుళ్లూరు (గుంటూరు జిల్లా)

రాజధాని ప్రాంతం మందడం రైతు దొండపాటి రామారావు కుటుంబానికి ప్రభుత్వం రూ.50 లక్షలు పరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు డిమాండ్ చేశారు. రైతు కుటుంబాన్ని, రైతులను ఆదుకోవడానికి నిర్దిష్ట చర్యలు చేపట్టకపోగా ప్రభుత్వం, సిఆర్‌డిఎ అధికారులు తమ తప్పు లేదని ప్రకటనలు చేయటం శోచనీయమన్నారు. రైతు కుటుంబాన్ని, అమరావతి రైతులను ఆదుకోవటానికి, సమస్యలు తీర్చడానికి, హామీలు నెరవేర్చటానికి నిర్దిష్ట చర్యలు సిఎం ప్రకటించాలని కోరారు. రాజధాని ప్రాంతం మందడంలో మంత్రి సమక్షంలో జరిగిన సమావేశంలో కుప్పకూలి మరణించిన రైతు రామారావు అంత్యక్రియలు ఆదివారం నిర్వహించగా బాబూరావు, సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.రవి పాల్గొన్నారు. బాబూరావు మాట్లాడుతూ రామారావు కుటుంబ సభ్యులతో ముఖ్యమంత్రి ఫోన్‌లో మాట్లాడుతూ అన్నివిధాలా ఆదుకుంటామని తెలిపినా ఇప్పటివరకు ప్రజా ప్రతినిధులు, అధికారులు నిర్దిష్ట చర్యలేమీ ప్రకటించలేదన్నారు. సిఆర్‌డిఎ అధికారులు తమ తప్పులేదని, అన్ని సవ్యంగానే చేశామని ప్రకటన విడుదల చేయటం గర్హనీయమని పేర్కొన్నారు. వాగు లోతట్టులో ప్లాట్లు ఇచ్చారని రామారావు వెలుబుచ్చిన ఆవేదనను అర్థం చేసుకోకపోగా, ప్లాట్లు సక్రమంగా ఇచ్చామని చెప్పటం సిగ్గుచేటన్నారు. రామారావు ఫిర్యాదు చేయలేదని ప్రకటన చేయటం సరికాదని తెలిపారు. రోడ్డు విస్తరణకు రామారావు అంగీకరించారని ప్రకటనలు చేయడం ఏమిటని నిలదీశారు. రామారావు మాత్రమే కాకుండా రాజధానిలోని పలు గ్రామాల రైతులు, ప్రజలు ప్లాట్ల కేటాయింపు, గ్రామ కంఠాలు, రుణాల మంజూరు తదితర అనేక సమస్యలపై పలుసార్లు ఫిర్యాదులు చేసినా ప్రభుత్వం, సిఆర్‌డిఎ అధికారులు పట్టించుకోకుండా రైతులపైనే నెపం వేయడం బాధ్యతారాహిత్యమని అన్నారు. రామారావును, రైతులను తప్పుపట్టే రీతిలో సిఆర్‌డిఎ చేసిన ప్రకటనను ఉపసంహరించుకోవాలని, ప్రజా ప్రతినిధులు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మందడం ఇతర ప్రాంతాల్లో రైతులు, ఇళ్లు దెబ్బ తినకుండా రోడ్ల విస్తరణకు పూనుకోవాలని, ఇళ్ల తొలగింపు అనివార్యమైన చోట్ల ప్రత్యామ్నాయంగా ప్రజలు కోరుకున్న చోట్ల ప్లాట్లు ఇవ్వాలని, నష్టపరిహారం ఉదారంగా ఇవ్వాలని కోరారు. ప్రభుత్వంలో స్పందన లేకపోతే ఆందోళన తప్పదని, దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని బాబూరావు హెచ్చరించారు.

బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని తిరుపతిలో స్కూటర్ ర్యాలీ

బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలి

- తిరుపతిలో ఆటో, స్కూటర్ ర్యాలీ

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని కోరుతూ బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి ఆధ్వర్యంలో ఆదివారం తిరుపతి వెస్ట్ రైల్వే స్టేషన్ సమీపంలోని తారకరామ స్టేడియం నుంచి ఆటో, స్కూటర్ ర్యాలీ జరిగింది. ర్యాలీలో సుమారు 500 ఆటోలు, 500 ద్విచక్రవాహనాలతో యువత, స్థానికులు, విద్యార్థులు, కార్మికులు, ఆటో యూనియన్స్ వారు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి కన్వీనర్ కుప్పగల గిరిధర్ కుమార్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కెవి చౌదరి మాట్లాడుతూ తిరుపతిని బాలాజీ డివిజన్‌గా ప్రకటించాలని గత 30 సంవత్సరాల నుండి నాయకులకు, అధికారులకు విన్నపాలు చేశామన్నారు. విశాఖపట్నంను రైల్వే జోన్‌గా ప్రకటించారు కానీ, రైల్వేల పరంగా రాయలసీమ ప్రాంతానికి అన్యాయం జరుగుతూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్ర ప్రాంతానికి జోన్, డివిజన్, కోస్తా ప్రాంతానికి విజయవాడ, గుంటూరు డివిజన్లు ఉన్నాయని, రాయలసీమ ప్రాంతంలో ఒకే డివిజన్ గుంతకల్ ఉందని తెలిపారు. ఈ ప్రాంత వాసుల చిరకాల కోరికైన రైల్వే డివిజన్ సాధనలో భాగంగా కమిటీగా ఏర్పడి నాయకులను కలసి వినతిపత్రాలు ఇచ్చామని వివరించారు. ఈ నెల పార్లమెంట్ సమావేశాల్లో కమిటీ సభ్యులు ఢిల్లీకి వెళ్లి కేంద్రమంత్రులను కలసి వారికి డివిజన్ అవశ్యకత గురించి విన్నవించామని తెలిపారు. తిరుపతిని డివిజన్‌గా ప్రకటించే వరకు ఈ ఉద్యమం శాంతియుతంగా కొనసాగిస్తామన్నారు. సంక్రాంతికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని నారావారిపల్లిలో కలసి వినతిపత్రం ఇవ్వాలని ఆలోచన చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎం వేణుగోపాల్ రెడ్డి, సూరినేని బుజ్జి బాబు నాయుడు, కె కళాదర్, కృష్ణమూర్తి, సిఆర్‌కె శేషగిరి రావు, యు ప్రసాద్ రావు, సి కృష్ణయ్య రావు, మునీశ్వర్ రెడ్డి, టివి రావ్, బి కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

చెరువులో పడి తండ్రీ కొడుకులు మృతి

ప్రజాశక్తి-కూనవరం (అల్లూరి జిల్లా)

చెరువులో పడి తండ్రీ కొడుకులు మృతి చెందిన ఘటన అల్లూరి జిల్లా కూనవరం మండలం గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. పందెం కోళ్లపై ఉన్న సరదా ఈ తండ్రీ కొడుకుల ప్రాణాలను బలిగొంది. ఈ సంఘటనకు సంబంధించి కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...

నర్సింగపేట గ్రామానికి చెందిన సింహాద్రి అప్పారావు (42), ఆయన కుమారుడు జస్వంత్ (14) ఆదివారం ఉదయం పందెం కోళ్లకు తర్ఫీదు ఇచ్చేందుకు గ్రామంలోని ఆశ్రమ పాఠశాల సమీపంలోని వ్యవసాయ చెరువుకు వెళ్లారు. కోళ్లను ఈత కొట్టించే క్రమంలో లోతు తెలియక చెరువులో దిగి నీటిలో మునిగిపోయారు. ఉదయం వెళ్లిన వారు ఎంతకీ ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు చెరువు వద్దకు వెళ్లి చూశారు. అక్కడ కోళ్లు, చెప్పులు విడిచి ఉండడాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వచ్చి ఈతగాళ్ల సహాయంతో మధ్యాహ్నం మృతదేహాలను వెలికి తీసి కోతులగుడ్డ సిహెచ్‌సికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. తండ్రీ కొడుకులు ఇద్దరూ ఒకేసారి మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

త్వరలో కండక్టర్లకు పవర్ బ్యాంక్స్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మహిళల ఉచిత బస్సు ప్రయాణం (స్త్రీ శక్తి)లో భాగంగా కండక్టర్లకు రాష్ట్ర వ్యాప్తంగా 20 వేల ఎంఎహెచ్ సామర్థ్యంతో ఉన్న 17,880 పవర్ బ్యాంక్స్ కొనివ్వాలని ఆర్‌టిసి యాజమాన్యం నిర్ణయించింది. ఆయా కండక్టర్లకు ఇ పోస్ యంత్రాలు కూడా అధికారులు ఇవ్వనున్నారు. స్త్రీ శక్తి పథకం అమలు చేస్తున్న ఐదు రకాల బస్సుల్లో ప్రయాణికుల రద్దీ అధికంగా ఉంటోందని, దీనివల్ల టికెట్ల జారీకే బ్యాటరీ సామర్థ్యం సరిపోతుందని గుర్తించారు. అందువల్ల పవర్ బ్యాంక్స్‌ను గుంటూరు-1 డిపోలో ప్రయోగాత్మకంగా అమలు చేశారు.

బిజెపి ముక్త్ భారత్‌కు సిద్ధం

- ఎపిసిసి అధ్యక్షులు షర్మిల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

బిజెపి ముక్త్ భారత్ కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఉద్యమానికి సిద్ధం కావాలని ఎపిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల పిలుపునిచ్చారు. దేశాన్ని బ్రిటీష్ బానిస సంకెళ్ల నుంచి విముక్తి చేసి, నవ భారత నిర్మాణానికి పునాదులు వేసింది కాంగ్రెస్ పార్టీ అని పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రస్తుతం భారత చరిత్రను కాషాయ పార్టీ చెద పురుగులు తొలుస్తున్నాయని విమర్శించారు. దేశ సహజ సంపదను తింటున్నాయని చెప్పారు. రాజ్యాంగాన్ని మార్చి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను వక్రీకరిస్తున్నాయని, వ్యవస్థలను బానిసలుగా చేసి నియంత పాలన చేస్తున్నాయని పేర్కొన్నారు. భారతావనిని మతం మసుగులో ఆర్ఎస్ఎస్ కలుషితం చేస్తుందన్నారు.

శ్రీవారి మెట్ల వద్ద ప్రాథమిక చికిత్స కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో :

తిరుమల శ్రీవారి అలిపిరి మెట్ల మార్గంలో యాత్రికుల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని తిరుమల నుండి తిరుపతికి వెళ్లే దిగువ ఘాట్ రోడ్డులోని ఏడో మైలు వద్ద ప్రాథమిక చికిత్సా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు, ఇఒ అనిల్ కుమార్ సింఘాల్, అదనపు ఇఒ సిహెచ్.వెంకయ్య చౌదరిలు ఈ కేంద్రాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మీడియాతో మాట్లాడుతూ నడకదారి యాత్రికుల సౌకర్యార్థం, అత్యవసర పరిస్థితిలో యాత్రికులు ఈ కేంద్రం వద్ద వైద్య సేవలను వినియోగించుకునేందుకు వీలుగా ఏర్పాట్లు చేశామన్నారు.

అలిపిరి మెట్ల మార్గంలో ప్రాథమిక చికిత్స కేంద్రాన్ని ప్రారంభించిన టిటిడి చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చైదరి

పల్లె పిలుస్తోంది

పల్లె పిలుస్తోంది రామయ్యా
పల్లె తల్లి పిలుస్తోంది రావయ్యా!
కల్లాపి చల్లిన వీధి పిలుస్తోంది
ముంగిట వేసిన ముగ్గు పిలుస్తోంది
ఆకు పచ్చని చేను చేతులే చాచింది
విరగ కాసిన రేగు పండు పిలుస్తోంది
కుహు కుహు అంటూ కోయిల కూసింది
పాకనెక్కి పుంజు కొక్కొరోకోయంది
పచ్చగడ్డి తినక గోమాత కూర్చొంది
అటునిటు పరిగెడుతూ తువ్వాయి చూసింది
మిగల ముగ్గిన తాటికాయ పిలుస్తోంది
గుత్తుగుత్తుల ఈత చెట్టు పిలుస్తోంది
గట్టు నున్న కందిమొక్క పిలుస్తోంది
గాలికి తల ఊపి... జొన్నకంకి పిలుస్తోంది
తామర పువ్వులతో సరస్సు పిలుస్తోంది
ఈల వేసి చల్ల గాలి పిలుస్తోంది
పారుతున్న పిల్ల కాలువ రమ్మంది
తుర్రుమంటు ఎగిరేటి తునీగా రా అంది
నువ్వు చదివిన బడి నీరసించి పోయె
పెంకులూడి పక్క శిథిలమై పోయింది
తరగతి గదులన్నీ తడిసి ముద్దై పోయి
పడి పోయె లోపున ఓ మారు రమ్మంది
చీమచింత నీ క్షేమమే అడిగింది
నేరేడు, మారేడు ఓ మారు రమ్మంది
వెలగ పండు నీ కోసమే చూస్తోంది
సువాసనలతో మొగలి పొద వేచింది
పండగకు ఓ మారు వచ్చి పోతావు గాని
పల్లె బాగోగులు పట్టించుకోవేమి?
నీ కన్న తల్లి ఈ మూగ పల్లె
నీ రాక కోసమే తల్లడిల్లుతోంది
ఒక్క మారు రారా ముద్దులా కొడకా
పిల్లలని తీసుకుని నీ పల్లె దరికి
ఆనాటి తలపులు మదిన తలచుకొని
పల్లె నిద్దర చేసి వెళ్లి పోదువు గాని ...

- కూచిమంచి నాగేంద్ర,
91821 27880.

నేను గీసిన బొమ్మ

పి.గిరిధర్,
8వ తరగతి,
జెడ్‌పిహెచ్ స్కూలు, వడ్డేశ్వరం,
తాడేపల్లి మండలం,
గుంటూరుజిల్లా.



బి.మల్లికార్జున,
10వ తరగతి,
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, విరుపాపురం గ్రామం,
హాలహర్వి మండలం, కర్నూలు జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

72 ఏళ్ల వయసులో పతకాలు

ఉద్యోగ విరమణ తరువాత చాలామంది ప్రశాంతమైన జీవితం గడుపుతారు. కొందరు మాత్రమే ప్రత్యేకంగా జీవిస్తారు. తమ కలలని, అభిరుచులని విరామ సమయంలో మరింతగా సాధన చేస్తారు. అలాంటి వారిలో ఒకరే కర్నాటకకి చెందిన బి.మంజమ్మ. విశ్రాంత ఉద్యోగి అయిన మంజమ్మ 72 ఏళ్ల వయసులో అథ్లెట్‌గా రాణిస్తూ పతకాలు సాధిస్తూ ఔరా అనిపిస్తున్నారు. ఇటీవల చెన్నైలో జరిగిన 23వ ఏషియన్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో 400 మీటర్ల పరుగు పందెంలో పాల్గొని బంగారు పతకాన్ని సొంతం చేసుకున్నారు.

మంజమ్మ క్రీడా ప్రయాణం 7 ఏళ్ల క్రితం ప్రారంభమైంది. ఈ తక్కువ సమయంలోనే ఆమె 110 పతకాలు సాధించారు. జిల్లా ఆరోగ్య అధికారి కేంద్రంలో 'లేడీ హెల్త్ విజిటర్ (ఎల్‌హెచ్‌వి)'గా, ఇన్‌చార్జ్ నర్సింగ్ ఆఫీసర్‌గా 2013లో 36 ఏళ్ల ఉద్యోగ జీవితం నుండి ఆమె రిటైర్డ్ అయ్యారు. ఆ సంవత్సరమే భర్త మరణించడంతో మంజమ్మని తీవ్ర నిరాశనిస్పృహలు చుట్టుముట్టాయి. ఆ బాధ నుండి తనని తాను విముక్తి చేసుకోవాలనుకుని జాగింగ్ చేయడం ప్రారంభించారు. అలా తన 65 ఏళ్ల వయసులో మంజమ్మ 2018 నుండి కొత్త జీవితాన్ని ప్రారంభించారు. అప్పటి నుండి జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పలు క్రీడా పోటీల్లో పాల్గొంటున్నారు.

'క్రీడలు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి' అని చెబుతున్న మంజమ్మ తన ప్రయాణం గురించి మరిన్ని వివరాలు ఇలా చెప్పారు. 'బెంగళూరులో డాక్టరుగా ఉన్న నా కూతురు వర్షిని, నా క్రీడా ప్రయాణాన్ని ఎంతో ప్రోత్సహిస్తోంది. తను ఒక్కత్తే కాదు, నా స్నేహితులు, శ్రేయోభిలాషులు కూడా నాకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నారు. వారందరూ ఇచ్చిన స్ఫూర్తితో 2018లో నేను మొట్టమొదటిసారి పాల్గొన్న షాట్‌పుట్ పోటీలో ప్రథమ బహుమతి పొందాను. అప్పటి నుండి వెనుదిరిగి చూసుకోలేదు. పాల్గొన్న ప్రతి పోటీలో గెలుస్తాను. పతకం సాధిస్తాను. ప్రతిభకి వయసు అడ్డంకి కాదు. మనలో ఆత్మవిశ్వాసం ఉన్నంతకాలం గొప్ప గొప్ప లక్ష్యాలని సాధిస్తాం. ఏదీ అసాధ్యం కాదు' అని మంజమ్మ తన ప్రయాణాన్ని వివరించారు.

జిల్లా స్థాయి తరువాత మంజమ్మ నాసిక్, హైద్రాబాద్, గోవా, పూణె, కొచ్చిలో రాష్ట్రస్థాయి పోటీలు, బ్రూనై, శ్రీలంక మాస్టర్ అథ్లెటిక్స్, మంగుళూరులో జరిగిన సౌత్ ఏషియా టోర్నమెంట్, ఉడిపిలో నిర్వహించిన సౌత్ ఇండియా టోర్నమెంట్ వంటి ఎన్నో పోటీల్లో ప్రతిభ చూపించారు. తొలి రోజుల్లో 100 మీ, 200 మీ పరుగుపందెంలో పాల్గొన్న మంజమ్మ ఆ తరువాతి కాలంలో షాట్ పుట్, డిస్కస్ త్రో, 1 కిలోమీటర్ వాక్, 60 మీటర్ల జావెలిన్ త్రో పోటీల్లో సత్తా చాటుతున్నారు. ఈ వయసులో ఇన్ని పోటీల్లో పాల్గొనడం ఆషామాషీ కాదు. కానీ మంజమ్మ అది సాధ్యం చేసి చూపిస్తున్నారు. ఔరా అనిపిస్తున్నారు.

జుట్టు సంరక్షణ ఇలా..

వాతావరణ ప్రభావం వల్ల చాలామందికి చుండ్రు, వెంట్రుకలు రాలిపోవడం జరుగుతుంది. కొన్ని జాగ్రత్తలు పాటించి ఈ సమస్య నుంచి ఎలా బయట పడవచ్చో తెలుసుకుందాం.

ఉసిరి : జుట్టు రాలే సమస్యతో పాటు చుండ్రుని నివారించడంలో ఉసిరి ఎంతో మేలు చేస్తోంది. ఎండబెట్టిన ఉసిరికాయలను కొబ్బరినూనెలో వేసి వేడి చేయాలి. అది చల్లారాక జుట్టుకు మర్దన చేసుకోవాలి. దీని వల్ల మంచి ఫలితం ఉంటుంది.

కొబ్బరి పాలతో మసాజ్ : పచ్చి కొబ్బరిని తురిమి, మిక్సీలో వేసి గ్రైండ్ చేసి పాలు తీయాలి. ఈ పాల మిశ్రమాన్ని తలకు, జుట్టంతా పట్టించి మసాజ్ చేయాలి. 15-20 నిమిషాల పాటు అలాగే ఉంచాలి. తర్వాత నీటితో స్నానం చేయాలి. దీనివల్ల జుట్టు మృదువుగా, కాంతివంతంగా మారుతుంది. జుట్టురాలడం, పొడి బారడం, తలంతా దురద పెట్టడం వంటి సమస్యలూ తలెత్తవు.

పెరుగు, నిమ్మ : ఇంట్లో ఎప్పుడూ అందుబాటులో వుండే పెరుగు, నిమ్మకాయలు జుట్టుకు ఎంతో మేలు చేస్తాయి. ఒక కప్పు పెరుగులో కాస్త నిమ్మరసం కలపండి. తర్వాత మిశ్రమాన్ని తలకు పట్టించాలి. అరగంట తర్వాత షాంపూతో కడిగి వేయాలి. నిమ్మరసం చుండ్రును తగ్గించటానికి, పెరుగు జుట్టు మృదుత్వం, మెరుపుదనం కోసం చక్కగా ఉపయోగపడతాయి.

ఫుట్‌బాల్ లీగ్.. ఇప్పుడు 'ఆ' వ్యక్తులకి కూడా

అథ్లెట్‌గా రాణించాలంటే.. క్రీడాకారులుగా కొనసాగాలంటే.. శారీరక ధృడత్వం, మానసిక పరిపక్వత, నైపుణ్యవంత ఆటతీరు ఉంటే సరిపోదు. వాళ్లు మహిళలో, పురుషులో అయి ఉండాలి. అంటే లింగ నిర్ధారణ తప్పనిసరి. ట్రాన్స్ వ్యక్తులకి ఆటల్లో స్థానం లేనేలేదు. అయితే ఇదంతా ఒకప్పుడు.. ఇప్పుడు ఆ తీరు మారింది. డిసెంబరు మొదటివారం నుండి జార్ఖండ్ రాష్ట్రం, జంషెడ్‌పూర్‌లో ట్రాన్స్ వ్యక్తులకి ప్రత్యేకంగా ఫుట్‌బాల్ లీగ్ ప్రారంభించారు. ఆరు నెలల పాటు సాగే ఈ లీగ్‌లో నాలుగు బ్యాచ్‌లకి పోటీలు నిర్వహించాలని నిర్వాహకులు ప్రణాళికలు వేశారు. అయితే ఆశ్చర్యంగా ఆటపై ఆసక్తి ఉన్న ట్రాన్స్ వ్యక్తుల సంఖ్య పెరిగిపోయింది. దీంతో ఏడు బ్యాచ్‌లకి పోటీలు సిద్ధం చేశారు. ఆ పోటీల్లో పాల్గొన్న ప్రతి వ్యక్తి తమని జెండర్ ఆధారంగా కాక, క్రీడాకారులుగా గుర్తించి ప్రోత్సహించడాన్ని తలచుకుని సంతోషంతో ఉబ్బితబ్బిబ్బు అవుతున్నారు.

దేశంలో జరుగుతున్న ఈ క్రీడలు ట్రాన్స్ వ్యక్తుల మొట్టమొదటి ఫుట్‌బాల్ లీగ్. జెఆర్‌డి టాటా స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఆర్టిఫిషియల్ ఫుట్‌బాల్ టర్ఫ్‌లో జంషెడ్‌పూర్ సూపర్ లీగ్ (జెఎస్‌ఎల్) పేరుతో డిసెంబరు 7న ఈ లీగ్ ప్రారంభమైంది. మొత్తం 70 మంది వ్యక్తులు ఈ క్రీడల్లో పాల్గొంటున్నారు. ఆరు నెలల పాటు ప్రతి ఆదివారం పోటీలు నిర్వహించ నున్నారు. ఈ ఆటలు కేవలం గెలుపు, ఓటములకి పరిమితం కావు. సురక్షితమైన స్థలంలో, గుర్తింపు ఉన్న స్థాయిలో సమాన హోదాలో పోటీపడేందుకు ఎదురుచూస్తున్న ఎంతోమంది ట్రాన్స్ వ్యక్తుల కల.

నన్ను కాదు.. నా ఆటని చూస్తున్నారు..

జంషెడ్‌పూర్ ఎఫ్‌టి నుండి పోటీపడిన పూజా సోయ్ తన మొదటి ఆటలోనే 4 గోల్స్ సాధించింది. ఈ సంతోషంలో ఆమె అన్న ప్రతి మాట ఎంతోమంది ట్రాన్స్‌వ్యక్తుల మనోవేదనని ప్రతిబింబిస్తుంది. 'ఫుట్‌బాల్ నాకు చాలా ఇష్టం. నాలాగ చాలామందికి ఆటలంటే ఇష్టం ఉంటుంది. కానీ అవకాశాలు రావు. ఇప్పుడు ఆ అవకాశం నాకు వచ్చింది. ఇక్కడ నా జెండర్‌ని ఎవరూ చూడలేదు. నన్ను క్రీడాకారిణిగా గుర్తించి, గౌరవించారు. ఈ ఆనందాన్ని మాటల్లో చెప్పలేను'.

మరో క్రీడాకారిణి అలియా కూడా పూజా అభిప్రాయాన్ని సమర్థించింది. 'ప్రొఫెషనల్ స్థాయి మైదానంలోకి అడుగుపెట్టడం వల్ల చాలాకాలంగా నాకు లభించని గౌరవం దక్కినట్లైంది. మేము ఆట ఆడుతున్నప్పుడు ఫుట్‌బాల్ అభిమానుల నుండి వచ్చిన మద్దతు చూసి 'ఫుట్‌బాల్ కుటుంబంలో మేము కూడా చేరిపోయాము' అని ఆనందం వేసింది'.

జంషెడ్‌పూర్ టీమ్‌కి కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న ప్యారీ హెస్సా ఈ లీగ్ కమ్యూనిటీకి ఎంతో స్ఫూర్తిదాయకమైన క్షణమని చెప్పారు.

జంషెడ్‌పూర్ యూత్ ఫుట్‌బాల్ క్లబ్ అధినేత కుందన్ చంద్ర దీని గురించి ఇలా అన్నారు. 'కమ్యూ నిటీ సాధికారత పట్ల మా క్లబ్ పూర్తి నిబద్ధతతో పనిచేస్తుంది. ఫుట్‌బాల్ క్రీడ వివక్ష లేకుండా ప్రతిభ పెంపొందించే వేదికగా పనిచేయాలన్నది మా కోరిక. అందుకే లింగ గుర్తింపుతో సంబంధం లేకుండా ఆటగాళ్లు పాల్గొనేలా, పోటీపడేలా, రాణించేలా సమాన అవకాశాలు కల్పించాలని నిర్ణయించుకున్నాం. అలా ఈ లీగ్ ప్రారంభమైంది' అని చెప్పారు.

సమాజంలో ఎంతో వివక్షని, అవమానాలని, అవహేళనలని ఎదుర్కొంటున్న ట్రాన్స్ వ్యక్తుల్లో ఎంతోమంది తమకి వచ్చిన ప్రతి అవకాశాన్ని నిరూపించుకుంటూనే ఉన్నారు. చదువులో, ఉన్నత కొలువుల్లో రాణిస్తున్న వారికి ఇప్పుడు ఈ ఫుట్‌బాల్ లీగ్ రూపంలో మరో అవకాశం తలుపుతట్టింది.

14 చుక్కలు 2 వరుసలు 2 వచ్చేవరకు.



ఎం హారతి,
మంగళంపాడు, గ్రామం నెల్లూరు జిల్లా.

మా చిరునామా రంగవల్లి

మెయిల్ ఐడి : jeevanapageps@gmail.com,
వాట్సాప్ : 83329 25496

GENERAL INTELLIGENCE AND REASONING

SSC GD CONSTABLE EXAMS MODEL PAPER

GUNTURU SYAM, CHAIRMEN, SYAM INSTITUTE , KAKINADA, CELL : 9848136254, 9848256254

16. Select the option that represents the letters that, when sequentially placed from left to right in the blanks below, will complete the letter series.

A _ _FD_SGF_A _ _FDAS _ _D

A). SGADGSDF B). SGADGSGF
C). SGADSGGF D). SGADAGGF

17. What should come in place of the question mark (?) in the given series based on the English alphabetical order?

GID, KMH, OQL, SUP, ?

A). WYR B). RWT
C). WYT D). VXS

18. Based on the English alphabetical order, three of the following four letter-clusters are alike in a certain way and thus form a group. Which letter-cluster DOES NOT belong to that group?

(Note: The odd one out is not based on the number of consonants/vowels or their position in the letter-cluster.)

A). GKI B). MQO
C). SWU D). KON

19. Select the option figure in which the given figure (X) is embedded as its part (rotation is NOT allowed).



20. In a certain code language, 'WEDS' is coded as '3' and 'MAIUFQX' is coded as '6'. How is 'GIQRBZLA' coded in the given language?

A). 7 B). 8 C). 5 D). 4

Part-B

General Knowledge and general awareness

1. To whom does the Attorney General of India provides legal advice ?

A). Governor of the State
B). Chief Minister of the State
C). Union Government
D). Chief Justice of India

2. In which sport does the "Timed Out" rule apply?

A). Wrestling B). Badminton
C). Cricket D). Judo

3. The Quit India Resolution was passed during which session of the Indian National Congress?

A). Calcutta Session B). Bombay Session
C). Karachi Session D). Lahore Session

4. Which of the following generally form at the upper part of a river?

A). Meanders B). Oxbow lakes
C). Gorges D). Floodplains

5. The increased concentration of suspended solids in water and their accumulation on bottoms where they are undesirable, creates what kind of water pollution?

A). Siltation
B). Microbiological pollution
C). Nutrient pollution
D). Thermal pollution

6. What was the pre-determined principle announced in the Union Budget for 2018-19 regarding the Minimum Support Price (MSP) for the principal crops in India?

A). 50 per cent less than the cost of production
B). 1.5 times the cost of production
C). Equal to the cost of production
D). Double the cost of production

7. In which month does the Rann Utsav start at Kachchh, Gujarat?

A). April B). November
C). February D). May

8. The Government of India Act, 1935 provided for how many lists of divisions of power between the federation (central government) and provinces?

A). One list B). Four lists
C). Two lists D). Three lists

9. Which law is Willebrod Snell's most important contribution to science?

A). Law of electrolysis
B). Law of viscosity
C). Law of refraction
D). Law of motion

10. The Union Cabinet chaired by Prime Minister, approved which scheme to promote sustainable agriculture and to achieve food security for self sufficiency in October 2024?

A). National Mission on Agricultural Extension and Technology
B). National Mission on Oilseeds and Oil Palm
C). National Food Security Mission
D). PM Rashtriya Krishi Vikas Yojana

11. As per Census 2011, which of the following northern states has the highest literacy rate?

A). Haryana B). Uttarakhand
C). Punjab D). Himachal Pradesh

12. According to the Vishnu Purana, who was Chandragupta Maurya's mother?

A). The wife of a Nanda king
B). Mura, daughter of a hunter
C). A Greek noblewoman
D). Subhadrangi, daughter of a Brahmin

13. The President of India, Droupadi Murmu, was previously the Governor of

A). Jharkhand B). Odisha
C). Uttar Pradesh D). Assam

14. In which of the following categories was Chhannulal Mishra, who received the Sangeet Natak Academy Award in 2000, honoured?

A). Folk music
B). Qawwali
C). Carnatic music
D). Hindustani classical music

15. When was the First Five-Year Plan launched in India?

A). 1951 B). 1956
C). 1950 D). 1947

16. What is the standard width of the field in an international hockey match?

A). 45 m B). 55 m
C). 50 m D). 60 m

17. Which classical dance form originated in Kuchelapuram village of Krishna district?

A). Kathakali B). Mohiniattam
C). Kuchipudi D). Kathak

18. 95-year-old Kathak dancer Kumudini Rani Kanth Lakhia received which of the following awards in 2025?

A). Padma Vibhushan
B). Sangeet Natak Academy Award
C). Padma Shri
D). B.D. Goenka Award

19. Which of the following was a new agricultural practice introduced during the Green Revolution?

A). Uses of traditional seeds
B). Uses of modern irrigation techniques
C). Reliance on animal labour
D). Organic farming methods

20. According to Census 2011, in which State is the difference in the male and female literacy rates the highest?

A). Rajasthan B). Bihar
C). Jharkhand D). Madhya Pradesh

PART-C
ELEMENTARY MATHEMATICS

1. Mahesh has 3234 with him. He divided it amongst his sons Vijay and Ajay and asked them to invest it at 10% rate of interest compounded annually. It was seen that Vijay and Ajay got same amount after 15 and 16 years respectively. How much (in) did Mahesh give to Vijay? (in Rs.)

A). 1694 B). 1394
C). 1740 D). 1540

2. The average age of 30 students in a group is 18 years. When the teacher's age is included, the average age of the group increases by 1 year. What is the teacher's age (in years)?

A). 49 B). 56 C). 40 D). 45

3. A dishonest shopkeeper promises to sell his goods at cost price. However, he uses a weight that actually weighs 21% less than what is written on it. Find his profit percentage.

A). $27\frac{47}{79}\%$ B). $26\frac{46}{79}\%$
C). $25\frac{46}{79}\%$ D). $28\frac{92}{79}\%$

4. A and B are two stations 370 km apart. A train starts from station A at 9:00 A.M. and travels towards station B at a speed of 20 km/hr. Another train starts from station B at 10:00 A.M. and travels towards station A at a speed of 50 km per/hr. At what time do they meet?

A). 3:00 P.M. B). 2:30 P.M.
C). 2:00 P.M. D). 1:00 P.M.

5. LCM and HCF of two numbers are 168 and 6 respectively. If one of the numbers is 24, then find the other number.

A). 45 B). 42
C). 40 D). 44

6. Find the value of

A). 296 B). 299
C). 313 D). 297

7. The population of a district is 369000, out of which 186000 are males. 45% of the population is literate. If 45% males are literate, then what percentage of females are literate?

A). 44% B). 46%
C). 45% D). 47%

8. What will be the volume (V) of the cuboid, if its length is doubled, height is halved and breadth is tripled?

A). 4V B). 2V
C). 6V D). 3V

9. The average weight of Anwar, Amit and Gopal is 45 kg. If the average weight of Anwar and Amit be 43 kg and that of Amit and Gopal be 42 kg, then the weight of Amit (in kg) is:

A). 35 B). 45
C). 55 D). 50

10. Evaluate 32 ÷ 8 × 3 - 3 ×3

A) 5 B) 2
C) 6 D) 3

11. Amit invests a sum of Rs.5400 and Gopal invests a sum of Rs.9400 at the same rate of simple interest per annum. If, at the end of 6 years, Gopal gets Rs.960 more interest than Amit, then find the rate of interest per annum (in percentage).

A). 6 B). 3 C). 4 D). 2

12. The price of a shirt is first increased by 25% and then decreased by 20%, and again increased by 10%. Find the net increase or decrease percentage in the price of the shirt ?

A). Increase of 11%
B). Increase of 10%
C). Decrease of 11%
D). Decrease of 10%

13. Find the value of

A) 434 B) 447
C) 432 D) 429

14. Two trains having lengths of 170 m and 480 m are running at speeds of 70 km/h and 80 km/h, respectively, in the same direction. The time taken (in minutes) by the faster train, coming from behind, to completely cross the other train is:

A). 4 B). 4.2
C). 5 D). 3.9

15. To do a certain work, A and B work on alternate days with B beginning the work on the first day. A alone can complete the same work in 22 days. If the work gets completed in days, then B alone can complete th part of the original work in:

A). Eight days B). Seven days
C). Six days D). Nine days

ANSWERS

PART - A : (16) C (17) C (18) D (19) B (20) A

PART - B : (1) C (2) C (3) B (4) C (5) A (6) B (7) B (8) D (9) C (10) D (11) D (12) B (13) A (14) D(15) (16) D (17) C (18) A (19) B (20) A

PART - C : (1) A (2) A (3) B (4) A (5) B (6) D (7) C (8) D (9) A (10) D (11) D (12) B (13) A (14) D(15) (16) D (17) C (18) A (19) B (20) A

అక్షరం

ప్రజాశక్తి
www.prajasakti.com
facebook/prajasakti, twitter/prajasakti

4 | విజయవాడ
సోమవారం 29 డిసెంబర్ 2025

కళా సాహిత్యాలు మనల్ని ప్రాంత,
దేశ, మతాలకు అతీతంగా
ఆలోచించేలా చేస్తాయి. శ్రేష్టమైన కళ
మానవ జీవిత సంపూర్ణత్వాన్ని సమగ్రంగా
ప్రతిఫలించాలి. కళాకారులకు, సాహిత్యకారులకు
ఒక ప్రపంచ దృక్పథం ఉండాలి.
– లూకాచ్

రెండు ఆకాశాలు

డిసెంబరు పూలను
కాలం తన జడ కొప్పులో గుప్పుకుని
అల్మారా బట్టల మధ్యలోంచి జారిపడ్డ
జతగాళ్ల పాత ఫోటోలా
అపురూపంగా ఉంటుంది.. ఈ మాసం!

ఆకాశపు చివరంచు
తేగబద్దలా రెండుగా చీలి, నేల నింగయి
రాశులు రాశుల నక్షత్రాల మధ్య
వాడ ఇళ్లన్నీ.. తెల్లని చందమామలవుతాయి

నాలోకి రెండు ఆకాశాలు
ఆరోహణ అవరోహణల క్రమమవుతూ
భూదిగంతాలను కలిపి కుట్టిన తారకలు నడుమ
రాత్రుళ్ళు లేని పగళ్ళు
తేనెలు కురిపించే మైదానాల్లోకి
లేడి కూనల పరుగులతో
గిట్టలు ఫిడేలు ధ్వనుల మాల్కోస్ రాగాలవుతాయి!

నీ శమీవృక్షపునీడ నన్ను
నా వాడను చూసి దూరం జరిగితే
క్రిస్టమసు చెట్టు.. తన అపరంజి చేతులు సాచి
కౌగిలించుకుంది
గొర్రెపిల్లను తన గుండెల హత్తుకుని
మా మట్టి గోడలమీద క్యాలెండరలా వేలాడే
మానవతావాది ప్రేమను
కొంచెం కొంచెం పంచుకుంటున్నాం

ఈ క్రిస్మస్ వెలుగులు
లోకం చీకట్లను కాంతి కొవ్వొత్తులతో కరిగించి
భూమధ్య రేఖలో కాంతులీనుతూ
దూతల రెక్కలమల్లే ఎగురుతున్న
మా చిట్టి చిట్టి పాపల పాదాలతో
తిరుగాడే నేల.. నింగవుతుంది!

– నేలపూరి రత్నాజీ, 89199 98753

అరే డూడ్!

అరే డూడ్!
నువ్వేది రాసినా
వాళ్లకు తెలిసిన కోణంలోనే అర్థం చేసుకుంటారు
నువ్వేది చూపినా వాళ్ల కళ్లకు కనిపించేదే చూస్తారు

నువ్వు పూలను విన్నవించినా
అవి ముళ్లనే దబాయిస్తారు
నువ్వు మంచి కోసమే మాటలన్నా
అవి తిట్లురా అనే తిరగబడతారు
నువ్వు సత్యాల్నే బొమ్మలుగా గీసినా
అవి వికృతరూపాలేనని విరుచుకుపడతారు
నువ్వెన్ని చెప్పినా అవి అబద్ధాలేనని వాదిస్తారు
నువ్వేది చెప్పినా సోదేనని బుకాయిస్తారు

వాళ్లకు నచ్చిందే చెప్పాలి
వాళ్లకు నచ్చిందే రాయాలి
లేదంటే మంటల్లో కాలటానికి
ముళ్ల మీద నడవటానికి
సిద్ధపడే నీలాంటి వీరులూ వుంటారని
వాళ్లకు తెలియటానికి
కొంత సమయం పడుతుంది మరి!

– చిత్తలూరి

సవరణ

సరి చేయొచ్చు..
తప్పులేదు
ముందు మీ వక్ర బుద్ధిని
వంకర చూపుల్ని సరిచేసుకున్నాక!
'అదోలా' కనిపిస్తే..
'ఆపుకోలేకపోవడం' మీ కురచ
వ్యక్తిత్వానికి తార్కాణం

ఉప్పు కారాలే నీ విజ్ఞతను శాసిస్తున్నాయా?
ఎంతటి బలహీనత?
అమ్మ రొమ్ముపాలు తాగి
మరిచిపోతే ఎలా.. మానవీయత?

పైట లేదనే నెపంతో
పిశాచాల్లా ఎగబడ్డం..
మీ కుసంస్కారానికి నిలువుటద్దం
పరాయి ఒంటి మీద మీ పెత్తనం
తరతరాల మీ అహంభావానికి నిదర్శనం

కవ్వించిందనో నవ్వించిందనో
మనిషివనే విచక్షణ మరిచి
వెకిలి చేష్టలకు తెగబడకండి
ఆమె ఒంటివైపు వేలెత్తి చూపే ముందు
మీ కళ్ల నిండా పేరుకున్న
కామపు పొరలను కత్తరించుకోండి

కోడి పిల్లలకు కాదు.. గద్దలకు
గుణపాఠాలు నేర్పండి
లేగదూడలకు కాదు.. అచ్చోసిన ఆంబోతులకు
మీ హిత బోధలు వినిపించండి

నడి బజారులో నగ్నంగా విర్రవీగుతున్న
మీ ఆధిపత్య ధోరణికి
నియంత్రపు వలువలు చుట్టి
'ఆమె'లో 'అమ్మ'ను చూడడం అలవాటుగా మార్చుకోండి!

సునీత గంగవరపు, 9494084576

సాహిత్య పురస్కారాలకు ఎంట్రీల ఆహ్వానం

మద్దూరి నగేష్ బాబు కవితా పురస్కారం, పైడి తెరేష్ బాబు స్మారక కథా పురస్కారం, కలేకూరి స్మారక సాహిత్య విమర్శ పురస్కారం కోసం ఎంట్రీలను ఆహ్వానిస్తున్నాం. 2023 నుంచి 2025 వరకు ప్రచురితమైన (కవిత, కథ, విమర్శ) సంపుటాలు 4 కాపీలు చొప్పున పంపాలి. పుస్తకాల చేరాల్సిన తేది : జనవరి 20, 2026. పురస్కార ప్రదానం ఫిబ్రవరిలో హైదరాబాదులో వుంటుంది. పురస్కార ప్రదానం కింద ఒక్కో పురస్కారం కింద విజేతకు రూ.15,000 నగదు, మెమొంటోతో సత్కారం వుంటుంది. పుస్తకాలు పంపాల్సిన చిరునామా : పి.శ్రీనివాస్ గౌడ్, 5-3-129/1, రోడ్ నెం: 2, బిల్డింగ్ నెం: 30, అపోలో ఫార్మశీ మందుల షాపు బిల్డింగ్, రామాలయం వీధి, శాంతినగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్ – 500 072. సెల్ : 99494 29449, డా.జి.వి.రత్నాకర్: 70135 07228.

ఏటూరి వెంకయ్య నాయుడు - శకుంతలమ్మ స్మారక పురస్కారం

ఏటూరి వెంకయ్య నాయుడు – శకుంతలమ్మ స్మారక పురస్కారానికి ఈ సంవత్సరం కవితా సంపుటాలు ఆహ్వానిస్తున్నాం. 2023 – 2025 మధ్య ప్రచురితమైన కవితా సంపుటాలు 4 కాపీలు పంపాలి. ఆఖరు తేదీ జనవరి 20, 2026. పురస్కార ప్రదానం ఫిబ్రవరిలో హైదరాబాదులో వుంటుంది. పురస్కార ప్రదానం కింద రూ.10 వేల నగదు, మెమొంటోతో సత్కారం వుంటుంది. పుస్తకాలు పంపవలసిన చిరునామా : పి.శ్రీనివాస్ గౌడ్, 5-3-129/1, రోడ్ నెం: 2, బిల్డింగ్ నెం: 30, అపోలో ఫార్మశీ మందుల షాపు బిల్డింగ్, రామాలయం వీధి, శాంతినగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్ – 500 072. సెల్ : 99494 29449, ఏటూరి నాగేంద్రరావు :74166 65323

మనిషితనాన్ని చిగురింపజేసే కవిత్వం



"కవిత్వం హృదయ భాష. శ్వాసించే ఆలోచనలూ, జ్వలించే శబ్దాలూ అక్షరీకతం అయితే అదే కవిత" అని ఓ ఆంగ్ల సూక్తి. యుద్ధం చేస్తూ కవిత్వం రాయడం ఓ కళ. యుద్ధాన్నే కవిత్వీకరించడం కొందరికి మాత్రమే చేతనైన విద్య. ఆ విద్యలో ఆరితేరినట్టే కనిపిస్తున్నారు దొండపాటి నాగజ్యోతి శేఖర్. మూడేళ్ల కిందట 'రెప్ప వాల్చని స్వప్నం' కవితా సంపుటితో ఆకుపచ్చని కవిత్వమై నిండుగా పరచుకున్న ఈ కవయిత్రి... ఇప్పుడు తన రెండో కవితా సంపుటి 'చిగురించే పేజీలు'తో పాఠకుల ముందుకు వచ్చారు.

గత రచనలో లాగానే – నేలతల్లి, కర్షకులు, నది, చెట్టు వంటి ప్రాకృతిక అంశాలతో పాటు – విద్యార్థుల ఆత్మహత్యలు, స్వార్థ రాజకీయ వ్యవస్థ, కన్నవారిని పట్టించుకోని బిడ్డలు, జీవన పోరాటం, యుద్ధం, స్త్రీవాదం, దళితవాద స్పృహ వంటి ఎన్నో పార్శ్వాలు ఈ పుస్తకంలోనూ కనిపిస్తాయి. 'జీవించామని చెప్పుకోవాలంటే/ కళ్ళలోనైనా గుండెలోనైనా/ కాస్త తడితనం మిగుల్చుకోవాలంతే' (నాణానికి మరోవైపు) అని రాయడమే కాదు; ఆ తడితనంలో నుండే పుట్టిన కవితల్లో సామాజిక స్పృహను చిగురింపజేసారు నాగజ్యోతి.

ఆమె కవిత్వాన్ని చదవడం అంటే వసంతం విరబూసిన తోటలోకి అడుగుపెట్టి, హాయిగా విహరించినట్టే! అలా చదువుతూ ఏ భావానుభూతిలోనో మైమరిచేటంతలో ఆ వసంతంలోంచి అమాంతంగా శిశిరంలోకి లాక్కునిపోతుంది ఒకానొక కవిత. ఆశల ఆకులు రాలిన మోడుల్ని, కరకు గొడ్డళ్ల నరికివేస్తే నేలకూలి దీనంగా రోదిస్తున్న మొండేలను చూపిస్తుంది. ఆమె కవిత 'నవ్వులను పూయడమే కాదు.. లోలోపల అవ్యక్త శిశిర గీతాన్ని దాస్తూనే ఉంటుంది' (నాణానికి మరోవైపు).

ఉక్రెయిన్, గాజా లాంటి చోట్ల ఘోర మారణకాండలో బలైపోతున్న అమాయకుల కన్నీటి గాథలను స్పృశిస్తూ రాసిన కవిత 'శిథిల స్వప్నాలు'. ఇందులో... 'పిల్లి చిన్ని గిన్నె పడేస్తేనే/ ఉలిక్కిపడే చిన్నారి గుండె/ గుండునెట్లా తట్టుకుందో/ బాంబునెలా భరించిందో.../ యుద్ధానికి గర్భసంచి ఉంటే తెలిసేది/ గర్భస్రావమెంత నరకమో/ కనీసం 'పూతన' అయినా తెలిసేది/ రొమ్ముల విచ్ఛేదన ఎంతటి మరణమో' అంటూ యుద్ధోన్మాదులు – మానవ సమాజానికి చేస్తున్న గాయాలను, తల్లుల గర్భశోకాన్ని– వర్ణించిన మాటలు సహృదయులను తీవ్రంగా కలచివేస్తాయి.

అమ్మా నాన్నలకు దూరంగా, కార్పొరేట్ విద్యాసంస్థల హాస్టల్ గదుల్లో, మంది మధ్యలో ఒంటరిగా బతుకుతూ – ఒత్తిడి మోయలేక, ఉసురు తీసుకుంటున్న చిట్టి చిలకమ్మల దుఃఖాన్ని అక్షరాల్లో నింపి పాఠకుల చేత కన్నీళ్లు పెట్టించారు కవయిత్రి. 'భుజానికి తగిలించిన/ గ్రేడ్ బ్యాడ్జే ఇప్పటి గుర్తింపు కార్డు/ ఒకటి నుంచి ఐదు నెంబర్లే నైబర్లూ, స్నేహితులు/ పండు కోసం ఒంటరి తోట కెళ్ళి/ తన ప్రాణాలను తనే గుటుక్కున మింగేసింది/ ఒత్తిడి మోయలేక బతుకుని/ ఫ్యాను కొమ్ముకు వేలాడేసింది/ అసలు అమ్మ కొట్టకుండా ఉండాల్సింది/ నాన్న చదువుల కొట్టాంకి/ పంపకుండా ఉండాల్సింది/ చిలకమ్మకు నచ్చిన పండేదో/ ఒళ్ళో కూర్చోబెట్టుకు అడగాల్సింది' అనే వాక్యాలు చదువుతున్నప్పుడు ర్యాంకుల కోసం, మార్కుల కోసం పిల్లల మీద విపరీతమైన ఒత్తిడి పెడుతున్న తలిదండ్రుల గుండెలు భయంతో గుభిల్లుమంటాయి.

తమను తామే ఓదార్చుకునే బలహీనుల గుండె చప్పుళ్ల వాక్యాలుగా పొదగబడి ఆమె కవితల్లో వినబడతాయి. తన కవిత్వంలో ఎర్రని వాక్యాలున్నాయంటారు కవయిత్రి. అసమానతను, అమానవీయతను చూసి రగిలిన మనసులోని మంటలది ఆ ఎరుపు.

ఈ సంపుటిలో దళితవాద స్పృహ కలిగిన కవితలు లెక్కకు మూడే ఉన్నా... అవి చాలా బలంగానే ఆమె స్వరాన్ని వినిపిస్తాయి. దళిత సమస్యలను స్పృశించడంతో ఆగిపోలేదు. పీడనకు గురవుతున్న అన్ని తరగతుల పక్షాన వినిపించే గొంతై నవ కవిత్వాన్ని సజించారు. భావనలు గాఢమవుతున్న కొద్దీ భాష చిక్కబడడం, అభివ్యక్తి మరింత పదునెక్కడం నాగజ్యోతి కవితల్లో కాలానుగుణంగా వస్తున్న మార్పు.

కాసుల కోసం చెరువులూ, దొరువులూ పూడ్చేసి ఇళ్లూ ఊళ్లూ నిర్మిస్తున్న స్వార్థపరులకు నాగజ్యోతి చేసిన హెచ్చరిక ఆలోచింపజేస్తుంది. "నదిని ఊరు చేస్తున్నప్పుడు/ ఊరు నది అవ్వొచ్చు అన్న ఊహే రాలేదు!/ తప్పు జరిగిపోయింది/ ఎవరి ఇంటిని/ వారికి ఉంచాల్సింది" అనే పశ్చాత్తాపం, పరివర్తన అందరిలోనూ వస్తేనే పర్యావరణ విధ్వంసం ఆగుతుంది. ఈ విధమైన ప్రకృతి స్పృహను కవితల్లో చిగురింపజేయడంలో ఆమెకు ఆమే సాటి. విచ్చుకోవడమే తెలియని మొగ్గలపై విచ్చుకత్తుల దాడి జరుగుతున్న దారుణ స్థితులూ, 'వయసొచ్చిన మెదళ్ళు కొట్టుకుంటుంటే లేలేత చివుళ్ళు మొద్దుబారిపోతున్న దీన దృశ్యాలు ఆమె మాటల్ని ఎరుపెక్కించాయి. పోరాడవలసిన అగత్యాన్ని కల్పించాయి. 'యుద్ధం నీదైనప్పుడు/ నువ్వచ్చంగా ఆయుధమై పోవాలి/ యుద్ధం నీ అస్తిత్వ ప్రతీక' (యుద్ధం శరణం) అంటారు జ్యోతి. కుకీ తెగ మహిళలను నగ్నంగా నడిపించి, జాతిని సిగ్గుతో తల వంచుకునేలా చేసిన సంఘటన నేపథ్యంతో – మతోన్మాదుల అమానవీయతను నగ్నంగా నిలిపిన కవిత 'నగ్నత్వం'. మణిపూర్ హింసాకాండలో దాగున్న మతం కోణాన్ని ఈ కవితలో ప్రస్తావించారు.

కంపోజ్డ్ కాపీ, చివరి ప్రార్థన, నగ్నత్వం, కొత్త కాన్వు– వంటి కవితల్లో స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యల్ని ప్రస్తావించారు. వీటిలో చివరి రెండూ సంఘటనాత్మక కవితలు. పచ్చదనాన్ని ప్రేమించే జ్యోతికి – అన్నదాతలంటే అమితమైన ప్రేమ. 'అనాది ప్రేమికుడు, భూమి మింగిన సూరీడు' మొదలైన కవితలలో కర్షకుల వెతలను కళ్లకు కట్టారు. ఫ్యాషన్ పేరుతో దేహాన్ని బట్టల దండెంగా చేసిన మగువలకు చురకలు వేస్తూ– హేళన (సర్కాజమ్) ద్వారా చక్కని సందేశాన్ని అందిస్తుంది 'డిస్కౌంట్ సేల్' కవిత.

సినీవాలి, చంద్రమతి, బలి చక్రవర్తి, పాతాళం, స్వర్గం, తక్షకుడు, పూతన మొదలైన పౌరాణిక ప్రతీకలు; సింధులోయ, హరప్పా సందులు, అశోక చక్రం, హెర్క్యులెస్, అలెగ్జాండర్ ఖాళీ చేయి, క్రీస్తు, ఆడమ్ – ఈవ్, వాస్కో డ గామా – వంటి అల్యూజనిక్ ఎక్స్‌ప్రెషన్స్ ఆమె కవిత్వంలో చాలా సహజంగా ఒదిగిపోతాయి. కవిత్వం నిండా అందమైన రూపకాలు ఎన్నో సొగసులీనుతూ తారసపడతాయి. మత సముద్రం, అగ్ని పూలు/ మోదుగు పూలు, పూతన – వంటి ప్రతీకలు కొత్త అర్థంలో కనిపిస్తాయి. శబ్దం అనే అర్థంలో ప్రసిద్ధమైన 'సద్దు'ను 'సంధ్య' అనే అర్థంలో (మలిసద్దు : పుస్తక సఖుడు కవిత) వాడారామె. 'వెలుగు సజ్జ (కాంతుల బుట్ట) అనేది సూర్యుడికి జ్యోతి పెట్టిన అందమైన కొత్త పేరు. కొన్ని చోట్ల పరిశీలనగా చూడగలిగిన పాఠకుడు మాత్రమే వాక్యాలలో నిక్షిప్తమైన భావాన్ని, తద్వారా కవి హృదయాన్ని అనుభూతి చెందగలుగుతాడు. కవి భావన – చైతన్య స్రోతస్సులై వేల గుండెల్లోకి ప్రవహిస్తేనే కవిత్వానికి విలువ. ఆ విలువను నాగజ్యోతి కవిత్వం సాధించింది.

– పేపకాయల ప్రసాద్
94907 12967

బసవేశ్వరుడిపై కవితలకు ఆహ్వానం

12వ శతాబ్దానికి చెందిన బసవణ్ణ (బసవేశ్వరుడు) గొప్ప సంఘసంస్కర్త, తత్వవేత్త. ఆయన రాసిన ప్రవచనాలు సామాజిక మార్పులకు కారణమైంది. సామాజిక సంస్కరణలో భాగంగా మూఢ నమ్మకాలను, కులవ్యవస్థను తీవ్రంగా వ్యతిరేకించారు. సమాన హక్కుల కోసం పోరాడారు. బసవణ్ణ ఆలోచనలు నేటికీ సమాజానికి స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి. ఆయనను 'క్రాంతియోగి'గా, సాంస్కృతిక విప్లవకారుడిగా కవితలను ఆహ్వానిస్తున్నాము. ఎంపికైన కవితలతో సాహితీస్రవంతి ఆధ్వర్యంలో కవితా సంకలనం తీసుకువస్తాం. కవిత నిడివి 30 పంక్తులకు మించరాదు. కవితతో పాటు ఫోటో, చిరునామా పంపాలి. ఒకరు ఒక కవిత మాత్రమే పంపాలి. కవితలు పంపేందుకు ఆఖరు తేదీ : 15.01.2026. చిరునామా : కెంగార మోహన్, ఇ.నెం.43-238, ఫ్లాట్ నెం.102, ఎన్వీఆర్ ప్లాజా, ఎన్ఆర్ పేట, రోడ్డు నెం.8, కర్నూలు – 518003. ఫోన్ : 94933 75447

గుండెల్ని తాకే నాగేటి తడి



రైతుకు పంట పండించడమే కానీ కవిత్వం పండించడం, ఏ కొద్దిమందికో తప్ప తెలియదు. తాను నిరక్షరాస్యుడైనా, తన కుటుంబంలో ఫలసాయం రాని వ్యవసాయాన్ని వదిలి, చదువు పంటలు పండించే సంతానాన్ని చూసి మురిసిపోతాడు రైతు. పెద్దదైన రైతు కుటుంబంలో పుట్టి చదువులో శ్రద్ధ పెట్టి, తెలుగు సంస్కృతాల్లోనే కాక, చరిత్ర పురావస్తు శాస్త్రంలో ఉన్నత విద్యను అభ్యసించి, ఆచార్యుడిగా ఉద్యోగ విరమణ చేసిన నాగోలు కృష్ణారెడ్డి, కవిత్వ రచనలో తొలి ప్రయత్నంగా 'నాగేటి తడి' దీర్ఘ కవితను రచించి అమ్మానాన్నలకు అంకితమిచ్చారు. రైతు జీవితాన్ని దీర్ఘ కవితగా సృజించిన కొద్దిమందిలో ఒకరయ్యారు.

'కష్టాన్ని నమ్ముకున్న రైతుకు చివరికి దక్కేది జీవన వేదనే' అన్నది కళ్లారా చూసిన తన తండ్రి జీవితాన్ని, కావ్య వస్తువుగా తీసుకున్నారు కవి. అందువల్లే ఇందులోని ప్రతి అక్షరం కన్నీటిలో తడిచిన మడి. ఇందులోని మూడు భాగాలు.. రైతుగా తండ్రి గడిపిన జీవితం, సీమలోని నీటి పేరుతో సాగిన ప్రాంతీయ రాజకీయం, రైతు జీవితాన్ని మరింత ఛిద్రం చేసిన ప్రపంచీకరణను.. మెట్టు మెట్టుగా కవితనల్లి, దీర్ఘపరిచి.. 'చుట్టూ నీళ్ళు ఉన్న ద్వీపకల్పం'లా సీమను సంభావిస్తూ ఉన్న కలతో ముగిస్తారు కవి. అందులో భాగమైన వలసలు, మానవ అక్రమ రవాణా కూడా అనివార్యంగా చోటు చేసుకున్నాయి. ఈ చిత్రణంతా చక్కని కవిసమయాలతో, చిక్కని పదప్రయోగాలతో, భావచిత్రాలతో నిండి పాఠకునికి 'కవిత్వంతో తడిచిన కృతిని' చదివిన సంతృప్తిని కలిగిస్తుంది. డాక్టర్ వి.ఆర్ రాసాని అన్నట్లు – ఈ కవిత పూర్తికాని రైతు సంతకమే కానీ, కవి కన్న కల నిజం కావాలని ప్రతి ఒక్కరూ కోరుకునే విధంగా, ఒక సుందర స్వప్న ఆవిష్కరణ చేశారు నాగోలు కృష్ణారెడ్డి.

'ఇది కేవలం పలవరింత కాదు ధర్మాగ్రహ కావ్యం– ఆగ్రహ ధర్మకావ్యం' అంటూ తీర్మానించారు– ఆచార్య రాచపాళెం. రైతు ఎలాంటి విశ్వకర్మ అంటే.. నాలుగు చినుకుల్ని నుదుట రాసుంటే/ నేలపైనే నాకలోకాన్ని/ నిర్మించగల సత్తా ఉన్నవాడు రైతు/ సకాల కరువులు, అకాల వర్షాలు/ కష్టాల కుంటలో కలబందలా కుళ్ళబెడితే/ పగ్గమై లేచి వాటికి ముకుతాడు కట్టి/ కాటికి పంపిన కష్టజీవి– మొనగాడు మా నాయన' అంటాడు కవి. ఆ తండ్రి, చినుకు కోసం చూసి చూసి/ కునుకు తీసింది లేదు/ ప్రశాంతంగా పడుకుంది../ ప్రాణం పోయినప్పుడే/.. అదే సీమరైతు జీవితానికి విషాదాంత ముగింపు.

సీమలో పంటలు పండటం అంటే.. పెళ్లయిన పుష్కరానికి పుడమి పురుడు పోసుకున్నట్లే' అని కవి ఉపమించాడు. రైతు బతుకు వెతలతో మనకు ఎంతో కొంత పరిచయం ఉన్నా, ఆ జీవితంలోని కనిపించని కోణాలను, 'ఈ పాడి బారిన ప్రపంచానికి తడితడిగా ప్రదర్శించి చూపడమే ప్రధానంగా ఆశయంగా వెలువడిన కావ్యం'– అంటారు ఆచార్య మేడిపల్లి రవికుమార్. ఈ కావ్యంలో ఏ ఘట్టాన్ని స్పృశించినా, కవి భావుకత పొడిబారి ఉన్న గుండెల్ని తడిబారిస్తుంది. గుండె బరువెక్కినప్పుడు ఎవరికీ తెలియకుండా రెండు మొక్కలైనా బతుకుతాయని పొలం దగ్గరకు వెళ్లిన తన తండ్రి పొగిలిపొగిలి ఏడ్చాడేమో? రైతు పరిస్థితే ఇంతటి దయనీయంగా ఉంటే.. రైతులను నమ్ముకుని బతుకు బండిని ఈడుస్తున్న రైతు కూలీల పరిస్థితి ఇంకా అధ్వానం, కాబట్టే ఆ రైతు కూలీల, బహుజనుల బాధలను కవి మనకు గుర్తు చేస్తాడు. పశువుల్ని కూడా తను కన్న శిశువుల్లా చూసుకునేవాడు, వాటి మూగ రోదనకు ఖిన్నుడయ్యే తండ్రిని గమనించి.. ఆ మూగ రోదనను కూడా తన కవిత్వంలో ధ్వనింపచేశాడు ఈ కవి.

సీమలో కరువులు సకాలంలో వస్తాయని/ వర్షాలు అకాలంగా ఉంటాయన్న/ కవి వ్యంగ్యోక్తిని ఉటంకిస్తూ.. ఆచార్య ఎన్ ఈశ్వరరెడ్డి మట్టితో బంధాన్ని/ మాసిపోని సుగంధంగా/ మార్చుకున్నవాడిగా/ ఈతి బాధల ఇక్కట్ల నుంచి/ పల్లెను కాపాడే పోతురాజులా/ తన తండ్రిని దర్శించాడు కవి అంటారు. సీమలో పంట పండటం అంటే.. 'ఇంట్లో బ్రహ్మ కమలం పూసినట్లేనని' చమత్కరించడం, సీమలో సేద్యం చేయడం అంటే/ కళ్ళు మూసుకుని ముళ్ళలో నడవడం/ లాంటిదే అని అంటూ, రైతు కరువుకు/ ఎండకు కమిలిపోయిన/ కంకిలా ఉన్నాడని/ సహజ చిత్రణ చేస్తాడు కవి. సీమలో నైరుతి పవనాలు/ నై అంటూ పడకేస్తే/ ఈశాన్య రుతుపవనాలు/ ఈసురోమని చతికిలబడితే/ మేఘాలు అజాగళ స్తనాలై పోయాయని/ వాపోవడం.. తండ్రి వగపులో కవి భాగస్వామి కావడమే! ప్రాచీన కావ్య కవుల చిత్రణకు తీసుపోని పంక్తులు.. ఎండకు భయపడ్డ నీళ్ళు/ డిప్పలోకి దూరుకున్న తాబేళ్లా/ పాతాళంలో దాక్కుని/ తాళాలు వేసుకుంటాయి/ అనడం ఈ ఆధునిక కావ్యకర్త అభివ్యక్తి. 'ఆకాశంలో మేఘాలు డిమెన్షియా సోకినట్లు/ కురవడం మర్చిపోయి/ పార్కిన్సన్ రోగుల్లా/ అక్కడే తెచ్చాడుతున్నాయి/.. ఈ కవిత్వ పాదాలు కూడా మరొక నవ్యాభివ్యక్తికి నమూనా.

'విభిన్న పార్శ్వాల రైతు కవిత్వం' అంటూ కొత్వాలు అమరేంద్ర– "సీమలో వర్షం కోసం ఎదురు చూడడమంటే/ ప్రస్తుతంలో తప్పిపోయిన బిడ్డ/ పెద్దయి తారసపడటమే/ అన్న పదాలను చదివి ముచ్చటపడి 'ప్రశ్నించే హక్కుకు పాడికట్టి/ పేటెంట్ హక్కును పోగొట్టుకొని/ అదే అగ్రిమెంటును ఐదేళ్లకోసారి పొడిగించుకుంటూ/ రాజకీయ క్రీనీడలో సతమతమయ్యే రైతుల దినావస్థను/ ఈ దీర్ఘ కవిత ఎత్తిచూపుతోందంటారు. పేదోడి పక్కన/ ఏరెంత పారినా/ నక్కలున్న లోకంలో/ కుక్కకు గతుకునీళ్ళే గతి/. సీమలో ఋతువులు గతి తప్పుతుంటే/ కార్తెలు కర్తవ్యాన్ని విస్మరిస్తుంటే/ తొలకరి పలకరించడం చాలిస్తుంటే/ రైతులే నేతలుగా ఉన్నా, తొలగని వెతలను/ గుర్తు చేసుకుంటారు. బీళ్ల పడ్డ పంట పొలాలు/ గుక్కెడు నీళ్ల కోసం గుక్క పట్టి ఏడ్చే/ తనయులొదిలేసిన తల్లుల్లా/ ఈ కవికి కనిపించడాన్ని పేర్కొంటూ.. దశాబ్దాలుగా దగా పడుతున్న సీమ రైతుల నిలువెత్తు జీవితానికి అద్దం పట్టిన దీర్ఘ కవిత ఇది' అంటారు, అమరేంద్ర కూడా!.

కవి తన స్వగతాన్ని చెబుతూ.. పగలంతా పొలంలో పనిచేసేవాడు/ రాత్రయితే పశువులు పక్షులనుంచి/ పంటను కాపాడుకోవడానికి/ పొలంలో కాపలా కాసేవాడు" అంటూ ఇంట్లో ఉంటే పశువుల బాగోగులు చూడటం, పనిముట్లను సిద్ధం చేసుకోవడం, కలబంద గోగు రాగి నారతో పగ్గాలు– తాళ్లు పేనుకుంటూ, తప్పిగా నిద్రపోయింది నేనెప్పుడూ చూడలేదన్న' వాక్యాలు చదివి చెమరించని కన్నులు ఉండవు. 'తరాల సేద్యపు/ తలరాతల తిమిరం/ తమతోనే అంతం కావాలని/ రామాయణంలో త్రిజటలా/ రాత్రి నేను కలగన్నాను' అంటూ ఈ దీర్ఘ కవితను ముగిస్తారు కవి.

– మల్లేశ్వర రావు ఆకుల
79818 72655

పరిమళ జీవన దీపకళిక

పెళ్ళి వేడుక, ఉద్యోగ విరమణ, వివాహ వార్షికోత్సవం, దశదినకర్మ... ఒకటేమిటి ఇలా ప్రతి కార్యక్రమానికి సమాజోపయోగ దృక్పథాన్ని జోడించడం చీకటి దివాకర్ ఎంచుకొన్న నవీనమార్గం. లక్షలు ఖర్చు చేసే కార్యక్రమాల్లో కొన్ని వేల రూపాయలతో మంచి పుస్తకాన్ని ముద్రించి ఆహూతులకు అందించడం ద్వారా సమాజాన్ని అభ్యుదయ మార్గంలో నడిపించగలగడం అద్భుత ఆలోచన. అలాంటి ఒరవడిలో ప్రఖ్యాత కవులు మాతృమూర్తి మీద రాసిన కవితలతో 'పేగుబంధం' పుస్తకాన్ని ముద్రించి, తన తల్లి దశదిన కర్మనాడు బంధుమిత్రులకు అందించారు. తొలినాటినుండీ కళింగాంధ్రలో వచ్చిన కథలను గుదిగుచ్చి, 'కళింగాంధ్ర కథాజాడ' అనే సంకలనాన్ని ముద్రించి, ఉద్యోగ విరమణ నాడు పంచారు. కుమారుని వివాహ వార్షికోత్సవం సందర్భంగా గంటేడ గౌరునాయుడు రచించిన రెండు వందల పాటలతో 'పాడుదుమా స్వేచ్ఛాగీతం' పుస్తకాన్ని ప్రచురించి పంపిణీ చేశారు. ఇటీవల విజయనగరంలో జరిగిన జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర మహాసభల జ్ఞాపికగా అభ్యుదయ గీతాలు, శాస్త్రీయ ఆలోచనలతో కూడిన 'జ్ఞాపిక' పుస్తకాన్ని ఆహూతులకు అందించారు. మహనీయుల మాటల్ని గ్రంథస్థం చేసి, పెళ్ళిపత్రికకు దానిని జోడించి, కుమారుని పెళ్లిపిలుపులు చేశారు. ఈ స్ఫూర్తితో సింధు – రోహిత్ వివాహ సందర్భంగా 'పరిణయ పరిమళం' పుస్తకాన్ని వధువు తల్లిదండ్రులు ముద్రించి, పెళ్ళి పత్రికతోపాటు పంపిణీ చేశారు. ఈ 136 పుటల పుస్తకానికి దివాకర్ సంపాదకుడు.

ఇందులో వివాహబంధం మీద ప్రఖ్యాత కవులు రాసిన 15 రసవత్తర కవితలు ద్వారతోరణాలుగా అందగించాయి. వధూవరులకు జీవన మార్గాన్ని చూపిస్తూ ఖలీల్ జిబ్రాన్ 'ప్రేమ మీ అంతరంగ తీరాల మధ్య/ సంచలించే సంచరించే సాగరం కావాలి' అని నిర్దేశిస్తాడు. 'ఇద్దరూ కలిసి నిలబడండి/ కానీ మరీ ఒకరికొకరు అతుక్కుపోకుండా / ఆలయ స్తంభాలు విడివిడిగానే గుడిని నిలబెడతాయి గదా!/ పొన్న పొగడలు ఒకదాని నీడలో ఒకటి ఎదగవు గదా!' అంటూ స్త్రీ పురుషులిద్దరూ ఎవరి స్వేచ్ఛను వారు పొందుతూ పెనవేసుకొని జీవించాలంటాడు. 'నన్ను చూచీ కోపగించే కన్నులందలి కెంపునే/ తారహారముగా గళమ్మున దాల్చవలెనని ఉన్నది' అంటూ దాశరథి, ప్రేయసి ప్రణయకోపాన్ని సురభిళ పుష్పహారంగా మెడలో ధరిస్తానంటాడు. దాశరథే అనువదించిన గాలిబ్ వాక్యం 'ఎంత తీయని పెదవులే ఇంతి నీవి/ తిట్టుచున్నప్పుడున్ తీపి గురియు.' ప్రణయ శృంగారభావన నూత్న దంపతులకు చందన దీపకళిక. వలచి వలపించుకోవడం ఎంత మధురమైనదో బసవరాజు అప్పారావు మాటల్లో చదవండి. 'వలపెరుంగక బతికి/ కులికి మురిసే కంటే/ వలచి విఫలమ్మొంది/ విలపింప మేలురా!' ఎంత ప్రణయగాఢతో బసవరాజు కవితలో!

'రెండు పెదాలు ఒకటే వాక్కు/ రెండు నేత్రాలు ఒకటే దృశ్యం/ వారిద్దరు ఒకటే విశ్వం.' ఇది జ్ఞానదేవుడు వధూవరులకిచ్చిన సందేశం. వీటన్నిటిని మించి పరాకాష్ఠతనొందిన ప్రేమతత్త్వ విలసిత కవిత 'చెలిమియె కరువై, వలపే అరుదై/ చెదరిన హృదయము శిలయై పోగా/ నీ వ్యథ తెలిసీ నీడగ నిలిచే/ తోడొకరుండిన అదే భాగ్యము, అదే స్వర్గము'. భావాల్ని మనసున్న మనుషులు మననం చేసుకుంటూ ప్రేమమత్తులో మునిగిపోవాలే తప్ప ఈ వాక్యాలు అనిర్వచనీయాలు. అందుకే శ్రీశ్రీ మహాకవి. నవదంపతులను రాగ జలధిలో తేలియాడించే కవితలివి. ఇంగ్లీషు తదితర భాషాకవుల కవితలు, ప్రణయ తత్త్వానికి చెందినవి మరో ఏడున్నాయి. ప్రేయసీప్రియులు దంపతులు కాగలిగి బతికినన్నాళ్ళూ ప్రేమసాగరంలో ఓలలాడడం, పెద్దలు కుదిర్చిన పెళ్ళిలో దంపతులుగా మారి చిరకాలం అన్యోన్య దాంపత్యాన్ని నెరపగలగడం అరుదైన సందర్భాలు, అమృతోపమాలు. నూతన వధూవరులకు ఇలాంటి వాక్యాలు మార్గనిర్దేశం చేస్తాయనే సత్సంకల్పంతోనే ఈ కవితల గ్రంథం. సినిమాల్లో ప్రఖ్యాతమైన 'శ్రీరస్తు శుభమస్తు, ఆకాశ పందిరిలో, భలే మంచిరోజు పసందైన రోజు' తదితర ఐదు పాటల్ని కూడా ఇందులో ఉంచడం పుస్తకానికి పఠనీయతను పెంచాయి. జానపద పరిశోధకుడు బద్రి కూర్మారావు అందించిన అప్పగింతలపాట, తలుపు దగ్గర పాట, రోకలి పాట, శోభనాలు పాట... ఇలా పెళ్ళిలో ఆయా సందర్భాల్లో స్త్రీలు పాడే పాటలు పదింటిని కళింగాంధ్ర జానపద పాటలుగా ముద్రించారు.

నేటి సమాజం బుసలు కొడుతున్న మతంతో సతమతమౌతోంది. అలాంటి ప్రస్తుత తరుణంలో 'మతములన్నియు మాసిపోవును/ జ్ఞానమొక్కటి నిలిచి వెలుగును' అనే గురజాడ వాక్యం నేడు విరివిగా ప్రచారం కావలసిన నినాదం. ఈ వరుసలో 'మంచి ఉపాధ్యాయుడు వేయిమంది పూజారుల కన్న మిన్న' – ఇంగర్సాల్, 'ప్రతివారూ సమాజాన్ని సంస్కరిద్దా మనుకున్నవారే కాని తమను తాము సంస్కరించుకోరు' – టాల్‌స్టాయ్, 'నిజాయితీ లోపించిన జ్ఞానం ప్రమాదకరం, దూషణలకు సరైన శబ్దం నిశ్శబ్దం' – జాన్సన్, 'స్వీయలోపమ్ము లెరుగుట పెద్ద విద్య' – గాలిబ్, 'వ్యక్తిగా ప్రతివారినీ గౌరవించు కానీ పూజించకు' – ఐన్‌స్టీన్ వంటి ప్రముఖుల కొటేషన్స్ వందకు పైగా ఇచ్చారు దీనిలో! ఇంకా గురజాడ, గిడుగు, కోడి రామమూర్తి, ఆదిభట్ల, తాతాజీ, పురిపండా, వయొలిన్ నాయుడు, గరిమెళ్ళ, శ్రీశ్రీ, నారాయణ బాబు, రోణంకి, వీరగున్నమ్మ, చా.సో, వ.పా, ఆరుద్ర, ఆంధ్రజాలరి, కుమ్మరి మాష్టర్, ఘంటశాల, సుబ్బారావు పాణిగ్రాహి, వంగపండు, కె.ఎన్.వై.పతంజలి తదితర దాదాపు 40 మంది ఉత్తరాంధ్రుల ఛాయాచిత్రాలను సంక్షిప్త వివరాలతో, ఉత్తమాంధ్రుల శీర్షికతో ఇవ్వడం సమాజానికి స్ఫూర్తిప్రదం. కొన్ని సైన్సు వ్యాసాలను కూడా దీనిలో చేర్చారు. ఇవన్నీ నేటి చదువరికి విజ్ఞానావశ్యకతను వివరిస్తాయి.

వధువు తండ్రి శివానంద కుమార్ బొబ్బిలి పట్టణానికి చెందిన వ్యక్తి. అతని కోరిక మేరకు బొబ్బిలికి చెందిన చారిత్రిక వ్యాసాలను ఇందులో ముద్రించారు. నేను ఇచ్చిన బొబ్బిలి రాజవంశ చరిత్ర, బొబ్బిలికి 800 ఏళ్ళ చరిత్ర అనే రెండు వ్యాసాలను ఉంచారు. అయితే రెండవ వ్యాసానికి ఇచ్చిన ఆధారాలను వ్యాసం చివర ముద్రించకపోవడంతో దాని విలువ కొంత తగ్గింది. చరిత్రకు ఆధారాలే ఆయువుపట్టు. బొబ్బిలియుద్ధం, బొబ్బిలి వీణ, బొబ్బిలికోట తదితర వ్యాసాలను చేర్చారు. వాటిలో తాండ్ర పాపారాయుడు రాణి మల్లమ్మదేవి సోదరుడని రాశారు. మల్లమ్మదేవి కశింకోట సంస్థానాధీశులు చెలికాని వారి ఆడబడుచు. పాపారాయుడు తాండ్ర వంశీయుడు. అతనికి రావు వారితో దగ్గరి బంధుత్వం కూడ లేదు. రచయిత పేరు ఉంటే పాఠకులకు జవాబుదారీ ఉంటుంది. చరిత్రకు అటభోగట్టాలు శోభించవు. ఇదే విభాగంలో కళింగాంధ్ర భౌగోళిక, చారిత్రిక, సామాజిక నేపథ్యం అనే వ్యాసం ఎవరు రాశారో గాని బాగుంది. దంతపురం, రాజపురంలను ఏకకాలంలోని కళింగ నగరాలు అని చెప్పారు. ఈ రెండూ బుద్ధుని కాలానివి. ఇందులో రాజపురం ఒరిస్సాలోని జయపురం అన్నారు. కాని రాజపురం ఉద్దానంలోని రాజపురం. ఇక్కడి రాకుమార్తె దుర్యోధనుడి భార్య భానుమతి. ఒరిస్సాలోని జయపురం క్రీ.శ 17వ శతాబ్దంలో పురుడు పోసుకుంది. నందాపుర రాజులు కట్టించుకున్నది. 'కళింగ అంటే' అనే వ్యాసంలో 'తెలుకుల' సామాజిక వర్గం ఒరిస్సా నుండి ఉత్తరాంధ్రకు వచ్చిందని రాశారు. కాని శ్రీనాథుడు తిలఘాతకిని చెప్పాడు. అంటే అప్పటికే మధ్యాంధ్రలో తెలుకలి వారున్నారు. వ్యాస రచయిత పేరుంటే వివరణ అడగడానికి వీలు చిక్కేది.

పెళ్ళిళ్ళలో, దశదిన కర్మలలో భగవద్గీత, సహస్ర నామాలు, పూజా విధానాలు పంచడంవల్ల వచ్చే సామాజిక ప్రయోజనం శూన్యం. అవి చదివినవారు, ఆకళింపు చేసుకున్నవారు అరుదు. కానీ చీకటి దివాకర్ విజ్ఞానదాయక గ్రంథాలను, ఆయా కార్యక్రమాల సందర్భంగా ముద్రించి, ముద్రింపించి ప్రజాబాహుళ్యానికి అందించడం ప్రశంసనీయం. ఇలాంటి పుస్తకాలు తెలుగు భాష మీద ఆసక్తి, అభ్యుదయ దృక్పథం, విజ్ఞానావగాహన, సామాజిక చైతన్యం వంటి లాభాలను కలిగిస్తాయి. ఆదర్శ సమాజాన్ని నిర్మించే గురుతర బాధ్యతను చీకటి దివాకర్ వహించడమే కాకుండా, ఈ పద్ధతి మరికొందరికి స్ఫూర్తిదాయకమని నిర్ద్వంద్వంగా నిర్ధారించవచ్చు. ఈ 'పరిణయ పరిమళం' కొరకు 94411 76882ను సంప్రదించండి.

– గార రంగనాథం
98857 58123

పుట్టపర్తిలో బైక్‌ర్యాలీని ప్రారంభిస్తున్న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి. ఓబులు

ఉత్సాహంగా బైక్ ర్యాలీ

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

ఈ నెల 31 నుండి జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో జరిగే 18వ ఆల్ ఇండియా మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం శ్రీసత్యసాయి జిల్లా కేంద్రంలోని పుట్టపర్తిలో బైక్ ర్యాలీ నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని గణేష్ సర్కిల్ నుండి మున్సిపల్ కార్యాలయం వరకు బైక్ ర్యాలీగా వెళ్లారు. ఈ సందర్భంగా ని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి ఓబులు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జిఎల్ నరసింహులు మాట్లాడారు. కార్మికుల హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయ విమర్శించారు. అఖిలభారత మహాసభలో కార్మికుల సమస్యలను తెలుసుకొని, కార్మిక వర్గం కోసం భవిష్యత్తులో మరిన్ని పోరాటాలు చేయడానికి రూపకల్పన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు జెడ్‌పి శ్రీనివాసులు, కోశాధికారి లక్ష్మినారాయణ, మండల కన్వీనర్ పైపల్లి గంగాధర్, నాయకులు అంకె ముత్యాలు, నాగరాజు, గణేష్, మధు, పెదబల్లి బాబా, తదితరులు పాల్గొన్నారు.

విశాఖలో రెడ్ షర్టు వలంటీర్ల కవాతు

ప్రజాశక్తి- విలేకర్ల యంత్రాంగం

విశాఖలో జరగనున్న సిఐటియు అఖిల భారత మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ విశాఖపట్నం జిల్లా పాత గాజువాకలో ఆదివారం రెడ్ షర్ట్ వలంటీర్లు కవాతు నిర్వహించారు. సిఐటియు సీనియర్ నాయకులు ఎన్.రామారావు జెండా ఊపి ప్రారంభించారు. పాత గాజువాక జంక్షన్ నుండి కొత్తగాజువాక వరకు తిరిగి పాత గాజువాక వరకు రెడ్ షర్టులు, టోపీ ధరించి, సిఐటియు జెండా పట్టుకుని కవాతు నిర్వహించారు. మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్లు రద్దు చేయాలని, కార్మికుల హక్కులు కాపాడాలని, మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ రద్దు చేయాలని, డౌన్ డౌన్ క్యాపిటలిజం, అప్ అప్ సోషలిజం అనే నినాదాలతో కవాతు సాగింది. అనంతరం పాత గాజువాక జంక్షన్లో జరిగిన కార్యక్రమంలో స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శి జె.అయోధ్యరామ్ మాట్లాడారు.

పాతగాజువాక జంక్షన్‌లో కవాతు చేస్తున్న రెడ్‌షర్ట్ వలంటీర్లు

అనకాపల్లి జిల్లా మునగపాకలో నిర్వహిస్తున్న ప్రచారం

సిఐటియు మల్కాపురం జోన్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం మల్కాపురం నుండి శ్రీహరిపురం మీదుగా కోరమండల్ గేట్ వరకు రెడ్ షర్ట్ వలంటీర్లు కవాతు నిర్వహించారు. దీనిని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న జెండా ఊపి ప్రారంభించారు. భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యాన కొమ్మాది సాయిరాం కాలనీ కూడలి వద్ద సిఐటియు జెండాను సంఘం అధ్యక్షులు కావాల లక్ష్మణ ఆవిష్కరించారు. అనకాపల్లి జిల్లా పరవాడలో మండల పరిషత్ కార్యాలయం నుంచి విద్యుత్ సబ్‌స్టేషన్ వరకు సిఐటియు ఆధ్వర్యాన ప్రచార ర్యాలీ నిర్వహించారు.

మహిళల కోలాట ప్రదర్శనలు..

శ్రామిక ఉత్సవ్' 'అదుర్స్'

ప్రజాశక్తి - తోటపల్లి గూడూరు (నెల్లూరు జిల్లా)

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా తోటపల్లిగూడూరు మండలం నరుకూరులో నిర్వహించిన శ్రామిక ఉత్సవ్' ఆద్యంతం ప్రేక్షకుల నోట 'ఆదుర్స్' అనిపించింది. నరుకూరు సెంటర్‌లో ప్రారంభమైన ర్యాలీ పేడూరు, కృష్ణారెడ్డి పాలెం, ఇస్కపాలెం, తోటపల్లి గూడూరు వరకు సాగింది. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు 'టిపి గూడూరు శ్రామిక ఉత్సవ్' పేరుతో వివిధ కళా రూపాలను ప్రదర్శించారు. అందులో భాగంగా మహిళలు కోలాటం, పిల్లలు కర్రసాము ప్రదర్శించారు. నరుకూరు సెంటర్ నుంచి మొదలైన మహిళలు, కార్మికుల కోలాటం పేడూరు, కృష్ణారెడ్డి పాలెం, ఇసుక పాలెం వరకు ఉత్సాహభరితంగా సాగింది.

కదిలిస్తున్న ప్రజానాట్యమండలి కళాకారులు

కడప : కడప నగరంలోని యుటిఎఫ్ భవనంలో ప్రజానాట్యమండలి కళాకారులు ప్రదర్శనలు నిర్వహించారు. తమ కళా ప్రదర్శనలో సిఐటియు అఖిల భారత మహాసభ ప్రాధాన్యత, విజయవంతం చేయాల్సిన సహాయ, సహకారాలపై నాట్య రూపంలో వివరించారు.

మదనపల్లిలో స్కూటర్ ర్యాలీ

సిఐటియు అన్నమయ్య జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మదనపల్లి పట్టణంలో స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని సిఐటియు జిల్లా కోశాధికారి టి.హరీంద్రనాథ్ శర్మ జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా ప్రభుత్వాస్పత్రి నుంచి బెంగళూరు బస్టాండ్, అవెన్యూ రోడ్డు, సుందరయ్య సర్కిల్, సిటిఎం రోడ్డు మీదుగా అంబేద్కర్ సర్కిల్ వరకు సాగింది. ర్యాలీలో లేబర్స్ కోడ్స్ రద్దు చేయాలని, ప్రయివేటీకరణ వద్దు, సిఐటియు జాతీయ మహాసభలను జయప్రదం చేయాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సిఐటియు, అంగన్‌వాడీ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

పసి ప్రాణం... అంతుచిక్కని రోగం

- దాతల సాయం కోసం ఎదురుచూపులు

ప్రజాశక్తి- బూర్జ (శ్రీకాకుళం జిల్లా)

ముద్దు ముద్దు మాటలతో, చిలిపి నవ్వులతో, కేరింతలతో ఆ తల్లి కొంగు పట్టుకుని తిరిగే కుమారుడిపై విధి కన్నుకొట్టింది. అంతుచిక్కని వ్యాధితో మంచానికే పరిమితం చేసింది. అల్లారు ముద్దుగా పెంచుకున్న కొడుకు ఉలుకుపలుకు లేకుండా మంచాన పడి వుండడంతో ఆ తల్లి మనసు తల్లడిల్లి పోయింది. కొడుకు ఒక్కసారైనా అమ్మ అని పిలవకపోతాడా అని గంపెడు ఆశతో ఎదురు చూస్తుంది.

బూర్జ మండలం పాలవలస పంచాయతీ పరిధిలోని మర్రిపాడు గ్రామానికి చెందిన జంపా త్రినాథరావు, గాయత్రి దంపతుల కుమారుడు చైతన్య అరుదైన వ్యాధితో బాధ పడుతున్నాడు. నవమాసాలు మోసి కని పెంచిన కొడుకు వేలాది మందిలో ఒకరికి వచ్చే అరుదైన వ్యాధితో ఉలుకుపలుకు లేకుండా మంచాన పడి వుండడంతో పుట్టెడు దు:ఖాన్ని కడుపులో దాచుకుని తమ కొడుకును కంటికి రెప్పలా కాపాడు కుంటున్నారు. ఆదేవుని శాపమో, విధికి కన్ను కొట్టిందో ఏమోగాని మాయదారి రోగంతో పసి ప్రాణం విలవిలాడుతుంది. ఐదేళ్ల వయసులో వచ్చిన జ్వరం తగ్గక పోవడంతో శ్రీకాకుళం ప్రైవేట్ ఆస్పత్రిలో పరీక్షలు నిర్వహించగా బ్రెయిన్ వైరస్ (ఎస్ఎస్‌పిఇ) అరుదైన వ్యాధి వచ్చిందని వైద్యులు చెప్పడంతో తల్లిదండ్రులు ఒక్కసారిగా బోరున విలపించారు. తమ కుమారుని ఆరోగ్య వంతుడిగా చేసుకు నేందుకు అన్ని ప్రయత్నాలు చేశారు.

అప్పులతో వైద్యం

అల్లారుముద్దుగా పెంచుకున్న కుమారుడికి వైద్యం చేయించేందుకు ఆ తల్లిదండ్రుల ఆరాటం ఇంత అంతా కాదు. ఈ వ్యాధికి ఆరోగ్యశ్రీ వర్తించకపోవడంతో ఉన్న ఇంటిని తాకట్టు పెట్టి వైద్యం చేయిస్తున్నారు. అప్పటినుంచి చైతన్య నడవలేడు, కూర్చోలేడు, తినలేడు, మాట్లాడలేడని, నొప్పిగా ఉంటే గుండెలు కొట్టుకుంటాడని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ కుమారుని పరిస్థితిని చూసి తట్టుకోలేక పోతున్నారు. ఇప్పటికే విశాఖపట్నం, హైదరాబాద్, విజయవాడ వంటి పట్టణాల్లో చైతన్యకు వైద్యం చేయించారు. ఇదిలా ఉంటే ఈ వ్యాధి పూర్తిగా నయం అయ్యేందుకు చాలా సమయం పడుతుందని, ఖరీదైన వైద్యం అందించాల్సి ఉంటుందని వైద్యులు చెప్పటంతో కొంతమంది వైద్యుల సలహాలతో మహారాష్ట్రలోని పూణేలో సెంట్ ఫర్ లైఫ్ సైన్సెస్ హోమియోథెరఫీ డాక్టర్ పవ్వల్ గువ్వంత్ అర్జునులు వద్ద చికిత్స పొందు తున్నాడు. అయితే అక్కడికి ప్రతి మూడు నెలలకు ఒకసారి వైద్యం కోసం వెళ్లి వచ్చేం దుకు రూ.50 వేలు వరకు ఖర్చు అవుతుందని తల్లిదండ్రులు వాపోతున్నారు.

అందని ప్రభుత్వ సాయం

గత మూడు సంవత్సరాలుగా తమ కుమారుడు మంచానికి పరిమితం అయ్యాడు. అటు వైసిపి ప్రభుత్వంలో, ఇటు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కూడా నాయకుల చుట్టూ, అధికారుల చుట్టూ కుమారుడికి పెన్షన్ మంజూరు చేయాలని, సిఎం సహాయనిధి నుంచి వైద్యానికి నిధులు సమకూర్చాలని ఎన్నోమార్లు ఫిర్యాదు చేయడం జరిగిందని, అయితే ఒకరు కూడా కరుణించలేదని వాపోయారు. ఇది తమ దురదృష్టమని కన్నీరుమున్నీరుగా విలపించారు. ఇదే విషయంపై ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ పార్టీ కార్యాలయానికి రెండురోజుల క్రితం బాబుని తీసుకుని వెళ్లామని, అయితే పింఛను మంజూరుకు హామీ ఇచ్చారని తల్లిదండ్రులు తెలిపారు.

దాతలసాయం కోసం ఎదురుచూపు

కూలి చేసుకొని పొట్ట నింపుకునే తమ బతుకులకు విధి వెక్కిరించిందని తల్లిదండ్రులు వాపోయారు. కూలి చేస్తేనే కడుపునిండేదని అయితే తమ కుమారుడిని వైద్యం అందించేందుకు అన్ని రకాలుగా అప్పులు చేశామని, మనసున్న మారాజులు దాతలు కరుణించి వైద్యం కోసం సాయం చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. దాతలు ముందుకు వచ్చి జంప గాయత్రి, 9502254379 నంబర్‌కు ఫోన్ పే గాని, యూనియన్ బ్యాంకు సంబంధించిన అకౌంట్ నెంబర్ 0439101002170 23, ఐఎఫ్‌సి కోడ్ ఖదీక్ష్మీచీ 0804398 దాతలు స్పందించి వైద్యానికి సహక రించాలని గ్రామస్తులు, పలువురు స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలు, తల్లి దండ్రులు కోరుతున్నారు.

హిందుజా లీలాండ్ ఫైనాన్స్ లిమిటెడ్

వెబ్‌సైట్: www.hindujaleylandifinance.com, సిఐఎన్: U65993MH2008PLC384221
కార్పొరేట్ ఆఫీసు: 27ఎ, డెవెలప్డ్ ఇండస్ట్రీయల్ ఎస్టేట్, గ్యూండీ, చెన్నై-600032.
రిజిస్టర్డు ఆఫీసు: ప్లాట్ నం.సి-21, టవర్ సి(1-3 అంతస్తులు), జి-బ్లాక్, బికెసి, బంద్ర (ఈస్ట్), ముంబయి-400051.
బ్రాంచి ఆఫీసు: డోర్ నం.54-20-10/1ఎ, ప్లాట్ నం.43, ఎస్‌బిఐ బ్యాంక్ ఎదురుగా, గురునానక్ కాలనీ, మెయిన్ రోడ్, విజయవాడ-520008.

రూల్ 8(5) & 9(1) క్రింద సెక్యూర్డ్ అసెట్ యొక్క ప్రత్యామ్నాయ అమ్మకం కొరకు టెండరు మరియు వేలం బహిరంగ ప్రకటన.

టు,
1. **మెసర్స్ ప్రకృతి మోటర్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రతినిధియైన దీని మేనేజింగ్ డైరెక్టర్: శ్రీ కొల్లిపోతి వి. రాయుడు,** నం.40-25-19 బిటి, అన్నపూర్ణ టవర్స్, పటమట లంక, ఫ్లాట్ నం.401, విజయవాడ, ఆం.ప్ర-520010.
2. **శ్రీ కొల్లిపోతి వి. రాయుడు, తండ్రి రామారావు,** నం.40-25-19 బిటి, అన్నపూర్ణ టవర్స్, పటమట లంక, ఫ్లాట్ నం.401, విజయవాడ, ఆం.ప్ర-520010. **మరియు:** నం.2-78బి, ఎంఎల్‌ఎ వీధి, వెలగలేరు, కృష్ణా, ఆం.ప్ర-521229.
3. **శ్రీమతి రమ్య కొల్లిపోతి వి. రాయుడు, భర్త కొల్లిపోతి వి. రాయుడు,** నం.40-25-19 బిటి, అన్నపూర్ణ టవర్స్, పటమట లంక, ఫ్లాట్ నం.401, విజయవాడ, ఆం.ప్ర-520010. **మరియు:** నం.2-78బి, ఎంఎల్‌ఎ వీధి, వెలగలేరు, కృష్ణా, ఆం.ప్ర-521229.

డియర్ సర్స్/మేడం,

విషయం: సెక్యూరిటైజేషన్ యాక్ట్ క్రింద మాచేత స్వాధీనంచేసుకున్న ఆస్తి వేలం అమ్మకం యొక్క ప్రకటన.
సర్ఫసీ 2002 క్రింద సెక్షన్ 13(2) తేది: 26.08.2023 క్రింద డిమాండ్ నోటీసు జారీ.
సర్ఫసీ 2002 క్రింద సెక్షన్ 13(4) తేది: 12.12.2024 క్రింద స్వాధీనతా ప్రకటన జారీ.
సెక్యూరిటైజేషన్ యాక్ట్ తేది: 20.09.2025 క్రింద మాచేత స్వాధీనంచేసుకున్న ఆస్తి వేలం అమ్మకం యొక్క 1వ ప్రకటన.
రెఫరెన్స్: కాంట్రాక్టు నం. **ఎటివిజెవిఐ00926.**

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8 అనుసరించి మరియు ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, మెసర్స్ హిందుజా లీలాండ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, దిగువ పేర్కొన్న షెడ్యూలు ఆస్తిని స్వాధీనంచేసుకొని, సెక్యూరిటైజేషన్ యాక్ట్, 2002 యొక్క నియమాల ప్రకారం మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ప్రకారం, సీల్డు టెండర్లు/ ఆర్‌పిఎడి చేత బిడ్ / హ్యాండ్ డెలివరీను ఆహ్వానించుట ద్వారా ఆస్తి అమ్మకానికి తేబడుతుంది.

రుణగ్రహీత/ సహ-రుణగ్రహీతలు/ హామీదారులు / తాకట్టుదారులు దీనిని **30 రోజుల** ప్రకటన గా భావించగలరు. **02.02.2026న సా॥ 4:00గం.లకు ముందు** దిగువ చూపినట్లు పూర్తిగా సెక్యూర్డ్ డెట్స్ యొక్క బకాయిలను తిరిగి చెల్లించుటకు మరియు స్థిరాస్తిని విడిపించుకొనుటకు ఇందుమూలంగా మీకు ఇదే చివరి అవకాశం ఇవ్వబడుచున్నది. విఫలం చెందిన ఏదైతే, ఆస్తులను దిగువ పేర్కొన్న నియమాలు & షరతుల ప్రకారం విక్రయించబడుతాయి. వేలం నిమిత్తం స్తోమతగల బిడ్డరుదారులను కనుగొనుటలో మీరు మాకు సహాయపడవలసిందిగా మేము కోరుతున్నాము. ఒకవేళ మీరు ఏవేని కాంట్రాక్టులు లేదా పాల్గొనుటలో ఆసక్తిగల పార్టీలు కలిగియున్న, వేలం అమ్మకం కు సంబంధించి వారిని ప్రోత్సహించి మరియు రిజిస్టరు చేసుకోవలసిందిగా మరియు పాల్గొనవలసిందిగా దయచేసి వారికి తెలియజేయగలరు. సెక్యూర్డ్ అసెట్స్ యొక్క అట్టి వేలం అమ్మకం ప్రక్రియల ద్వారా సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క పూర్తి బకాయిలకు సరిపోని విషయంలో, అప్పుడు సెక్యూర్డ్ క్రెడిటర్‌కు అట్టి తక్కువ పడిన మొత్తాలను మీరందరు ఉమ్మడిగా లేదా విడివిడిగా చెల్లిచవలసి ఉంటుందని దయచేసి గమనించగలరు. సెక్యూర్డ్ అసెట్స్ యొక్క అమ్మకం ప్రక్రియల ద్వారా సర్దుబాటు తరువాత హిందుజా లీలాండ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు మీచేత చెల్లించబడిన రుణ మొతాలకు ఏవేని తక్కువపడిన తదుపరి మొత్తాలను మీ నుండి రాబట్టుట జరుగుతుంది. సదరు చట్టం లేదా ఏదేని ఇతర చట్టం క్రింద కంపెనీకి అందుబాటులోగల ఏవేని ఇతర అధికారాలకు పక్షపాతం లేకుండా ఈ వేలం అమ్మకం ప్రకటన జారీచేయనైనది.

సెక్యూర్డ్ డెట్	**రూ.8,14,00,601.11 పైలు** (రూపాయలు ఎనిమిది కోట్ల పద్నాలుగు లక్షల ఆరు వందల ఒకటి మరియు పదకొండు పైసలు మాత్రమే) + చెల్లించు తేదీ వరకు తదుపరి వడ్డీ + స్టాటటరీ వ్యయాలు + లీగల్ వ్యయాలు + ఇన్సిడెంటల్ చార్జీలు.
ఆస్తి కొరకు నిర్ణయించిన రిజర్వు ధర	**రూ. 1,40,00,000/-** (రూపాయలు ఒక కోటి నలభై లక్షలు మాత్రమే)
ధరావత్తు	టెండరు మొత్తాలలో 10%
టైటిల్ వెరిఫికేషన్/ టెండరు తెరుచు ప్రదేశం	మెసర్స్ హిందుజా లీలాండ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నం.54-20-10/1ఎ, ప్లాట్ నం.43, ఎస్‌బిఐ బ్యాంక్ ఎదురుగా, గురునానక్ కాలనీ, మెయిన్ రోడ్, విజయవాడ-520008.
ఆస్తి పరిశీలన తేది& సమయం (ఎఫ్)	02-02-2026 at 4:00 PM
టెండరు తెరుచు తేది& సమయం	04.02.2026 at 5:00 PM

ఆస్తి వివరణ

కృష్ణా జిల్లా యొక్క ఎస్.ఆర్.ఓ పటమట పరిధుల్లో మరియు విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధుల్లో పటమట, ఆశ్రమం రోడ్ అసెస్మెంట్ నం., మున్సిపల్ వార్డు నం.28/3, ఆర్.ఎస్.నం.71/1 లో అన్ని ఇతర ఉమ్మడి ఈజిమెంటరీ హక్కులు మరియు ట్యాప్ కనెక్షన్, మెట్లు మొ॥గు సదుపాయాలుతోపాటు ఐదవ అంతస్తులో సింగిల్ రూమ్ తో 300చ.అ.లు ప్లింత్ ఏరియా మరియు 4వ అంతస్తులో 3100.0చ.అ.ల ప్లింత్ ఏరియాతో ఏదైతే డ్యూప్లెక్స్ ఫ్లాట్ నం.టి-1 లో "అన్నపూర్ణ టవర్స్" పేరు& స్టైల్ క్రింద నిర్మించిన ఏదైతే అపార్టుమెంట్స్‌లో పూర్తి విస్తీర్ణం 1700చ.అ.లు లేదా 1421.42చ.మీ.లలో నిర్మించిన విడదీయలేని 141.66చ.గ.లు లేదా 118.45చ.మీ.ల విస్తీర్ణంగా స్థిరాస్తి యొక్క మొత్తం భాగం. మరియు **సరిహద్దులు: షెడ్యూలు: "ఎ" షెడ్యూలు (పూర్తి ల్యాండ్ సరిహద్దులు):** తూర్పు: కె. నాగేశ్వర రావు & ఇతరుల ఆస్తులు, దక్షిణం: రోడ్డు, పడమర: 33.0"అ.ల వెడల్పు రోడ్డు, ఉత్తరం: కల్వర్ల వాణి కుమారి & ఇతరుల ఆస్తులు. **షెడ్యూలు: "బి" షెడ్యూలు (ఫ్లాట్ సరిహద్దులు):** తూర్పు: ఒపెన్ టు స్కై, దక్షిణం: ఒపెన్ టు స్కై, పడమర: ఒపెన్ టు స్కై, ఉత్తరం: ఈ ఫ్లాట్ వెనుక ఒపెన్ స్పేస్ & ఫ్లాట్ నం.టి-2.

వేలం యొక్క నియమాలు& షరతులు

1. తాకట్టుదారులు/ నోటీసు పొందిన వారు **02.02.2026న సా॥ 4:00గం.లకు ముందే** తదుపరి వడ్డీ& చార్జీలతో పూర్తి బకాయిని చెల్లించుటకు చివరి అవకాశం ఇవ్వబడుచున్నది., విఫలం చెందిన ఏదైతే, సెక్యూర్డ్ అసెట్‌ను షెడ్యూలు ప్రకారం విక్రయించబడుతుంది.
2. ఆస్తిని **"ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలాగే ఉంటుంది ప్రాతిపదికన"** షరతుపై విక్రయించబడుతుంది. ఆసక్తిగల పార్టీల వారు, **మెసర్స్ హిందుజా లీలాండ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరున, విజయవాడ వద్ద చెల్లుబడునట్లు ధరావత్తు (ఇఎండి) గా టెండరు మొత్తంలో 10% డి.డి. తోపాటు** కాంట్రాక్టు నం. **"ఎటివిజెవిఐ00926",** "ఆఫర్ ఫర్ యాక్షన్ సేల్ ఆఫ్ ప్రాపర్టీ అకౌంట్- మెసర్స్ ప్రాకృత్ మెటర్స్ ప్రైవేట్ లిమిటెడ్, కొల్లిపోతి వి. రాయుడు, శ్రీమతి రమ్య కొల్లిపోతి వి. రాయుడు"గా పెద్ద అక్షరాలలో సీల్డు కవరుపై వ్రాసి సదరు ఆస్తి కొనుగోలు కొరకు పోస్టు-ఆర్‌పిఎడి / హ్యాండ్ డెలివరీ ద్వారా "అధీకృత అధికారి (ఎ.ఓ)", మెసర్స్ హిందుజా లీలాండ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నం.54-20-10/1ఎ, ప్లాట్ నం.43, ఎస్‌బిఐ బ్యాంక్ ఎదురుగా, గురునానక్ కాలనీ, మెయిన్ రోడ్, విజయవాడ-520008 వారి చిరునామాకు వారి టెండర్లను పంపవచ్చును. **చెల్లించిన ధరావత్తు గెలుపొంనట్లైతే తిరిగి ఇచ్చివేయబడుతుంది.** టెండరు మాకు మెసర్స్ హిందుజా లీలాండ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నం.54-20-10/1ఎ, ప్లాట్ నం.43, ఎస్‌బిఐ బ్యాంక్ ఎదురుగా, గురునానక్ కాలనీ, మెయిన్ రోడ్, విజయవాడ-520008 వద్ద **03.02.2026 న సా॥ 5:00గం.ల్లోగా** చేరవలెను.
3. సీల్డు కొటేషన్లు పోస్టు ఆర్‌పిఎడి / హ్యాండ్ డెలివరీ ద్వారా **03.02.2026న సా॥5:00గం.ల** వరకు మాత్రమే స్వీకరించబడుతాయి మరియు వాటిని మెసర్స్ హిందుజా లీలాండ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నం.54-20-10/1ఎ, ప్లాట్ నం.43, ఎస్‌బిఐ బ్యాంక్ ఎదురుగా, గురునానక్ కాలనీ, మెయిన్ రోడ్, విజయవాడ-520008 (బ్రాంచి ఆఫీసు) వద్ద **04.02.2026న సా॥ 5:00గం.లకు** తెరువబడుతాయి.
4. ఆసక్తిగల బిడ్డరుదారులు వారి ఆఫర్ సమర్పించుటకు ముందే ఆస్తిని దర్శించుట ద్వారా ఆస్తులు/ విలువ/ టైటిల్/ విస్తీర్ణం మొ॥వాటి షరతుల పట్ల వారంత వారుగా సంతృప్తిచెందవలెను. అమ్మకం క్రింది ఆస్తికి సంబంధించి ఏదేని విషయం లేదా ప్రభుత్వ బకాయిలు లేదా ఆస్తి పన్ను, రుణభారాలు, లైన్, ఏదేని చార్జ్ కొరకు , ఇందులోని సమాచారంలో లోపాలకు ఎ.ఓ. ద్వారా సమీకరించి ఆస్తి పట్ల ఇచ్చు వివరాలన్నింటి పట్ల ఎ.ఓ బాధ్యులు కారు.
5. ఆసక్తిగల బిడ్డరుదారులు ఆస్తి పరిశీలన కొరకు టెండరు స్వీకరణ చివరి తేదీకి ముందు మరియు ఏదేని పనిదినమున కార్యాలయ పనివేళల్లో అధీకృత అధికారి **శ్రీ సురేశ్ కావడి ని, అతని మొబైల్ నం. 6304504790** పై సంప్రదించవచ్చును.
6. టెండరుదారులు/ ఆఫీర్‌దారులు/ బిడ్డరుదారులు/ కొనుగోలుదారులు హిందుజా లీలాండ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి తో మాత్రమే లావాదేవీలు జరుపగలరు మరియు ఏదేని ఇతర ఏజెంట్ల తో లావాదేవీలు జరుపరాదు.
7. స్థిరాస్తి రిజర్వు ధరకు తక్కువకు విక్రయించబడదు. రిజర్వు ధరకు తక్కువకు అందిన టెండర్లు/ బిడ్స్ తిరస్కరణకు గురౌతాయి.
8. కొటేషన్ల కవర్లు తెరిచిన తరువాత గరిష్ట బిడ్డరుదారుగా ప్రకటించుట అనునది, హిందుజా లీలాండ్ ఫైనాన్స్ యొక్క తుది ఆమోదం ప్రాతిపదికన విక్రయించబడును.
9. అధీకృత అధికారి అనువారు **బిడ్డర్ల మధ్య ఇంటర్-సె-బిడ్డింగ్ / తదుపరి నెగోషియేషన్స్** నిర్వహించుటకు అధికారాలు కలిగియుంటారు. గరిష్ట బిడ్డర్ల మధ్య ఇంటర్-సె-బిడ్డింగ్ / నెగోషియేషన్స్ తరువాత గెలుపొందిన బిడ్డరుదారుగా ప్రకటించబడుతుంది. బిడ్డరుదారులు వారి తదుపరి ఆఫర్లను **రూ.1,00,000/- (రూపాయలు ఒక లక్ష మాత్రమే)** ల గుణాంకాలతో మెరుగుపరుచుకోవచ్చును.
10. వారు గెలుపొందిన బిడ్డరుదారుగా వారికి తెలియజేసిన తరువాత 15 రోజుల్లోగా అమ్మంక ఆమోదం యొక్క మిగతా మొత్తాలను చెల్లించుటలో విఫలంచెందినచో, అధీకృత అధికారి ఏదేని తదుపరి నోటీసు ఇవ్వకుండానే వారిచేత డిపాజిట్‌చేసిన వారి ధరావత్తును జప్తుచేస్తారు.
11. గెలుపొందిన బిడ్డరుదారులు చట్ట ప్రకారం వర్తించు స్టాంపు డ్యూటీ/ రిజిస్ట్రేషన్ ఫీజులు వంటి కన్వేయెన్స్ కొరకు చెల్లించు చార్జీలు / ఫీజులను భరించవలసి ఉంటుంది.
12. అధీకృత అధికారి, ఏ కారణాలు చూపకనే మరియు/లేదా ఏదేని ముందస్తు ప్రకటన ఇవ్వకుండానే అమ్మకం యొక్క ఏవేని నియమాలు & షరతులను ఆధునీకరించు మరియు అమ్మకం/ వేలంను నిలిపివేయు/ వాయిదా వేయు/ రద్దుచేయు లేదా ఏదేని బిడ్‌ను ఆమోదించు లేదా తిరస్కరించుటకు ఖచ్చితమైన హక్కు కలిగియుంటారు.
13. గెలుపొందిన బిడ్డరుదారు/ కొనుగోలుదారు ఆదాయపన్ను 1961 యొక్క సెక్షన్ 194 (1-ఎ) ప్రకారం అమ్మకపు ప్రక్రియ పై 1% టిడిఎస్ తగ్గించబడి & దానిని ఫారం 26క్యూబి లో చాలాను సమర్పించుట ద్వారా డిపాజిట్‌చేయవలెను మరియు టిడిఎస్ సర్టిఫికేట్ ఒరిజినల్ రసీదును హిందుజా లీలాండ్ ఫైనాన్స్ లిమిటెడ్ (రూ.50.00 లక్షలు మరియు పైబడిన ఆస్తి)కు సమరించవలసి ఉంటుంది.
14. అమ్మకంకు ఆఫర్‌చేసిన స్థిర సెక్యూర్డ్ అసెట్స్ అమ్మకంకు సంబంధించిన ఏవేని వివాదాలు/ విభేదాలను చెన్నై వద్దగల కోర్టులు/ ట్రిబ్యునల్స్ వద్ద మాత్రమే పరిష్కరించబడుతాయి.
15. ఇందు పై వినియోగించిన పదాలు మరియు వ్యక్తీకరణలలో ఏవేని అర్థంలో ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు దాని క్రింద రూపొందించిన రూల్స్ ఆధారంగా అసైన్‌చేయబడతుంది.

తేది: 29.12.2025
ప్రదేశం: విజయవాడ

హిందుజా లీలాండ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున
అధీకృత అధికారి.

ఇ-వేలం విక్రయ నోటీసు

ఈడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
సిఐఎన్: U67100MH2007PLC174759
రీటైల్ సెంట్రల్ మరియు నమోదిత కార్యాలయం: ఈడెల్‌వీస్ హౌజ్, ఒయఫ్‌యఫ్ సి.ఎస్.టి రోడ్ , కలిన, ముంబాయి 400098

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్") యొక్క రూల్ 8(6)కి సంబంధించిన నిబంధనతో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002, (ఇకమీదట " SARFAESI చట్టం" గా సూచించబడుతుంది) క్రింద సెక్యూర్డ్ అసెట్స్ స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయ నోటీసు.

మెస్సర్స్ పూనావాలా ఫిన్‌కార్ప్ లిమిటెడ్ (గతంలో మాగ్మా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ అని పిలువబడేది) యొక్క ఆర్థిక సౌకర్యాలు, అందించిన కాలమ్‌లో స్పష్టంగా పేర్కొన్న విధంగా, **ఇఆర్‌సి-ట్రస్ట్-ఎస్‌సి-425** యొక్క ట్రస్టీ హోదాలో పనిచేస్తున్న **ఈడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్‌కు** అప్పగించబడ్డాయి. పైన పేర్కొన్న అప్పగింతకు అనుగుణంగా, ఇఎఆర్‌సికి అప్పగించిన వారి స్థానంలోకి వచ్చి, సెక్యూర్డ్ క్రెడిటార్‌గా తన హక్కులను వినియోగించుకుంటుంది. ఆ ఇఎఆర్‌సి, సెక్యూర్డ్ క్రెడిటార్ హోదాలో, అది సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13(4) మరియు దాని క్రింద ఉన్న నిబంధనల ప్రకారం, క్రింద పేర్కొన్న స్థిరాస్తి హామీ ఆస్తులను స్వాధీనం చేసుకుంది. **30 రోజుల** నోటీసు దీని ద్వారా సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత మరియు హామీదారు(లు)కి ఇవ్వబడింది, క్రింద వివరించిన స్థిరమైన సెక్యూర్డ్ అసెట్స్, సెక్యూర్డ్ క్రెడిటార్‌కి అనుకూలంగా తనఖా పెట్టబడ్డాయి, దాని భౌతిక స్వాధీనాన్ని సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి (ఎఓ) తీసుకున్నారు. **"ఎక్కడ ఉందో అక్కడే" "ఉన్నది ఉన్నట్లే" మరియు "ఏదైనా ఉంది" ఆధారంగా** రుణగ్రహీత మరియు హామీదారు నుండి ఇఎఆర్‌సి ద్వారా స్వీకరించబడిన ఏదైనా డబ్బు కోసం తీసివేయబడిన తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు /ఖర్చులతో పాటు ఇఎఆర్‌సి కారణంగా దిగువ పేర్కొన్న మొత్తాలను తిరిగి పొందడం కోసం. ప్రతి ఆస్తికి రిజర్వ్ ధర మరియు ధరావత్తు క్రింద పేర్కొనబడ్డాయి.

వేలానికి ఉంచిన సెక్యూర్డ్ అసెట్స్ వివరాలు:

క్ర సం.	లోన్ ఎకౌంట్ నెం. రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారుల పేర్లు	ట్రస్ట్ పేరు	26.12.2025 నాటికి పూర్తి బకాయి మొత్తం	రిజర్వ్ ధర (ఐఎన్‌ఆర్ లో)	ధరావత్తు (ఇఎమ్‌డి)రూ.లో	వేలం యొక్క తేది మరియు సమయం	స్వాధీనతా విధానం
1.	HL/0219/H/14/100055 1.శ్రీ. షేక్ మహమ్మద్ సుల్తాన్ ("రుణగ్రహీత") 2. శ్రీమతి. షేక్ ఫాతిమా ("సహ-రుణగ్రహీత")	ఇఎఆర్‌సి ట్రస్ట్ ఎస్‌సి 425	Rs. 19,93,142.81	Rs. 16,00,000	Rs. 1,60,000	03-02-2026 at 12:30 PM	భౌతికం

ఆస్తి వివరణ : అంశం-1 గుంటూరు జిల్లా, గుంటూరు ఉపజిల్లా, గుంటూరు నగరపాలక సంస్థ పరిధి, గుంటూరు నగరం, లాంచెస్టర్ రోడ్డు, కమ్మ బజార్, 7వ లైన్, మునిసిపల్ పాత వార్డు నెం.9, కొత్త వార్డు నెం.21, బ్లాక్ నెం.10, టి.ఎస్.నం.767, కవర్ చేయబిన పరిధి ఎ.లు. 1.4195 చ.అ.లు. మరియు అందులో మున్సిపల్ మూల్యాంకనం నం.25565/డిఎన్/1, డో.నం.18-39-47 కవర్ చేయబడిన ఆర్‌సిసి రూఫ్ డాబా పరిధి మరియు అసలైన షీట్ షెడ్ ఇంటి ఉన్న హద్దులు : తూర్పు : షేక్ మస్తాన్ సాహెబ్ ఆస్తి 18.0 అ.లు., దక్షిణం : షేక్ మస్తాన్ సాహెబ్ ఆస్తి 37.6 అ.లు., పడమర : మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు 18.0 అ.లు., ఉత్తరం: షేక్ మదార్ సాహెబ్ ఆస్తి 37.6 అ.లు. ఈ సరిహద్దుల కవర్ చేయబడిన పరిధి 75 చగ.లు. లేదా 62.71 చ.మీ.లు. ఆర్‌సిసి రూఫ్ డాబా మరియు అసలైన షీట్ షెడ్ ఇంటి బేరింగ్ డో.నం.18-39-47 తో ఇప్పటికే ఉన్న అన్నీ నిర్మాణాలు మరియు ఎస్.ఆర్.ఓ. గుంటూరు యొక్క సేల్ డీడ్ వైడ్ డాక్యుమెంట్ నంబరు 5375/2011 లో మరింత ప్రత్యేకంగా పేర్కొనబడింది.

వేలం ప్రక్రియకు సంబంధించిన ముఖ్యమైన సమాచారం:

1	అన్ని డిమాండ్ డ్రాఫ్టులు (డిడి) పైన పేర్కొన్న విధంగా ట్రస్ట్ పేరుకు అనుకూలంగా డ్రా చేయబడతాయి మరియు ముంబైలో చెల్లించబడతాయి.	
2	ఇఎమ్‌డి ద్వారా చేసిన ఆర్‌టిజిఎస్ చెల్లింపులు: ఖాతా పేరు నం. **ఈడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్** – ఇఎమ్‌డి ఖాతా" **ఖాతా సంఖ్య:** 000405158602 **బ్యాంక్ పేరు** –ఐసిఐసిఐ బ్యాంకు **ఐఎఫ్ఎస్‌సి కోడ్:** IFSC ICIC0000004	
3	ఇఎమ్‌డి సమర్పణ చివరి తేదీ	వేలం కి 1 రోజు ముందు స్వీకరించబడతాయి
4	బిడ్ల సమర్పణ కోసం స్థలం	1 వ అంతస్తు, ఈడెల్‌వీస్ హౌజ్, ఒయఫ్‌యఫ్ సి.ఎస్.టి రోడ్ , కలిన, ముంబాయి 400098
5	వేలం స్థలం (వేలం కోసం వెబ్‌సైట్)	ఇ-వేలం (https://auction.edelweissarc.in)
6	సంప్రదించవలసిన వివరాలు	టోల్ ఫ్రీ నం-18002666540 వెబ్‌సైట్ https://auction.edelweissarc.in
7	ఆస్తి తనిఖీ తేదీ మరియు సమయం	ముందస్తు నియామకం ప్రకారం

విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి ఇఎఆర్‌సి వెబ్‌సైటులో అందించిన లింక్‌ను అనగా https://auction.edelweissarc.in చూడండి.

ప్రదేశం : విజయవాడ
తేది : 29.12.2025

సం/- అధీకృత అధికారి
ఈడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్., తరపున

Edelweiss
Asset Reconstruction

చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ & ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

Chola
Enter a better life

కార్పొరేట్ ఆఫీసు చిరునామా: చోల క్రెస్ట్, సి 54 మరియు 55 సూపర్-బి-4 తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032
బ్రాంచ్ ఆఫీసు.డోరు నెం.59-14-2ఎ, 1వ అంతస్తు, శాంతి ప్లాజా, గాయత్రి నగర్, విజయవాడ- 520008.
సంప్రదించవలసినది : మిస్టర్ త్యాగరాజన్, మహమ్మద్ రహీస్ మొబ్. ఫోన్ నెం.8124000030/6374845616

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయ నోటీసు

సెక్యూరిటీ ఇంట్రెస్ట్(ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1) నిబంధనతో సహా చదవబడిన సెక్యూరిటైజేషన్ మరియు ఫైనాన్షియల్ ఆస్తుల రీకన్‌స్ట్రక్షన్ మరియు చోళమండల ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి ద్వారా సింబాలిక్ స్వాధీనానికి గురైన సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టబడిన క్రింది వివరించిన స్థిరాస్తుల గురించి ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత / సహ-రుణగ్రహీత / తనఖాదారు (లు) కు నోటీసు ఇవ్వబడింది. దీనిని ఇక్కడ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ అని సూచిస్తారు. సెక్యూర్డ్ ఆస్తులను "ఎక్కడ ఉన్నది ఉన్నట్లుగానే", "ఏది ఉన్నది అలాగే" మరియు "ఏది ఉందో అది అలాగే" ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా అమ్ముతారు. https://bankauctions.in/. వెబ్‌సైట్ ద్వారా మేము పబ్లిక్ ఇ-వేలం నిర్వహించబోతున్నామని సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైంది.

క్ర. సంఖ్య	రుణగ్రహీత, సహ-రుణగ్రహీత, తనఖాదారుల ఖాతా సంఖ్య మరియు పేరు	డిమాండ్ నోటీసు తేది యు/ ఎస్ 13(2) ప్రకారం తేదీ మరియు మొత్తం	ఆస్తి/ఆస్తుల వివరణలు	రిజర్వ్ ధర / ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ / బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం.
1	**Loan Account No. X0HEGUN00002182357** 1) అబ్దుల్ రెహమాన్ షేక్, 2) షేక్ జరీనా, 3) షేక్ సైదా, 4) షేక్ హఫీజా, డో.నెం.65-3-135, 1వ అంతస్తు, 3వ లైన్, ఆనందపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522001. 5) లిమ్రా టీ స్నాక్స్ మరియు ఫాస్ట్ ఫుడ్ సెంటర్, డో.నెం.5-37-164/బి, 4/13, బ్రాడిపేట, మెయిన్ రోడ్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002.	08-06-2021 & Rs. 32,24,124/- as on 08-06-2021	గుంటూరు జిల్లా, అమరావతి రిజిస్ట్రేషన్ జిల్లా, తుళ్లూరు ఉప జిల్లా, తుళ్లూరు మండలం, తుళ్లూరు గ్రామ పంచాయతీ ప్రాంతం, తుళ్లూరు గ్రామం, డో.నెం. 152, విస్తీర్ణం 0.05 సెంట్లు లేదా 242 చదరపు గజాలు, లేదా 202.33 చదరపు మీటర్ల ఇంటి స్థలం మరియు 680 చదరపు అడుగుల ప్లింత్ ఏరియాలో ఆర్‌సిసి రూఫ్ ఇల్లు, మరియు 400 చదరపు అడుగుల ప్లింత్ ఏరియాలో టిన్ రూఫ్డ్ ఇల్లు, డోర్ నెం. 8-117, **సరిహద్దులు: ఉత్తరం:** గంగారపు శేషయ్య ఆస్తి 72.0 అడుగులు. **దక్షిణం:** షేక్ పెద వాలే సాహెబ్ ఆస్తి 72.6 అడుగులు, **తూర్పు:** పంచాయతీ బజార్ 31.2 అడుగులు, **పశ్చిమం:** షేక్ హిమామ్ సాహెబ్ ఆస్తి 29.7 అడుగులు. పైన పేర్కొన్న దానిలో, 242 చదరపు అడుగుల విస్తీర్ణం. 202.33 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఇంటి స్థలం మరియు 680 చదరపు అడుగుల ప్లింత్ ఏరియాలో ఆర్‌సిసి రూఫ్ హౌస్, మరియు 400 చదరపు అడుగుల ప్లింత్ ఏరియాలో టిన్ రూఫ్డ్ హౌస్, డోర్ నెం.8-117 మాత్రమే కలిగి ఉంది. (ఈ ఆస్తి ఎస్.ఆర్.ఓ. తాడికొండ యొక్క డాక్యుమెంట్ నెం.806/1973 మరియు ఎస్.ఆర్.ఓ. తుళ్లూరు యొక్క డాక్యుమెంట్ నెం. 19/2017 కు అనుగుణంగా ఉంటుంది). (లాంఛనప్రాయ స్వాధీనం)	Rs.33,00,000/- / Rs.3,30,000/- / Rs.50,000/-
2	**Loan Account No. X0HEGUN00003122935 and HE02GUN00000001687** 1) ఎల్మా రాణి బొనిగల, 2) వీరయ్య బోనిగల, 3) దివ్య చీరలు, అందరూ ఇక్కడ ఉన్నారు. డోర్ నెం.15-3-9, 2వ లైన్, శాంతి నగర్, పొన్నూరు, పొన్నూరు, ఆంధ్రప్రదేశ్-522124.	22-03-2022 & Rs.62,94,812/- as on 22-03-2022	గుంటూరు జిల్లా, నిబ్రోలు మునిసిపాలిటీ, పొన్నూరు సబ్-రిజిస్ట్రీ, శాంతి నగర్ యొక్క డో.నెం.75/1లో, పన్ను రసీదు ప్రకారం, డో.నెం. 15-3-9, అసెట్ నెం.1025012119 కలిగిన, భూమి, మొదటి మరియు రెండవ అంతస్తు ఆర్.సి.సి భవనంతో సహా మొత్తం 269 చదరపు గజాల స్థలంలో పశ్చిమ వైపున 134-1/2 చదరపు గజాల (112-459 చదరపు మీటర్లు) స్థలం ఉంది. **తూర్పు:** నన్నపనేని శ్రీనివాసరావు ఆస్తి, **దక్షిణం:** మున్. రోడ్, **పశ్చిమం:** గోగినేని సతీష్ మరియు ఇతరుల ఆస్తి, **ఉత్తరం:** ఖమ్మున్నిసా మరియు ఇతరుల ఆస్తి. (భౌతిక స్వాధీనం)	Rs.57,30,000/- / Rs.5,73,000/- / Rs.1,00,000/-
3	**Loan Account No. X0HEGUN00002443504** నాగ రాజు సిఖాకొల్లి, 2) సుభాషిణి సిఖాకొల్లి, 3) భాగ్యలక్ష్మి ట్రేడర్స్, 4) మణికంఠ జనరల్ స్టోర్స్, అందరూ ఇక్కడ ఉన్నారు. డో.నెం.27-30, 2వ లేన్, సుబ్బయ్య తోట, చిలకలూరి పేట. ఆంధ్రప్రదేశ్-522616.	18-08-2021 & Rs.28,85,053/- as on 18-08-2021	57-77 చదరపు గజాలు లేదా 48-30 చదరపు మీటర్ల విస్తీర్ణంలో నివాస ఖాళీ స్థలం, 3 అంతస్తుల భవనంతో పాటు, డో.నెం.148/ఎ/ఎ, పాత డో.నెం.27-22, కొత్త డో.నెం.27-30, సుబ్బయ్య తోట, చిలకలూరిపేట మునిసిపాలిటీ, చిలకలూరిపేట మండలం, ఎస్‌ఆర్‌ఓ, చిలకలూరిపేట, గుంటూరు జిల్లా సరిహద్దులుగా ఉన్నాయి: **తూర్పు:** ఈ ఆస్తి మరియు షేక్ మీరా సాహెబ్ మధ్య ఉమ్మడి గోడ 8 అడుగులు, **దక్షిణం:** ఈ ఆస్తి మరియు బి. కోటేశ్వరరామ మధ్య ఉమ్మడి గోడ 65 అడుగులు, **పశ్చిమం:** మున్సిపల్ బజార్ 8 అడుగులు, **ఉత్తరం:** ఈ ఆస్తి మరియు ఎస్. మల్లేశ్వరరావు మధ్య ఉమ్మడి గోడ 65 అడుగులు. (భౌతిక స్వాధీనం)	Rs.30,00,000/- / Rs.3,00,000/- / Rs.50,000/-
4	**Loan Account No. HE01GUN00000059462** 1. పద్మావతి కల్లి, 2. వీరనాగ రెడ్డి కల్లి, 3. సాయి మినరల్ వాటర్ ప్లాంట్, డోర్ నెం.7-79-2, ఉప్పుమగులూరు గ్రామం, బాలికురవ మండలం, బాపట్ల, ప్రకాశం, ఆంధ్రప్రదేశ్-523301. 4. పద్మావతి కల్లి, 5.జోతిర్మయి డైరీ ఫామ్, నెం.4 మరియు 5 డోర్ నెం.7-12 వద్ద, రామాలయం దగ్గర, ఉప్పుమగ్గూరు గ్రామం, బల్లికురవ మండలం, బాపట్ల, ప్రకాశం, ఆంధ్రప్రదేశ్-523301. 6. పద్మావతి కల్లి, డోర్ నెం.28-312, ఎమ్‌వి స్ట్రీట్, రెవెన్యూ వార్డ్ నం. 1, చిలకలూర్ పేట్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522616. 7. వీరనాగ రెడ్డి కల్లి, డోర్ నెం.1-96ఎ, ఉప్పుమగులూరు, బల్లికురవ, ప్రకాశం, ఆంధ్రప్రదేశ్-523301.	22-11-2024 & Rs.25,45,815/- as on 22-11-2024	నరసరావుపేట ఆర్.డి., చిలకలూరిపేట ఉప-జిల్లా, చిలకలూరిపేట మునిసిపల్ పరిమితులు, బ్లాక్ 28వ పురుషోత్తమపట్నం గ్రామ సర్వే నెం.56/1, డోర్ నెం.28-312, అసెస్‌మెంట్ నంబర్: 1020003129, విస్తీర్ణం 36-73 చ.గ అంతస్తులో మరియు నిర్మాణ గృహం, 400 చదరపు అడుగుల ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్, 400 చ.అ ఆర్‌సిసి 1వ అంతస్తు, 400 చ.అ, ఆర్‌సిసి 2వ అంతస్తు, 400 చ.అ ఆర్‌సిసి 3వ అంతస్తు, సరిహద్దులు: **ఉత్తరం:** మున్సిపల్ బజార్ 16 లింకులు, **తూర్పు:** అడపా బిక్షలు 46 లింకులు, **దక్షిణం:** కొత్తు రివెంకట్రావ్ 17 లింకులు, **పశ్చిమం:** కుంచాల అంజమ్మ మొదలైనవి. 46 లింకులు. (లాంఛనప్రాయ స్వాధీనం)	Rs.26,00,000/- / Rs.2,60,000/- / Rs.50,000/-
5	**Loan Account No. HE01RAO00000075932** 1) శ్రీనివాసరావు మూర్తి, 2) ఎమ్/ఎస్ గాయత్రీ చిల్లీస్ ట్రేడర్స్, నం.1 మరియు 2 ఇద్దరూ ఇక్కడ ఉన్నారు. 1-25-211/2, గుంటూరు నుండి మాచర్ల రోడ్డు, సంత గురజాల దగ్గర, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522415. 3) శ్రీనివాసరావు మూర్తి, 4) వెంకట పద్మావతి మూర్తి, 5) రుక్కమ్మ మూర్తి, డోర్ నెం. 1-147, బాలాజీ నగర్ గురజాల, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522415. 6) శ్రీనివాసరావు మూర్తి, ఇంకా వద్ద: 1-2-43. బ్యాంక్ బజార్, గురజాల, 684/4, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522414.	10-06-2025 & Rs.2,05,55,154/- as on 10-06-2025	**ఆస్తి శ్రీ మూర్తి శ్రీనివాసరావు (దరఖాస్తుదారు) మరియు శ్రీమతి రుక్కమ్మ మూర్తి (సహ-దరఖాస్తుదారు)కు చెందినది :** గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, గురజాల ఉపజిల్లా, గురజాల నగర గ్రామ పంచాయితీలో ఉన్న ఆస్తి యొక్క మొత్తం భాగం మరియు పార్సిల్. గురజాల గ్రామ డో.నెం. 1824, ఎసి 6.05 సిటిఎస్ నుండి. **అంశం నం.1:** 2052.71 చ.గ డోర్ నెం.15-12కి సమీపంలో ఉన్న సైట్ యొక్క యార్డ్స్ (98.41 చ.గ మరియు 268.88 చ.గ పరిధిని తీసివేసిన తర్వాత, మొత్తం ఎసి.0-50 సిటిఎస్= 2420 చ.గ). **సరిహద్దులు: తూర్పు:** మూర్తి శ్రీనివాసరావు భూమి, **దక్షిణం:** శ్రీ ఆంజనేయస్వామి భూమి, **పశ్చిమం:** మరసు గాయత్రి భూమి, **ఉత్తరం:** మూర్తి శ్రీనివాసరావు భూమి మరియు కొల్లా శివ నాగేశ్వరరావు భూమి. **అంశం నెం.2:** మొత్తం ఎసి.0-50 సిటిఎస్= 2420 చ.గ డో.నెం.15-1 దగ్గర **సరిహద్దులు: తూర్పు:** కేలం మంగయ్య భూమి మరియు కాలువ, **దక్షిణం:** శ్రీ ఆంజనేయ స్వామి భూమి, **పశ్చిమం:** బడిదేల శ్రీనివాసరావు అమ్మిన భూమి, **ఉత్తరం:** బడిదేల శ్రీనివాసరావు మరియు ఈ ఆస్తి యజమాని ప్రవేశించడానికి మరియు బయటకు వెళ్లడానికి 25 అడుగుల వెడల్పు గల పాస్-సేజ్ మిగిలి ఉంది. **అంశం సంఖ్య.3:** గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, గురజాల సబ్-రిజిస్ట్రార్, గురజాల మండలం, గురజాల గ్రామ పంచాయతీ ప్రాంతం, గురజాల గ్రామం డో.నెం. 684/4 వద్ద ఉన్న ఆస్తి యొక్క మొత్తం భాగం మరియు పార్సిల్, 121 చదరపు గజాల స్థలం సరిహద్దులు: డోర్ నంబర్ 1-147 దగ్గర: **సరిహద్దులు: తూర్పు:** పోలీసుల భూమి, **దక్షిణం:** బజార్, **పశ్చిమం:** జనరల్ రోడ్డు, **ఉత్తరం:** జె.వీరమ్మ యొక్క స్థలం. (లాంఛనప్రాయ స్వాధీనం)	Rs.2,67,00,000/- / Rs.26,70,000/- / Rs.1,00,000/-

ఇ-వేలం తేదీ మరియు సమయం : 20.01.2026 ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు (ఒక్కొక్కటి 3 నిమిషాల అపరిమిత పొడిగింపుతో)
ఇ.ఎమ్.డి సమర్పణ : 19.01.2026 (సాయంత్రం 5:30 గంటల వరకు) తనిఖీ తేదీ :08.01.2026 మరియు 09.01.2026 (ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు.

1.ఆసక్తిగల పాల్గొనేవారు/బిడ్డర్లు అందరూ https://bankauctions.in&www.cholamandalam.com/news/auction – నోటీసు వెబ్‌సైట్‌ను సందర్శించాలని అభ్యర్థించారు. వివరాలు, సహాయం, విధానం మరియు ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణ కోసం, కాబోయే బిడ్డర్లు శ్రీ ముహ్మద్ రహీస్ ఫోన్.నెం.8124000030/6374845616, ఎమ్.ఎస్.4 మూసివేత : రేఖ ఫోన్ నెం.8142000062, ఇ.మెయిల్ : CholaAuctionLAP@chola.murugappa.com. ని సంప్రదించవచ్చు.
2. నిబంధనలు మరియు షరతులపై మరిన్ని వివరాల కోసం దయచేసి సందర్శించండి : https://bankauctions.in&www.cholamandalam.com/news/auction-notices

ఇ- వేలంలో పాల్గొనడానికి ఇది భద్రతా ఆసక్తి(అమలు) నియమాలు, 2002 యొక్క నియమం 9(1) ప్రకారం చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకపు నోటీసు కూడా.

తేదీ : 29.12.2025 స్థలం : గుంటూరు మరియు విజయవాడ.
సం /- అధీకృత అధికారి మెసర్స్.చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

నేలబావిలో పడి పశు వైద్యుడు మృతి

ప్రజాశక్తి-కె.కోటపాడు (అనకాపల్లి జిల్లా)

ప్రమాదవశాత్తు నేలబావిలో పడి పశువుల వైద్యుడు మృతి చెందిన సంఘటన అనకాపల్లి జిల్లా కె కోటపాడు మండలం కె సంతపాలెం వద్ద చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం... కె కోటపాడుకు చెందిన పీలా కొండలరావు (32) భార్య పిల్లలతో నివాసముంటున్నారు. జిల్లాలోని రావికమతం మండలం గొంప గ్రామంలో విశాఖ డెయిరీలో పశువుల డాక్టర్‌గా పని చేస్తున్నారు. శనివారం రాత్రి విధులు ముగించుకొని మండలంలోని కె.సంతపాలెం దగ్గర్లో బహిర్భూమికి వెళ్లి నేల బావిలో నీటిని తీస్తుండగా జారి పడిపోయారు. రాత్రికి భర్త ఇంటికి రాకపోవడంతో ఆదివారం ఉదయం కొండలరావు సోదరుడు అప్పలనాయుడు వెతికే క్రమంలో కె.సంతపాలెం దగ్గరలో మోటార్ సైకిల్ గుర్తించారు. పక్కనే ఉన్న నేలబావిలో పరిశీలించగా అందులో కొండలరావు మృతదేహాన్ని కనిపించింది. ఈ మేరకు అప్పలనాయుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రమాదవశాత్తు జరిగిందే తప్ప తన సోదరుడు మృతిపై ఎటువంటి అనుమానాలూ లేవని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. స్థానిక ఎస్‌ఐ ధనుంజయ్ కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం కే కోటపాడు సిహెచ్‌సికి తరలించారు. మృతునికి భార్య నిరోష, కుమారుడు జోషిత్ నాయుడు, కుమార్తె మోక్షిత ఉన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న కెఎస్ లక్ష్మణరావు, డాక్టర్ గేయానంద్, టి.సురేష్ తదితరులు

25న రాజ్యాంగ పరిరక్షణ సదస్సు

- జెవివి నూతన కేలండర్ ఆవిష్కరించిన కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి - గుంటూరు

జన విజ్ఞానవేదిక ఆధ్వర్యంలో జనవరి 25న విజయవాడలోని ఎంబి విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్న రాజ్యాంగ పరిరక్షణ సదస్సును జయప్రదం చేయాలని జెవివి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు పిలుపునిచ్చారు. ఆదివారం గుంటూరులోని రెవెన్యూ కల్యాణ మండపంలో జరిగిన జెవివి రాష్ట్ర కార్యదర్శివర్గ సమావేశానికి అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతూ 75 ఏళ్ల మన రాజ్యాంగం ప్రజాస్వామ్యం, లౌకికతత్వం, సామాజిక న్యాయం, సమాఖ్య విధానాలు మౌలిక అంశాలుగా కలిగి ఉందని, అభివృద్ధికర ఉన్నత సమాజ ఏర్పాటుకు మన రాజ్యాంగం ఎంతో కీలకమైందన్నారు. తొలుత విశ్వం, భూమి ఆవిర్భావంపై ప్రత్యేకంగా రూపొందించబడిన జెవివి నూతన సంవత్సర కేలండర్‌ను ఈ సమావేశంలో ఆవిష్కరించారు. జెవివి రాష్ట్ర సలహాదారులు, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఎం.గేయానంద్ మాట్లాడుతూ శాస్త్రీయ సమాజ ఏర్పాటు లక్ష్యంగా 38 ఏళ్ల క్రితం ఏర్పడిన జెవివి మూఢ నమ్మకాల నిర్మూలన, శాస్త్రీయ దక్పథం పెంపుదల కోసం కృషి చేస్తోందని అన్నారు. జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తవ్వా సురేష్ మాట్లాడుతూ పాఠశాలల కేంద్రంగా చిన్ననాటి నుండే విద్యార్థులలో ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించటానికి సైన్స్ పట్ల ప్రయోగాల పట్ల ఆసక్తిని రేకెత్తించేందుకు, విద్యార్థులలో దాగివున్న సజనాత్మక శక్తులను వెలికి తీసేందుకు చెకుముకి సైన్స్ సంబరాలు, యురేకా వీడియో ఎక్స్‌పెరిమెంట్ కాంపిటీషన్స్ వంటి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

సమావేశంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డాక్టర్ ఎస్‌కె కాలేషా సాహెబ్, కుర్రా రామారావు, సిహెచ్.జయప్రకాష్, బి.మాణిక్యం శెట్టి, పి.స్వరూపరెడ్డి, జిఎస్.హెచ్‌పి వర్మ, దార్ల బుజ్జిబాబు, జి.వెంకట్రావు, జాన్‌బాబు, సునీత, దేవేంద్ర పాల్గొన్నారు.

బేబి ఒలింపిక్ గేమ్స్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు

తిరుపతిలో 'న్యూ ఇండియా బేబీ ఒలింపిక్ గేమ్స్ ప్రారంభం

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తిరుపతిలో న్యూ ఇండియా బేబీ ఒలింపిక్ గేమ్స్- సెకండ్ ఎడిషన్‌ను ఫేస్ 111 ఎంటర్‌టైన్‌మెంటు ఆధ్వర్యంలో శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బేబీ ఒలింపిక్ గేమ్స్ వంటి కార్యక్రమాలు చిన్నారుల శారీరక, మానసిక అభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు. చిన్న వయస్సులోనే శరీర కదలికలు, సమతుల్యత, సమన్వయం వంటి నైపుణ్యాలు అభివృద్ధి చెందేందుకు ఈ గేమ్స్ ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ఈ పోటీలు పిల్లల్లో చురుకుదనం, శక్తి పెంపొందించడంతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని తెలిపారు. జట్టుగా పని చేయడం, భాగస్వామ్యం, సాధారణ నియమాలను పాటించడం వంటి విలువలు చిన్నప్పటి నుంచే అలవడతాయన్నారు. ఈ కార్యక్రమంలో బేబీ ఒలింపిక్ గేమ్స్ నిర్వాహకులు శ్రీకర్, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ తోట వాసు, మారుతి హాస్పిటల్ మారుతి, కీర్తి, మదర్ హాస్పిటల్ పద్మజ, తానికొండ రంజిత్ నాయుడు, మధు, పవన్, గోపి పాల్గొన్నారు.

కళ్లాల్లోనే ధాన్యం

- మందకొడిగా ధాన్యం సేకరణ
- నూర్పులకు ముందుకు రాని రైతులు
- పొలాల్లోనే కుప్పలు

పంట పండించే వరకు ఒక బాధ అని, పండించిన పంటను అమ్ముకోవడానికి మరో బాధ పడాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చీడపీడల నుంచి పంటలను కాపాడుకుంటూ, వరుస తుపాన్లను సైతం తట్టుకుని ఎంతో కష్టపడి పంట పండిస్తే, చివరకు ధాన్యాన్ని అమ్ముకునే దశలో నానా తిప్పలు పడాల్సి వస్తోందని వాపోతున్నారు. కోతలు పూర్తయిన తర్వాత ధాన్యాన్ని నూర్పు చేసి బస్తాల్లో నింపి కల్లాల్లోనే నెట్టుకట్టి ఉంచుకోవాల్సిన పరిస్థితి నెలకొందని రైతులు చెబుతున్నారు. కొనుగోలు కేంద్రాల సిబ్బంది సకాలంలో స్పందించకపోవడంతో కొంతమంది రైతులు కోసిన చేలను దిబ్బలు వేసి నూర్పు చేసేందుకు కూడా ఆలోచిస్తున్నారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థమవుతుంది.

ప్రజాశక్తి- భోగాపురం (విజయనగరం జిల్లా)

మండలంలోని ఈ ఏడాది సుమారు 98 శాతం రైతులు వరి పంటలను కోత కోసం కల్లాలకు తరలించారు. ఇందులో కొంత మంది వరి నూర్పులు వేసి ధాన్యాన్ని అమ్మేందుకు సిద్ధ పడ్డారు. అయితే రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేయాల్సిన సిబ్బంది పట్టించుకోకపోవడంతో రైతులు తమ ధాన్యాన్ని కల్లాల్లోనే బస్తాలుగా మార్చి నెట్లు వేసి ఉంచారు. ఇటువంటి సమయంలో వర్షాలు పడితే ధాన్యం మొత్తం తడిచిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే నూర్పు వేసి ధాన్యాన్ని సిబ్బంది, అధికారులు సకాలంలో కొనకపోవడంతో మరి కొంత మంది రైతులు వరి నూర్పులు వేసేందుకు వెనుకడుగు వేస్తున్నారు. దీంతో చాలా ఎకరాల్లో వరి పంట కుప్పలుగానే పొలాల్లో దర్శనమిస్తున్నాయి.

కళ్లాల్లోనే దర్శనమిస్తున్న ధాన్యం బస్తాలు

వెంటాడుతున్న జిపిఎస్ సమస్య

నూర్పు వేసి ధాన్యం అమ్ముకునేందుకు రైతు సేవా కేంద్రాలకు వెళ్లితే జిపిఎస్ అవ్వడం లేదని చెపుతూ ట్రక్ షీట్లు ఇవ్వడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. దీంతో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించే అవకాశం లేక, కల్లాల్లోనే నిల్వ చేసుకోవాల్సి వస్తోందని వాపోతున్నారు. అక్కడే ధాన్యాన్ని ఉంచి రాత్రింబవళ్ళు కాపలా కాయాల్సి వస్తుండటంతో తీవ్ర మానసిక, శారీరక ఒత్తిడికి గురవుతున్నామని చెబుతున్నారు.

వర్షాలు పడితే అంతే సంగతి

వర్షాలు పడితే ధాన్యం తడిసి నాణ్యత తగ్గే ప్రమాదం ఉండటంతో రైతులు భయాందోళనకు గురవుతున్నారు. ప్రభుత్వం సకాలంలో ధాన్యాన్ని సేకరించకపోతే తమకు తీవ్ర నష్టం తప్పదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతు పండించిన పంటను సకాలంలో కొనుగోలు చేయలేని ఈ ప్రభుత్వాలు ఎందుకని మండల రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే ట్రక్ షీట్లు జారీ చేయాలని, కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణను వేగవంతం చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

భారతీయ టెకీలపై పెరుగుతున్న ద్వేషభావం

- చొరబాటుదారులు, దొంగలు అంటూ ఆరోపణలు

న్యూఢిల్లీ : డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా రెండొవసారి ఎన్నికైన తరువాత ఆ దేశంలో భారత టేకీలపై ద్వేష భావం తీవ్రంగా పెరిగిపోతోంది. వాస్తవంగా మన దేశానికి చెందిన టెకీలు అమెరికాకు అందిస్తున్న సాంకేతిక సేవలు ఎనలేనివి. అయితే అమెరికా సంస్థలలో ఉన్నత స్థానాలలో ఉంటూ. సిలికాన్ వ్యాలీలో ఆవిష్కరణలకు నాయకత్వం వహిస్తున్న భారతీయ టెకీలు ప్రస్తుతం ట్రంప్ ప్రభుత్వం నుంచి దాడిని ఎదుర్కొంటున్నారు. ట్రంప్ తన మద్దతుదారులను సంతోషపెట్టే ప్రయత్నంలో భారతీయ ఇంజినీర్లు, కోడర్లపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్నారు. వారు అమెరికాలో ప్రవేశించేందుకు ఉపకరించిన హెచ్-1బి వీసా పథకం నేడు అసాధారణ శల్యపరీక్షకు గురవుతోంది. కొత్తగా హెచ్-1బి వీసాల కోసం దరఖాస్తు చేసే వారు లక్ష డాలర్ల ఫీజు సమర్పించుకోవాల్సి వస్తోంది. పైగా వారి సోషల్ మీడియా ఖాతాలపై తీవ్రమైన నిఘా పెడుతున్నారు. ఇక జాత్యాహంకార ధోరణులు సరేసరి. ఇలా వారు దాటాల్సిన అడ్డంకులు ఎన్నో ఉంటున్నాయి. భారతీయులు తమ ఉద్యోగాలను లాక్కుంటున్నారన్న భయం అమెరికాలో తీవ్రంగా పెరిగిపోయింది. అమెరికాలో వలస వ్యతిరేక ధోరణులు ప్రబలిపోయాయి. భారతీయులపై జాత్యాహంకారం కూడా పెరిగింది. రాబోయే సంవత్సరంలో భారతీయులను, హిందూ దేవాలయాలను లక్ష్యంగా చేసుకొని దాడులు జరగవచ్చునని క్రిస్మస్ సందర్భంగా అమెరికా పాత్రికేయుడు మాట్ ఫోర్నీ బాహాటంగానే హెచ్చరించారు. అమెరికాలో నివసిస్తున్న భారతీయులందరినీ స్వదేశానికి పంపే అవకాశం ఉన్నదని కూడా ఆయన తెలిపారు.

ప్రబలుతున్న జాత్యాహంకార ధోరణులు

భారతీయ టెకీలకు వ్యతిరేకంగా మాగా ఉద్యమకారులు చేస్తున్న వాదనలు ఎలా ఉన్నాయంటే. భారత టెకీలు అమెరికన్ల ఉద్యోగాలను దొంగిలిస్తున్నారట. మనలో నైపుణ్యం తక్కువగా ఉంటుందట. అసలు హెచ్-1బి వీసా పథకమే ఓ కుంభకోణమట. అమెరికాలో భారతీయులు లేదా భారత సంతతికి చెందిన వారికి వ్యతిరేకంగా జాత్యాహంకారం బాగా పెరిగిపోయింది. హెచ్-1బి వీసా పథకంలో చేసిన మార్పులు అక్కడ భారతీయులకు ఉన్న స్థానమేమిటో చెబుతున్నాయి. మన టెకీల పైన్న ఉన్న ద్వేష భావం క్రమేపీ ప్రధాన స్రవంతిలో ప్రవేశించింది. ప్రభావవంతమైన భారతీయ అమెరికన్లు సైతం లక్ష్యంగా మారిపోయారు. హెచ్-1బి వీసా పథకంలో చేసిన మార్పులు భారతీయుల పరిస్థితిని మరింత దుర్భరంగా మార్చేశాయని న్యూయార్క్‌లో పనిచేస్తున్న సాంకేతిక నిపుణుడొకరు వ్యాఖ్యానించారు. అమెరికాలో పనిచేస్తున్న భారతీయ టెకీల భవిష్యత్తు వ్యక్తిగత పనితీరు, భాగస్వామ్యం కంటే విధానపరంగా జరిగే మార్పులపై ఆధారపడి ఉంటుందని ఆయన తెలిపారు. అధిక జీతం పొందుతున్న వారిని ప్రోత్సహించడం, చౌకగా లభించే ఉద్యోగులను నిరుత్సాహపరచడం వంటి మార్పులను ఆయన ఉదహరించారు.

ప్రముఖులను సైతం వదలడం లేదు

చివరికి పరిస్థితి ఎలా తయారైందంటే అమెరికా సంస్థల తమ వద్ద పనిచేస్తున్న భారతీయ టెకీల గుర్తింపును గోప్యంగా ఉంచాల్సి వస్తోంది. దీపావళి పండుగ శుభాకాంక్షలు చెప్పే విషయంలో కూడా ద్వేషభావం స్పష్టంగా కన్పించింది. అమెరికన్లు లక్ష్యంగా చేసుకున్నది కేవలం హెచ్-1బి వీసా హోల్డర్లనే కాదు. ఎఫ్‌బిఐ చీఫ్ కష్ పటేల్, రాజకీయవేత్త, దౌత్యవేత్త నిక్కీ హేలీ వంటి ప్రముఖులను కూడా స్వదేశానికి వెళ్లిపోవాల్సిందిగా వందలాది శ్వేతజాతి ఆధిపత్య ఖాతాలు సూచించాయి. గత దశాబ్ద కాలంలో ఆన్‌లైన్‌లో భారతీయులపై విద్వేష భావన బాగా పెరిగిపోయిందని పరిశోధకులు గుర్తించారు. భారతీయులను చొరబాటుదారులుగా, ఉద్యోగాల దొంగలుగా చిత్రించే పోస్టుల సంఖ్య గణనీయంగా పెరిగింది.

బంగ్లాదేశ్ ఆరోపణలను ఖండించిన భారత్

న్యూఢిల్లీ : బంగ్లాదేశ్ విద్యార్థి నాయకుడు షరీఫ్ ఉస్మాన్ హదీ హత్య కేసులో నిందితులు భారత్‌కు పారిపోయారనే ఆరోపణలను మన దేశ అధికారులు ఖండించారు. బంగ్లాదేశ్ ఆరోపణలు పూర్తిగా నిరాధారమని సరిహద్దు భద్రతా దళం (బిఎస్‌ఎఫ్) స్పష్టం చేసింది. అంతర్జాతీయ సరిహద్దు దాటి బంగ్లాదేశ్ నుంచి ఎవ్వరూ భారత్‌లోకి వచ్చినట్లు ఆధారాలు లేవని పేర్కొంది. సరిహద్దుల్లో తమ బలగాలు నిరంతరం అప్రమత్తంగా ఉంటున్నాయని, ప్రజలను తప్పుదారి పట్టించేందుకు ఇటువంటి నిరాధార ఆరోపణలు చేస్తోందని తెలిపింది. ఈ నెల 12న కాల్పుల ఘటనలో హదీ మృతి చెందిన సంగతి తెలిసిందే. ఈ కాల్పుల కేసులో నిందితులైన ఫైసల్ కరీం మసూద్, ఆలంగీర్ షేక్ స్థానికుల సహాయంతో మేఘాలయలోకి ప్రవేశించారని ఢాకా మెట్రోపాలిటన్ పోలీస్ అదనపు కమిషనర్ ఎస్.ఎన్. నజ్రుల్ ఇస్లాం ఆరోపించారు. నిందితులకు సహాయం చేసిన ఇద్దరు స్థానికులను కూడా భారత అధికారులు అదుపులోకి తీసుకున్నారని కూడా ఆయన తెలిపారు. వీటిని బిఎస్‌ఎఫ్ ఖండించింది. మేఘాలయ పోలీసులు కూడా ఇదే విధంగా స్పందించారు.

టెలిఫోన్ టవర్లకు ప్రత్యేక కార్యాచరణ

- ఒక్క టవర్ కూడా లేని గ్రామాలు 120 గుర్తింపు
- 414 గ్రామాల్లో మొబైల్ కనెక్టివిటీ బలహీనం
- కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి పెమ్మసాని

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్రంలో మొబైల్ కనెక్టివిటీ లేని గ్రామాల సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు కార్యాచరణ రూపొందించినట్లు కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. గుంటూరులోని పెమ్మసాని క్యాంప్ కార్యాలయంలో ఆదివారం ఇండస్ టవర్స్ కంపెనీ నిర్వాహకులు మంత్రితో భేటీ అయ్యారు. టవర్స్ ఏర్పాటుకు ఉన్న ఇబ్బందులను వివరించారు. ఈ సందర్భంగా మంత్రి చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో మొత్తం 414 గ్రామాల్లో మొబైల్ కనెక్టివిటీ లేదన్న విషయం తన దృష్టికి వచ్చిందని, వీటిల్లో 120 గ్రామాల్లో ఒక్క మొబైల్ టవర్ కూడా లేని పరిస్థితి ఉన్నట్లు గుర్తించామని, ఈ 120 గ్రామాల్లో డిజిటల్ భారత్ నిధి (డిబిఎన్) స్కీమ్ కింద రూ.120 కోట్లతో కొత్త మొబైల్ టవర్ల పనులు చేపట్టామని వివరించారు. ఈ టవర్ల ఏర్పాటును తాను నిరంతరం సమీక్షిస్తున్నానని, వచ్చేఏడాది డిసెంబర్ నాటికి పనులు పూర్తిచేయాలనే స్పష్టమైన గడువును నిర్ణయించామని తెలిపారు. మిగిలిన 294 గ్రామాల్లో టవర్లున్నా ఒక్కటే టవర్ ఉండటం, గ్రామం మొత్తం నెట్‌వర్క్ కవర్ కాకపోవడం, లేదా ఒక్క కంపెనీ సేవలకే పరిమితమవడం వంటి సమస్యలు ఉన్నాయని చెప్పారు. ఈ గ్రామాల్లో కనెక్టివిటీని మరింత బలోపేతం చేసేందుకు ప్రైవేట్ టెలికాం సంస్థలు ఇండస్ టవర్స్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈ ప్రాంతాల్లో కొత్త టవర్లు ఏర్పాటు చేసి సేవలను విస్తరించేందుకు ముందుకు రావాలని వారిని ప్రోత్సహించినట్లు చెప్పారు. గ్రామాల్లో మొబైల్ కనెక్టివిటీ అనేది ఇక లగ్జరీ కాదని, మౌలిక అవసరమని తెలిపారు.

గుంటూరులో పెమ్మసానిని కలిసిన ఇండస్ టవర్స్ కంపెనీ ప్రతినిధులు

షట్లర్ సూర్య చరిష్మకు సిఎం చంద్రబాబు అభినందనలు

అమరావతి: సీనియర్ నేషనల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్-2025లో ఆంధ్రప్రదేశ్ జట్టు తొలిసారి సిల్వర్ మెడల్ సాధించడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. విజయవాడలోని చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో 87వ నేషనల్ సీనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలు ఉత్సాహంగా జరిగాయి. మహిళల సింగిల్స్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించిన సూర్య చరిష్మ తారిణిని అభినందించారు. ఇది అసాధారణ ఘనత అని, రాష్ట్ర క్రీడాకారిణుల ప్రతిభకు ఇదో నిదర్శనమని సీఎం అన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. విజయాలతో వెలిగిపోతున్న ఆంధ్రప్రదేశ్ క్రీడాకారిణులు.. రాష్ట్రానికి జాతీయ స్థాయిలో మరింత ఖ్యాతిని తెచ్చిపెడుతున్నారని కొనియాడారు.

IKF Home Finance

ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఈక్వినోక్స్ బై ఫోనిక్స్-టవర్ 3, 10వ అంతస్తు, డైమండ్ హిల్స్, లుంబినీ అవెన్యూ, రాయి దుర్గ్, గచ్చిబౌలి, హైదరాబాద్, తెలంగాణ-500081.

డిమాండ్ నోటీసు

ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("ది యాక్ట్") & ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("ది రూల్స్") యొక్క నియమాల క్రింద.

క్రింది సంతకందారు **ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** (ది సెక్యూర్డ్ క్రెడిటర్) యొక్క అధీకృత అధికారిగా, చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి, చట్టం క్రింద డిమాండ్ నోటీసులు జారీచేసి, దిగువ రుణగ్రహీతలును సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా, సదరు నోటీసుల్లో పేర్కొనబడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది. డిమాండ్ నోటీసులను స్వీకరించుటలో రుణగ్రహీతలు తిరస్కరిస్తున్నట్లు క్రింది సంతకందారు భావిస్తూ, అందుకుగాను నోటీసు బట్వాడా కొరకు రూల్స్ ప్రకారం ప్రచురిస్తున్నారు మరియు వారి చిరునామా వద్దగల ఇంటి గోడలపై అతికించారు. డిమాండ్ నోటీసులోని అంశాలు ఈ దిగువ విధంగా ఉన్నవి:

క్ర. సం.	రుణగ్రహీతలు & సహ-రుణగ్రహీతల పేరు & చిరునామా	రుణ మొత్తాలు	డిమాండ్ నోటీసుల తేదీ & బకాయి మొత్తాలు	ఆస్తి/ సెక్యూర్డ్ అసెట్ వివరణ
1.	**Loan A/C. No(S). : LNVJY01721-220002586** **1. శ్రీ/శ్రీమతి జల్లా లోకనాథ రావు, 2. శ్రీ/శ్రీమతి వద్మ నవీరా తిరుమణి, చిరునామా:** డోర్ నం.17-21-4, జె.ఎల్.రావు హౌజ్, పెజ్జోనిపేట, కృష్ణా, ఆం.ప్ర., ఇండియా & ఆర్.ఎస్.నం.505/2, అసెస్మెంట్ నం.1798, డోర్ నం.19-10/3, గొల్లపూడి గ్రా.పం.-521225.	Rs. 17,00,000/-	**20.12.2025.** **15.12.2025 నాటికి రూ.14,18,431/-** (రూపాయలు పద్నాలుగు లక్షల పద్దెనిమిది వేల నాలుగు వందల ముప్పై ఒకటి మాత్రమే)	కృష్ణా జిల్లా, ఇబ్రహీంపట్నం సబ్-రిజిస్ట్రీ, గొల్లపూడి గ్రామపంచాయతీ, గొల్లపూడి గ్రామం వద్దగల ఆర్.ఎస్.నం.505/2 లో 77.0చ.గ.ల విస్తీర్ణంతో ల్యాండ్ పై ఆస్తి. **సరిహద్దులు: తూర్పు:** పంచాయతి డొంక రోడ్-15.4అ.లు, **దక్షిణం:** వెంకటేష్ ఫౌండ్రి ఆస్తి-45.0అ.లు, **పడమర:** వ్యవసాయ మార్కెటింగ్ యార్డు 15.4అ.లు, **ఉత్తరం:** జూలూరు రామచంద్ర రావు ఆస్తి-45.0అ.లు.

రుణగ్రహీతలు డిమాండ్ నోటీసులను అనుసరించి, ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజుల్లోగా ఇందు పై మరియు దానిలో పేర్కొన్న డిమాండ్ చేసిన మొత్తాన్ని మరియు చెల్లింపులు జరిగే వరకు వర్తించు వడ్డీ, అదనపు వడ్డీ, బౌన్స్ చార్జీలు, ఖర్చులు & వ్యయాలను చెల్లించవలసిందిగా కోరబడుచున్నది. రుణగ్రహీతలు **ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** ఒక సెక్యూర్డ్ క్రెడిటర్‌గా గమనించి, సెక్యూర్డ్ అసెట్స్‌ను తాకట్టుపెట్టుట ద్వారా స్థిరాస్తులు/ ఆస్తి పై రుణగ్రహీతలు సెక్యూర్డ్ డెట్స్‌ను ద్వారా రుణసదుపాయం పొందియున్నారని దయచేసి గమనించగలరు. రుణగ్రహీతలు నిర్ణీత సమయంలోగా పూర్తి బకాయిలను తిరిగి చెల్లించుటలో విఫలంచెందినందున, సెక్యూర్డ్ క్రెడిటర్ చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అన్ని హక్కులను వినియోగించి, సెక్యూర్డ్ అసెట్స్‌ను స్వాధీనంచేసుకొనుటతోసహా రియలైజేషన్ చెల్లింపులు లేకుండా మరియు దాని క్రింది రూల్స్ మరియు చట్టం క్రింద అందుబాటులోగల ఏవేని ఇతర అంశాలతో అమ్మకం లేదా ఇన్‌వాకింగ్ ద్వారా బదిలీచేయలేరు. సెక్యూర్డ్ క్రెడిటర్ అమ్మకం లేదా బదిలీకు హక్కుల స్వాధీనంకు ముందు సెక్యూర్డ్ అసెట్స్‌ను అటాచ్/ లేదా సీలుకు కూడా అధికారాలు కలిగియుంటుంది, అదే విధంగా సెక్యూర్డ్ అసెట్స్‌ను విక్రయిస్తుంది, సెక్యూర్డ్ క్రెడిటర్‌కు చెల్లించాల్సిన బకాయి మొత్తాలకు తాకట్టుపెట్టిన ఆస్తుల విలువ సరిపోని విషయంలో, మిగతా బకాయిలను రుణగ్రహీతల నుండి రికవరీచేస్తుంది కూడా. ఈ అంశం అదనం మరియు ఏదేని ఇతర చట్టం క్రింద సెక్యూర్డ్ క్రెడిటర్‌కు అందుబాటులోగల ఇతర అంశాలన్ని స్వతంత్రం.

సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13(8)పై రుణగ్రహీతలు శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది మరియు తదుపరి చట్టం యొక్క సెక్షన్ 13(13)కు, ఏదైతే, రుణగ్రహీతలు సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేనిదే, సెక్యూర్డ్ అసెట్స్‌తో లావాదేవీలు జరుపుట లేదా డిస్పోజింగ్ లేదా సాధారణ వ్యాపారం చేసుకొనుట మినహా ఆస్తుల అమ్మకం, లీజు లేదా ఇతరత్రా రూపాలను బదిలీచేయుట నుండి నిషేదింపబడినారు మరియు సదరు చట్టం యొక్క సెక్షన్ 29 క్రింద పై విధంగా ఉల్లంఘించిన శిక్షకు గురౌతారు. ఈ డిమాండ్ నోటీసు యొక్క కాపీ క్రింది సంతకందారు వద్ద అందుబాటులో ఉంటుంది మరియు రుణగ్రహీతలు అవసరమనుకొంటే దానిని ఏదేని పనిదినమున పనివేళల్లో క్రింది సంతకందారు నుండి సేకరించవచ్చును.

ప్రదేశం: కృష్ణా, ఆం.ప్ర.
తేది: 20.12.2025.

సం/- అధీకృత అధికారి,
ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున.

అమ్మాయి దుస్తులపై అవాకులు ఇంకెంతకాలం?

అమ్మాయి గురించి చెప్పాలంటే.. ఆమెకి రక్షణగా నిలవాలంటే.. 'ఆమె రంగు, శరీరం, దుస్తుల గురించి ప్రస్తావన చేయడం తప్పనిసరి' అన్న భావన ఇంకెంతకాలం? ప్రభావవంతమైన చిత్రరంగంలో మహిళలపై అవాకులు, చెవాకులు పేలడం సర్వసాధారణమైన రోజులివి. హీరో అమ్మాయిల వెంట పడితేనే అభిమానులకి సంతోషమని వాక్రుచ్చిన పెద్దలు ఇండస్ట్రీలో ఉన్నారు. 'అమ్మాయిల గురించి ఒక్క మాటలో చెప్పమ'ని అడిగితే.. అత్యంత జుగుప్సాకరంగా మాట్లాడిన సీనియర్ నటులు ఉన్న రంగం ఇది. బహిరంగ వేదికలపై అమ్మాయిల గురించి అవమానకరంగా మాట్లాడితే పగలబడి నవ్వుతున్న కుర్ర నటులు ఏలుతున్న రంగం ఇది. ఇప్పుడు తాజాగా 'అమ్మాయిలు సురక్షితంగా ఉండాలంటే తను వేసుకున్న దుస్తులు పద్ధతిగా ఉండాల'ని, అత్యంత హేయమైన పదాలతో సుద్దులు చెప్పే వారు వచ్చారు.

ఇల్లాలిని అత్యంత గౌరవపాత్రలో చూపించిన వినోదరంగం రానురాను మహిళల పాత్రలని విలువలేనివిగా చిత్రీకరించే స్థితికి వచ్చింది. చిన్నా, పెద్ద పాత్రలతో సంబంధం లేకుండా మహిళలపై అవాకులు చవాకులు పేలడం పరిపాటిలా అయిపోయింది. సినిమాలు, టీవీలు, మాధ్యమం ఏదైనా.. సన్నివేశాలు, సందర్భాలు, పాటలు, డ్యాన్సులు ప్రతి ఒక్కదాంట్లో మహిళల పాత్రలని తక్కువ చేసి చూపిస్తున్నారు. ఒకప్పటి దర్శకులు, నిర్మాతలు, పాటలు, మాటల రచయితలు మహిళల పాత్రలని ఎంతో ఔన్నిత్యంతో తీర్చిదిద్దేవారు. పాత్రలు వేసుకున్న బట్టలని బట్టి, మేకప్‌ని బట్టి ఆమెకి ఆదరణ పెరిగేది కాదు. ఆ పాత్ర తాలూకు వ్యక్తిత్వం, ఆమె పట్ల ఎనలేని గౌరవాన్ని, అభిమానాన్ని తెచ్చిపెట్టేవి. ఆ ప్రభావం సమాజంలో ఎంతో ఉండేది. స్త్రీల పట్ల గౌరవమర్యాదలతో మసలుకోవడంలో ఆ సంస్కృతి పెద్ద పాత్రనే పోషించింది. కానీ క్రమేణా మనుషులు మారుతూ వచ్చారు. పాత్రల తీరు కొత్త రూపం సంతరించుకుంది. మాటలు హద్దులు దాటుతున్నాయి. చేతలు ఛీకొట్టేంతగా దిగజారాయి.

ప్రభావవంతమైన రంగంలోని వ్యక్తులు మాట్లాడే మాటలు సమాజంలోకి వేగంగా వెళతాయి. బహిరంగ వేదికపై ఒకప్పుడు చలపతిరావు, బాలకృష్ణ మాట్లాడిన సిగ్గుమాలిన వ్యాఖ్యలపై పెద్ద దుమారమే లేచింది. ఇటీవల శివాజీ చేసిన వ్యాఖ్యలు కూడా అలాంటివే. అయితే సందర్భాలు ఏవైనా, వ్యక్తులు ఎవరైనా సినిమా సంస్కృతిలో వచ్చిన విపరీతాలకి ఇవి నిదర్శనం. ఇప్పుడు చర్చ వ్యాఖ్యలపై, వ్యక్తులపై కాకుండా చిత్రసీమలో వస్తోన్న పెడధోరణులపై రావాలి. అప్పుడే సమస్య గాడిన పడుతుంది. పరిష్కారం వైపు అడుగులు పడతాయి. ఈ సందర్భంగా శివాజీ పేలిన ప్రేలాపనలపై నటుడు నాగబాబు అన్న మాటలు అక్షరసత్యాలు. 'ఆడపిల్లలు ఎలా ఉండాలి.. ఎలాంటి దుస్తులు ధరించాలి.. ఏం మాట్లాడాలి.. ఏం మాట్లాడకూడదు అనే విషయాలపై ప్రతి ఒక్కరూ ఇష్టం వచ్చినట్లు వ్యాఖ్యానిస్తున్నారు. అలా కామెంట్స్ చేయడం రాజ్యాంగం ప్రకారం తప్పు. ఆడవాళ్లు ఇలాంటి డ్రెస్‌లు మాత్రమే వేసుకోవాలి అని చెప్పడానికి మీకేం హక్కు ఉంది? ప్రతి ఆడపిల్లకు ఆత్మగౌరవం ఉంటుంది. ప్రపంచంలో ఫ్యాషన్ అనేక రకాలుగా మారుతూ ఉంటుంది. ప్రతి ఆడపిల్లను కుటుంబ సభ్యురాలిలానే చూడండి. మగవారితో సమానంగా బతికే హక్కు మహిళలకు కూడా ఉంటుంది' అని నాగబాబు అన్నారు. ఇంకా శివాజీ వ్యాఖ్యలని ఖండిస్తూ ఎందరో నటీనటులు తమ వాణిని బలంగా వినిపించారు. ఈ పరిణామం హర్షించదగ్గది. అమ్మాయిని ఏడిపిస్తేనే హాస్యం పండుతుందని, తన దుస్తులపై మాట్లాడితేనే చప్పట్లు కొడతారని, 'ఆమెతో ఎలా ప్రవర్తించాలో తను వేసుకున్న బట్టలే చెబుతాయి' అన్న డైలాగ్ రాస్తేనే విజిల్స్ వేస్తారని అనుకోవడం చాలా తప్పు. 'మహిళలు ఎలా ఉండాలి? ఎలా నడుచుకోవాలి? ఏం మాట్లాడాలి? ఏం మాట్లాడకూడదు?' అని తెరపై ప్రభావవంత పాత్రలతో చెప్పించే ధోరణికి స్వస్తి చెప్పాలి. అమ్మాయిలతో ఎలా ఉండాలో గౌరవించాలి! ఆమె గౌరవం తను వేసుకున్న బట్టల్లోనో.. నడకలోనో ఉండదని చూపించే సంస్కృతి మళ్లీ రావాలి.

'సినిమాలో చూపించినంత మాత్రాన సమాజ తీరుతెన్నులు మారిపోతాయా?', 'ఆడవాళ్ల పట్ల ప్రవర్తించే ధోరణి మారిపోతుందా?', 'సినిమాల్లో ఉన్నట్లుగా బయట కూడా అలాగే జరుగుతుందా?' అని వితండవాదం చేసేవారు ఉంటారు. అయితే 'అమ్మాయిలు గౌరవంగా ఉండాలంటే ఒంటినిండా బట్టలు కప్పుకోవాలి. అదే భారతీయ సంస్కృతి..' అని చెప్పడం ఏ సంస్కృతి? అసలు తను వేసుకునే దుస్తుల వల్లే తనపై మగవాళ్ల దృష్టి మారుతుందని చెప్పడం ఏ రీతి? సమాజంలో స్త్రీ, పురుషులు ఒకేలా జీవించాలి.

రాజ్యాంగం పౌరులందరికీ సమాన హక్కులు ఇచ్చింది. ఆంక్షలు, కట్టుబాట్ల పేరుతో మహిళల స్థాయిని, గౌరవాన్ని తక్కువ చేసే హక్కు ఎవరికీ లేదు. 'దుస్తుల చుట్టూనో.. రాజకీయంగానో, స్వేచ్ఛ, విచ్చలవిడితనం.. అనో' ఈ సమస్యని పక్కదోవకి పట్టించకుండా.. గౌరవంగా జీవించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందనే రీతిలో చర్చ నడవాలి.

Chola Enter a better life

చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీసు: "చోళ క్రెస్ట్" సి54 & 55, సూపర్ బి-4, తిరు వై కా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై - 600 032.

బ్రాంచ్ ఆఫీసు: డోర్ నం.: 59-14-2ఎ, 1వ అంతస్తు, శాంతి ప్లాజా, గాయత్రి నగర్, విజయవాడ - 520 008.
సంప్రదించుటకు: శ్రీ త్యాగరాజన్, ముహమ్మద్ రహీస్, సెల్ ఫోన్ నం.: 8124000030 / 6374845616.

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయ నోటీసు

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్8(6)నిబంధనతో సహా చదవబడిన, సెక్యూరిటైజేషన్ మరియు ఫైనాన్షియల్ ఆస్తుల పునర్నిర్మాణం మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 కింద స్థిరాస్తుల అమ్మకానికి ఈ-వేలం అమ్మకపు నోటీసు.

చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి తీసుకున్న సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టిన క్రింద వివరించిన స్థిరాస్తులను ఇకపై **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**గా సూచిస్తారని ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీ/సహ-రుణగ్రహీత/ తనఖాదారు(లు)కు నోటీసు ఇవ్వబడింది. సెక్యూర్డ్ ఆస్తులను **"ఏదో ఉందో అలాగే", "ఏది ఉందో అలాగే"** మరియు **"ఏది ఉందో అలాగే"** ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా విక్రయిస్తారు. **https://bankauctions.in/** వెబ్‌సైట్ ద్వారా మేము పబ్లిక్ ఇ-వేలం నిర్వహించబోతున్నామని ఇందు మూలంగా ప్రజలకు తెలియజేయబడింది.

ఇ-వేలం తేదీ మరియు సమయం: 04.02.2026 ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు (ఒక్కొక్కటి 3 నిమిషాల అపరిమిత పొడిగింపుతో) ఇఎండి సమర్పణ: 03.02.2026 (సాయంత్రం 5.30 గంటల వరకు) చివరి తేదీ తనిఖీ తేదీ: 28.01.2026 & 29.01.2026 (ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు)

1 **లోన్ అకౌంట్ నం. HE01GUN00000052036.** **రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత పేరు: 1)లక్ష్మీ కళ్యాణి కటికాల 2)రవితేజ కటికాల:** ఇద్దరూ ఇక్కడ ఉన్నారు: ఫ్లాట్ నెం.102, లైవెన్ పామ్ గ్రోవ్ అపార్ట్‌మెంట్, సంతోష్ నగర్ 2వ లైన్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522002. **3) ఎం/ఎస్ శ్రీ లక్ష్మీ గణపతి ఎంటర్‌ప్రైజెస్,** 26-33-18. అగ్రహారం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522004. . **డిమాండ్ నోటీసు ప్రకారం తేదీ & మొత్తం యు/ఎస్ 13(2):** 17-07-2025 & 17-07-2025 నాటికి **రూ.31,02,631/- ఆస్తి వివరణలు: ఆస్తి శ్రీమతి కటికాల లక్ష్మీ కళ్యాణి** (దరఖాస్తుదారు) కి చెందినది: **వస్తువు: 1:** గుంటూరు జిల్లా, నల్లపాడు ఉప జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, గుంటూరు నగరం, వెంకటరమణ కాలనీ, సంతోష్ నగర్, 2వ లేన్, నల్లపాడు గ్రామం, సర్వే డోర్ నం. 157/ఎ, ప్లాట్ నం. 5, డోర్ నంబర్: 26-45- 16/50, పాలెం గ్రోవ్ అపార్ట్‌మెంట్, విస్తీర్ణం: 407 చదరపు గజాలు **సరిహద్దులు: సరిహద్దులు:** ఉత్తరం: నూకవరపు సూర్యనారాయణ ఆస్తి 45 అడుగులు, తూర్పు: దుగ్గెంపూడి రుక్మిణమ్మ ఆస్తి 82 అడుగులు, దక్షిణం: 30 అడుగుల వెడల్పు రోడ్డు 44.5 అడుగులు, పశ్చిమం: దుగ్గెంపూడి వీరారెడ్డి ఆస్తి 82 అడుగులు. **వస్తువు: 2:** గుంటూరు జిల్లా, నల్లపాడు ఉప జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, గుంటూరు నగరం, వెంకటరమణ కాలనీ, సంతోష్ నగర్, 2వ లేన్, నల్లపాడు గ్రామం, సర్వే డి. నెం.157/ఎ, ప్లాట్ నెం. 5, డోర్ నెం. 26-45- 16/50, పామ్ గ్రోవ్ అపార్ట్‌మెంట్, ఫ్లాట్ నెం. 102, గ్రౌండ్ ఫ్లోర్, విస్తీర్ణం: 1150 చదరపు అడుగులు, 407 చదరపు గజాలలో 40-7 చదరపు గజాల విభజించని వాటా: అన్ని సౌకర్యాలతో **సరిహద్దులు:** ఉత్తరం: ఆకాశానికి తెరవబడింది, తూర్పు: ఆకాశానికి తెరవబడింది, దక్షిణం: కామన్ కారిడార్, లిఫ్ట్ మరియు ఫ్లాట్ నెం.101, పడమర: ఆకాశానికి తెరవబడింది. **(లాంఛనప్రాయ స్వాధీనత)**

రిజర్వ్ ధర: రూ. 33,00,000/- ఇఎండి: రూ. 3,33,000/- బిడ్ పెరుగుదల మొత్తం: రూ.50,000/-

1. ఆసక్తిగల పాల్గొనేవారు / బిడ్డర్లు అందరూ **https://bankauctions.in/ & https://www.cholamandalam.com/auction-notices** వెబ్‌సైట్‌ను సందర్శించాలని అభ్యర్థించారు. వివరాలు, సహాయం, విధానం మరియు ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణ కోసం, కాబోయే బిడ్డర్లు - **శ్రీ ముహమ్మద్ రహీస్ - ఫోన్ నెం. 8124000030 / 6374845616, ఫోన్ నెం. 4 ముగింపు.బి రేఖ, ఫోన్ నెం. 8142000062, ఇమెయిల్: CholaAuctionLAP@chola.murugappa.com.**
2. నిబంధనలు మరియు షరతులపై మరిన్ని వివరాల కోసం దయచేసి ఇక్కడ సందర్శించండి:-**https://bankauctions.in & www.cholamandalam.com/news/auction-notices.**

ఇది భద్రతా ఆసక్తి (అమలు) నియమాలు, 2002 యొక్క నియమం 8(6) ప్రకారం చట్టబద్ధమైన 30 రోజుల అమ్మకపు నోటీసు కూడా.

తేది : 29-12-2025.
స్థలం : గుంటూరు

సం/- అధీకృత అధికారి,
మెసెర్స్.చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

రైల్వే రిజర్వేషన్ సమయాల్లో మార్పులు

- నేటి నుండే అమల్లోకి

న్యూఢిల్లీ : భారతీయ రైల్వే టికెట్ బుకింగ్ వ్యవస్థలో కీలక మార్పులు చేసింది. ఐఆర్‌సిటిసి ఖాతా ఆధార్ అనుసంధానమైన ప్రయాణికుల కోసం రిజర్వేషన్ సమయాలను పొడిగిస్తూ రైల్వే బోర్డు నిర్ణయం తీసుకుంది. ఈ కొత్త నిబంధనలు సోమవారం నుండి అమలులోకి రానున్నాయి. టికెట్ బుకింగ్ వ్యవస్థలో దళారుల ఆగడాలను అరికట్టడానికి , అసలైన ప్రయాణికులకు మాత్రమే బెర్తులు దక్కేలా చేయడానికి ఈ నిర్ణయం తీసుకున్నామని రైల్వే అధికారులు తెలిపారు.. గతంలో జనరల్ రిజర్వేషన్ ప్రారంభమైన మొదటి 15 నిమిషాలు మాత్రమే ఆధార్ వెరిఫికేషన్ తప్పనిసరిగా ఉండేది. ఆ తర్వాత దీనిని ఉదయం 8 నుండి 10 గంటల వరకు పొడిగించారు. ఇప్పుడు ఈ సమయాన్ని మరింత పెంచుతూ రైల్వే బోర్డు ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఆధార్‌తో లింక్ అయిన వినియోగదారులు మాత్రమే ఆన్‌లైన్‌లో టికెట్లు బుక్ చేసుకోగలిగే సమయాలను దశలవారీగా మార్చామని ఐఆర్‌సిటిసి తెలిపింది. అడ్వాన్స్ రిజర్వేషన్ పీరియడ్ (ఎఆర్‌పి) ప్రారంభమయ్యే రోజున, సాధారణ రిజర్వేషన్ల కోసం ఆధార్ ఆధారిత బుకింగ్‌ను అర్ధరాత్రి 12 గంటల వరకు పొడిగించారు.. దీంతో సామాన్య ప్రయాణికులకు టికెట్లు దొరుకుతాయని అధికారులు తెలిపారు. గత వారం అన్ని జోన్ల ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్లకు పంపిన లేఖలో ఈ మార్పులను స్పష్టం చేశారు. అయితే ప్రయాణికులు తమ ఐఆర్‌సిటిసి ఖాతాను ఆధార్‌తో అనుసంధానం చేసుకోవడం ద్వారా మాత్రమే ఈ సదుపాయాన్ని పొందవచ్చు అని రైల్వే అధికారులు మరోసారి స్పష్టం చేశారు.

ఆరావళి వివాదంపై నేడు సుప్రీంకోర్టు విచారణ

న్యూఢిల్లీ : ఆరావళి పర్వతాలలో చేపట్టే మైనింగ్ కార్యకలాపాలపై సుప్రీంకోర్టు సోమవారం విచారణ జరుపుతుంది. ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నేతృత్వంలో న్యాయమూర్తులు జేకే మహేశ్వరి, ఏజీ మసీహ్‌తో కూడిన త్రిసభ్య బెంచ్ సుమోటోగా ఈ సివిల్ కేసు విచారణ జరుపుతుంది. 'ఆరావళి పర్వతాలు, వాటి పరిధుల నిర్వచనం.. అనుబంధ అంశాల'పై విచారణ జరుగుతుందని సుప్రీంకోర్టు వెబ్‌సైటులోని కేసుల జాబితా తెలిపింది. అరావళి హిల్స్‌కు సంబంధించి గత నెల 20వ తేదీన సుప్రీంకోర్టు ఇచ్చిన రూలింగ్‌ను పర్యావరణవేత్తలు, పౌరులు వ్యతిరేకించిన విషయం తెలిసిందే. ఆరావళి పర్వతాలు, వాటి పరిధులపై నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదికను సుప్రీంకోర్టు తన రూలింగ్‌లో ఆమోదించింది. దీనిపై పర్యావరణవేత్తలు అభ్యంతరం వ్యక్తం చేస్తూ వంద మీటర్ల కంటే తక్కువ ఎత్తున్న చోట మైనింగ్‌ను అనుమతిస్తే పెద్ద ఎత్తున తవ్వకాలు జరిగే అవకాశం ఉన్నదని మండిపడ్డారు. దీనివల్ల ఆరావళి హిల్స్ తమ సమగ్రతను కోల్పోతాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

బీహార్‌లో పట్టాలు తప్పిన గూడ్స్

- పలు రైల్వే సర్వీసులకు అంతరాయం

పాట్నా : బీహార్‌లో జముయ్ జిల్లాలో ఒక గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. ఈ ప్రమాదంలో రైలుకు చెందిన ఎనిమిది వ్యాగన్లు పట్టాలు తప్పాయి. ఈ ఘటనలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. అయితే హౌరా, పాట్నా, ఢిల్లీ మార్గంలో అనేక రైల్వే సర్వీసులకు అంతరాయం ఏర్పడింది. ఈ విషయాన్ని తూర్పు మధ్య రైల్వే (ఇసిఆర్) ఒక ప్రకటనలో తెలిపింది. తూర్పు రైల్వేలోని అసన్సోల్ డివిజన్‌లోని లహబన్-సిముల్తాలా స్టేషన్ల మధ్య శనివారం రాత్రి 11:25 గంటలకు గూడ్స్ రైలు ఎనిమిది వ్యాగన్లు పట్టాలు తప్పాయని ఇసిఆర్ చీఫ్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ సరస్వతి చంద్ర తెలిపారు. గూడ్స్ పట్టాలు తప్పడం వలన ఈ సెక్షన్‌లోని అప్, డౌన్ లైన్లలో రైలు కార్యకలాపాలకు అంతరాయం కలిగిందని తెలిపారు. ప్రమాద వార్త తెలిసిన వెంటనే అసన్సోల్, మధుపూర్, జుఝా స్టేషన్ల నుంచి సంఘటనాస్థలానికి సహాయ బృందాలను పంపించామని, పునరుద్ధరణ పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయని వెల్లడించారు. తూర్పు మధ్య రైల్వేలోని దానాపూర్ డివిజన్ గూండా ప్రయాణించే అనేక రైళ్లు ప్రభావితమయ్యాయి. ఆదివారం సాయంత్రం వరకూ 11 మంది రైళ్లను రద్దు చేయగా, సుమారు 20 రైళ్లను దారి మళ్లించారు.

నూర్ ఖాన్ ఎయిర్ బేస్‌పై డ్రోన్లతో భారత్ దాడి

- అంగీకరించిన పాక్ విదేశాంగ మంత్రి

ఇస్లామాబాద్: భారత వైమానిక దళం నిర్వహించిన 'ఆపరేషన్ సిందూర్' సందర్భంగా రావల్పిండిలోని నూర్ ఖాన్ ఎయిర్ బేస్‌ను లక్ష్యంగా చేసుకుని దాడి చేసిందనే విషయాన్ని పాకిస్థాన్ విదేశాంగ మంత్రి, ఉప ప్రధానమంత్రి ఇషాక్ దార్ అంగీకరించారు. మే నెలలో భారత్ 80 డ్రోన్లతో ఈ దాడిని నిర్వహించిందని, ఇది జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రదాడికి ప్రతీకారంగా జరిగిందని పాక్ ప్రభుత్వం తెలిపింది. పాక్ విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ మాట్లాడుతూ "వారు (భారత్) పాకిస్తాన్ వైపు డ్రోన్లను పంపారు. 36 గంటల్లో కనీసం 80 డ్రోన్లను పంపారు... మేము 80 డ్రోన్లలో చాలా వాటిని అడ్డుకోగలిగాము. అయితే కొన్ని డ్రోన్‌లు సైనిక స్థావరాన్ని దెబ్బతీసాయి. ఈ దాడిలో సిబ్బంది కూడా గాయపడ్డారు" అని తెలిపారు. ఈ దాడిలో తమ సైనిక స్థావరానికి జరిగిన నష్టం, సిబ్బందికి అయిన గాయాల గురించి కూడా ఆయన ప్రస్తావించడం గమనార్హం.

కేరళలో బిజెపిని పెంచుతున్న కాంగ్రెస్

- ముఖ్యమంత్రి పినరయి విజయన్ విమర్శ
- మట్టత్తూర్‌లో హస్తం గుర్తుతో గెలిచినవారంతా కమలం పార్టీలోకే..

తిరువనంతపురం : కాంగ్రెస్ సంస్థాగతంగా క్షీణించడం కేరళలో బిజెపికి బలంగా మారుతోందని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ విమర్శించారు. కేరళలో కాంగ్రెస్ ఎన్నడూ లేని క్షీణ దశకు చేరుకుందని తెలిపారు. త్రిస్సూర్ జిల్లాలోని మట్టత్తూర్ గ్రామ పంచాయితీలో బిజెపి అధికారంలోకి రావడానికి ఎనిమిది మంది కాంగ్రెస్ సభ్యులు పార్టీ మారారని తెలిపారు. ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ద్వారా బిజెపి అత్యధికంగా లాభపడిందని పేర్కొన్నారు. ఇలాంటి రాజకీయాలు ఇతర రాష్ట్రాల్లో కాంగ్రెస్‌కు సాధారణమే అయినా, కేరళకు కొత్త అని విజయన్ పేర్కొన్నారు. ఈ మేరకు సోషల్ మీడియా ఎక్స్‌లో ఆయన ఒక పోస్టు చేశారు.. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలహీనతలను ఉపయోగించుకుని బిజెపి విజయం సాధించిందని తెలిపారు. అరుణాచల ప్రదేశ్‌లో ఇదే జరిగిందని, అక్కడ ముఖ్యమంత్రితో సహా 44 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేల్లో 43 మంది ఆ పార్టీని వీడి బిజెపిలో చేరారని విజయన్ గుర్తుచేశారు. 2019లో గోవాలో, ఆ తర్వాత మళ్లీ 2021లో పుదుచ్చేరిలో అరుణాచల్ ప్రదేశ్ మోడల్‌ను బిజెపి పునరావృతం చేసిందని గుర్తు చేశారు. 2019లో గోవాలో కాంగ్రెస్ పార్టీ బిజెపిలో పూర్తిగా విలీనం కాగా, పుదుచ్చేరిలో ఒక్క ఎమ్మెల్యే కూడా లేని బిజెపి బేరసారాలు నిర్వహించిందని, కాంగ్రెస్ పార్టీని వీడిన ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి అధికారంలోకి వచ్చిందని అన్నారు. కేరళలో ఈ నమూనాను అమలు చేసేందుకు బిజెపి యత్నిస్తోందని విమర్శించారు. గ్రామ పంచాయితీలో ఎల్‌డిఎఫ్ పాలనను అడ్డుకునేందుకు కాంగ్రెస్ బిజెపితో జత కట్టిందని, మట్టత్తూర్ కేవలం ప్రారంభం మాత్రమేనని అన్నారు. స్థానిక ఎన్నికల్లో ఎన్నికైన కాంగ్రెస్ సభ్యలంతా బిజెపిలోకి ఫిరాయించడం త్వరలో ఒక ప్రవాహంలా మారుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్‌కు వేసిన ఓట్లు బిజెపికి వేసినట్లుయిందని అన్నారు. కాంగ్రెస్‌ను కొనుగోలు చేయగల ఒక వస్తువుగా బిజెపి భావిస్తోందన్నారు. ఎన్నికైన కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ఆర్‌ఎస్‌ఎస్‌లోకి చేర్చుకోవడం ద్వారా ప్రజల తీర్పును దెబ్బతీయడానికి బిజెపి సిద్ధంగా ఉందని విజయన్ హెచ్చరించారు.

సినిమాలు వదిలేస్తున్నా

- ప్రకటించిన టివికె అధ్యక్షుడు విజయ్

చెన్నై : సినిమాలను వదిలివేస్తున్నట్లు ప్రముఖ నటుడు విజయ్ ప్రకటించారు. ఇటీవలే తమిళగ వెట్రి కజగం (టివికె) పార్టీని స్థాపించి రాజకీయాల్లోకి ప్రవేశించిన సంగతి తెలిసిందే. వచ్చే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు ప్రకటించారు. శనివారం కౌలాలంపూర్‌లో నిర్వహించిన 'జన నాయగన్' సినిమా ఆడియో లాంచ్ వేడుకలో అభిమానుల సమక్షంలో ఆయన ఈ ప్రకటన చేశారు. "నాకోసం ఎంతో మంది అభిమానులు థియేటర్‌కి వచ్చి సినిమాలు చూశారు. రానున్న 30 ఏళ్లు వారి కోసం నేను నిలబడతాను. అభిమానులకు సేవ చేసేందుకు సినిమాల నుండి తప్పుకుంటున్నాను" అని ప్రకటించారు. "సినిమాల్లోకి వచ్చిన మొదటి రోజు నుండి అన్ని రకాల విమర్శలను ఎదుర్కొన్నాను. అది పాత కథ. కానీ నా అభిమానులు మొదటి నుండి నాకు అండగా నిలిచారు. చిన్న ఇల్లు కట్టుకోవాలనుకున్నాను, కానీ నాకు మీరు ఒక ప్యాలెస్‌ను ఇచ్చారు. అందుకే నాకు అండగా నిలిచిన అభిమానుల కోసం వారికి అండగా ఉండాలని నిర్ణయించుకున్నాను. ఈ విజయ్ కృతజ్ఞతలతో రుణం తీర్చుకుంటాడు" అంటూ భావోద్వేగానికి గురయ్యారు. " జీవితంలో విజయం సాధించాలనుకుంటే.. నీకెప్పుడూ మంచి స్నేహితులే అవసరం ఉండకపోవచ్చు. నీకు బలమైన శత్రువు అవసరం. నీ శత్రువు ఎంత బలంగా ఉంటే నువ్వు అంత స్ట్రాంగ్‌గా ఉంటావ్. నువ్వు చేసేది చిన్న సాయమైనా భవిష్యత్తులో అది ఉపయోగపడుతుంది. ఎవరినీ ఇబ్బంది పెట్టవద్దు. బాధ పెట్టవద్దు " అని అభిమానులకు సూచించారు. ఈ సందర్భంగా జన నాయగన్' సినిమా బృందంపై ప్రశంసలు కురిపించారు. ఈ కార్యక్రమానికి సుమారు 90,000 మంది హాజరయ్యారు.

ఎఐఎడబ్ల్యుయు పశ్చిమ బెంగాల్ రాష్ట్ర మహాసభ ప్రారంభం

- భారీ ర్యాలీ, బహిరంగ సభ
- కార్పొరేట్, కమ్యూనల్ పాలనకు వ్యతిరేకంగా వర్గ పోరాటాలకు పిలుపు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం (ఎఐఎడబ్ల్యుయు) పశ్చిమ బెంగాల్ రాష్ట్ర మహాసభ ఆదివారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా బహిరంగ పానగార్‌లో భారీ ప్రదర్శన, బహిరంగ సభ జరిగింది. రాష్ట్రం నలుమూలల నుంచి వేలాది వ్యవసాయ కార్మికులు, గ్రామీణ కూలీలు, పేద ప్రజలు పాల్గొని ప్రజా వ్యతిరేక విధానాలపై నినదించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు, పశ్చిమ బెంగాల్ రాష్ట్ర కార్యదర్శి ఎమ్‌డి సలీం మాట్లాడుతూ.. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలు దేశాన్ని తీవ్రమైన సామాజిక, ఆర్థిక సంక్షోభంలోకి నెట్టుతున్నాయన్నారు. ప్రైవేటీకరణ పేరుతో ప్రజా రంగాన్ని ధ్వంసం చేయడం, కార్మికులపై దాడి చేసే నాలుగు లేబర్ కోడ్స్‌ను బలవంతంగా అమలు చేయడం, ఇటీవల పార్లమెంటు సమావేశాల్లో ప్రజాస్వామ్యానికి, సమాఖ్య వ్యవస్థకు ప్రమాదకరమైన చట్టాలను ఆమోదించడం బిజెపి ప్రభుత్వ అసలైన స్వరూపాన్ని బహిర్గతం చేస్తున్నాయన్నారు. అలాగే మమతా బెనర్జీ ప్రభుత్వ పాలనలో కూడా ప్రజల సమస్యలకు పరిష్కారం లేకుండా అరాచకం, అవినీతి పెరుగుతున్నాయని విమర్శించారు. ఎఐఎడబ్ల్యుయు అఖిల భారత ప్రధాన కార్యదర్శి బి వెంకట్ మాట్లాడుతూ.. 'వికసిత్ భారత్' అనే నినాదంతో మోడీ ప్రభుత్వం ప్రజలను తీవ్రంగా తప్పుదోవ పట్టిస్తోందని విమర్శించారు. 2005లో ప్రవేశపెట్టిన ఉపాధి హామీ చట్టం, నేటి దాని దుస్థితి మధ్య ఉన్న వ్యత్యాసమే మోడీ ప్రభుత్వ అభివృద్ధి వాదనల అసలైన ముఖచిత్రమని అన్నారు.. కేరళ మోడల్ పేదల సంక్షేమానికి, అత్యంత పేదరిక నిర్మూలనకు దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు. కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికుల ఐక్యతను బలోపేతం చేస్తూ, కార్పొరేట్, కమ్యూనల్ పాలనకు వ్యతిరేకంగా వర్గ పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే సభలో ఎఐఎడబ్ల్యుయు అఖిల జాతీయ నాయకులు విక్రమ్ సింగ్, అమ్యాపాత్ర, పశ్చిమ బెంగాల్ రాష్ట్ర అధ్యక్షులు తుసర్ గోష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిరాపద్ మోండా తదితర నాయకులు పాల్గొన్నారు.

ట్రంప్‌తో జెలెన్‌స్కీ భేటీ

- భద్రతా, ఆర్థిక ఒప్పందాలపై చర్చించే అవకాశం

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్‌తో ఉక్రెయిన్ అధ్యక్షులు జెలెన్‌స్కీ ఆదివారం భేటీ కానున్నారు. ఫ్లోరిడాలోని వెస్ట్ ఫామ్ బీచ్‌లోని ట్రంప్ ప్రైవేట్ క్లబ్ మార్-ఎ-లాగోలోలో ఈ సమావేశం జరుగుతుంది. ఈ భేటీలో శాంతి ఒప్పందాన్ని ఒక కొల్కి తీసుకొనిరావడంపైనే ట్రంప్ దృష్టిపెట్టినట్లు సమాచారం. అయితే జెలెన్‌స్కీ మాత్రం ఈ భేటీలో భద్రతా, ఆర్థిక ఒప్పందాలను కూడా చర్చించాలని భావిస్తున్నట్లు తెలిపారు. అలాగే ప్రాదేశిక సమస్యలనూ లేవనెత్తుతానని చెప్పారు. 'ఈ యుద్ధాన్ని ఆపడానికి ఉక్రెయిన్ ఏమైనా చేయడానికి సిద్ధంగా ఉంది. అయితే చర్చల్లో మనం బలంగా ఉండాలి' అని జెలెన్‌స్కీ తెలిపారు. డొనాల్డ్ ట్రంప్‌తో భేటీకి ముందు కెనడా ప్రధాని మార్క్ కార్నీతో ఉజెలెన్‌స్కీ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్‌లో శాంతి స్థాపనకు రష్యా సహకారం అవసరమని కెనడా ప్రధాని కార్నీ తెలిపారు. అలాగే, ఉక్రెయిన్‌కు అదనంగా 2. 5 బిలియన్ డాలర్ల ఆర్థిక సాయాన్ని ఇవ్వబోతున్నట్లు కార్నీ ప్రకటించారు. కాగా, ట్రంప్‌తో సమావేశానికి ముందు ఆదివారం బ్రిటన్ ప్రధాన మంత్రి కీర్ స్టార్మర్‌తోనూ జెలెన్‌స్కీ ఫోన్ ద్వారా సంభాషించారు. ఈ విషయాన్ని జెలెన్‌స్కీ ఎక్స్ ఖాతా వెల్లడించారు.

జెలెన్‌స్కీని హెచ్చరించిన పుతిన్ ...

శాంతియుత మార్గాల ద్వారా ఘర్షణకు ముగింపు పలికే విషయంలో ఉక్రెయిన్‌కు పెద్దగా ఆసక్తి ఉన్నట్లు కన్పించడం లేదని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ విమర్శించారు. దౌత్యం విఫలమైన పక్షంలో ఉక్రెయిన్ మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు. జెలెన్‌స్కీ, డొనాల్డ్ ట్రంప్ సమావేశానికి ముందు పుతిన్ చేసిన హెచ్చరికలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. 'సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని ఉక్రెయిన్ అధికారులు కోరుకోని పక్షంలో మా ముందు ఉన్న అన్ని లక్ష్యాలనూ సాధిస్తాం' అని పుతిన్ తెలిపారు. రష్యాలో వరుసగా కారు బాంబులతో ఉక్రెయిన్ విధ్వంసం చేస్తున్న నేపథ్యంలో పుతిన్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

అదే జోరు.. నాలుగో టీ20లోనూ

మహిళల ఘన విజయం

- శ్రీలంకపై 4-0 ఆధిక్యం

తిరువనంతపురం : శ్రీలంకతో జరుగుతున్న టీ20 సిరీస్‌లో భారత మహిళల జైత్రయాత్ర కొనసాగుతోంది. ఆదివారం జరిగిన నాలుగో టీ20లోనూ అమ్మాయిలు ఘన విజయం సాధించారు. 30 పరుగుల తేడాతో శ్రీలంకను చిత్తు చేశారు. ఈ మ్యాచ్‌లో ముందుగా టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా అమ్మాయిలు చెలరేగారు. పరుగుల వరద పారించారు. నిర్ణీత 20 ఓవర్లకు 2 వికెట్లు కోల్పోయి 221 పరుగులు సాధించారు. ప్రత్యర్థి శ్రీలంకకు 222 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించారు. టీ20లో భారత మహిళలకిదే అత్యధిక స్కోరు. గతంలో 2024లో వెస్టిండీస్‌పై చేసిన 217/4 స్కోరును ఆదివారం మ్యాచ్‌తో భారత్ అధిగమించింది. ఆదివారం ఓపెనర్లు స్మృతి మంధాన(80బీ 48 బంతుల్లో 11 ఫోర్లు, 3 సిక్సులు), షెఫాలీ వర్మ(79బీ 46 బంతుల్లో 12 ఫోర్లు, 1 సిక్స్) యధావిధిగా దంచికొట్టారు. అద్భుత ప్రదర్శనతో హాఫ్ సెంచరీలు నమోదు చేశారు. త్రుటిలో తమ సెంచరీలను మిస్ చేసుకున్నారు. వీరిద్దరూ తొలి వికెట్‌కు ఏకంగా 162 పరుగుల రికార్డు భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. తరువాత రిచా ఘోష్(40లి), హర్మన్ ప్రీత్ కౌర్(16లి) నాటౌట్‌గా నిలిచారు. వీరిద్దరూ కలిసి 52 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. శ్రీలంక బౌలర్లలో మాల్షా షెహనీ, నిమిషా మదుషని చెరో వికెట్ తీసుకున్నారు. ఈ తరువాత భారత్ నిర్దేశించిన భారీ లక్ష్యాన్ని ఛేధించడానికి బరిలోకి దిగిన శ్రీలంక తన ఇన్నింగ్స్‌ను ధాటినే ఆరంభించింది. తొలి వికెట్‌కు ఓపెనర్లు హాసిని పెరీరా (33), చమరి ఆటపట్టు (52) అర్ధ సెంచరీ (59 పరుగులు) భాగస్వామ్యం నిర్మించారు. హాసిని తరువాత దులాని (29 రనౌట్)తో కలిసి ఆటపట్టు కొద్ది సేపు ఇన్నింగ్స్‌ను తీసుకెళ్లింది. అయితే జట్టు స్కోరు 116 వద్ద రెండో వికెట్‌గా వెనుతిరిగింది. తరువాత మూడో వికెట్‌గా 140 వద్ద దులానీ, నాలుగో వికెట్‌గా 147 పరుగుల వద్ద హర్షిత సమరవిక్రమ (20), ఐదో వికెట్‌గా జట్టు స్కోరు 170 వద్ద కవిషా (13) అవుటయ్యారు. చివరి ఓవర్‌లో విజయం కోసం శ్రీలంక 39 పరుగుల చేయాల్సిన స్థితిలో నిలిచారు. అయితే రష్మిక (5) వికెట్ కోల్పోయి 8పరుగులు మాత్రమే చేసింది. దీంతో 20 ఓవర్లు ముగిసే సరికి శ్రీలంక 6 వికెట్ల నష్టానికి 191 పరుగులు మాత్రమే చేయగలిగింది. నిలక్షిక (23), కౌశిని (5) నాటౌట్‌గా నిలిచారు.

స్మృతి మంధాన ప్రపంచ రికార్డు

స్టార్ బ్యాటర్ స్మృతి మంధాన ఓ కీలక మైలురాయిని అందుకుంది. 10వేల పరుగుల క్లబ్‌లో చేరిన రెండో భారత బ్యాటర్‌గా నిలిచింది. శ్రీలంకతో జరిగిన నాలుగో టీ20లో కీలక మైలురాయిని అందుకుంది. అంతర్జాతీయ మహిళల క్రికెట్ చరిత్రలో 10వేల పరుగులు పూర్తి చేసుకున్న రెండో భారత బ్యాటర్‌గా, ఓవరాల్‌గా నాలుగో బ్యాటర్‌గా రికార్డులోకెక్కింది. అత్యధిక పరుగులు చేసిన మహిళా క్రికెటర్ల జాబితాలో స్మృతి కంటే ముందు.. మిథాలీ రాజ్(10,868) అగ్రస్థానంలో ఉంది. అలాగే న్యూజిలాండ్‌కు చెందిన సుజీ బేట్స్(10,652), ఇంగ్లండ్‌కు చెందిన షార్లెట్(10,273) ఉన్నారు.

యమునా నదిలో ఇసుకాసురులు

- బిజెపి పాలిత రాష్ట్రాలైన ఢిల్లీ, యుపిలో అక్రమ తవ్వకాలు

న్యూఢిల్లీ : యమునా నది వెంబడి అక్రమ ఇసుక తవ్వకాలకు అడ్డేలేకుండా పోయింది. ముఖ్యంగా బిజెపి పాలిత రాష్ట్రాలైన ఢిల్లీ, ఉత్తరప్రదేశ్‌లో యథేచ్ఛగా ఇసుకాసురులు రెచ్చిపోతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న తవ్వకాలపై దర్యాప్తు చేయాలని పిటిషన్లు దాఖలయ్యాయి. దీనికి ప్రతిస్పందనగా ఏర్పాటు చేసిన కమిటీ గుర్తించిన తీవ్రమైన పర్యావరణ ఉల్లంఘనలను జాతీయ హరిత ట్రిబ్యునల్ (ఎన్‌జిటి) పరిగణనలోకి తీసుకుంది.

మైనింగ్ శాఖ, కాలుష్య నియంత్రణ అధికారులతో కూడిన సంయుక్త కమిటీ ఈ నెల ప్రారంభంలో నివేదిక సమర్పించింది. లీజు తీసుకున్న ప్రాంతానికి భిన్నంగా ఇసుక తవ్వకాలు జరుపుతున్నట్లు నివేదికలో ప్రస్తావించింది. దేశ రాజధానిలో గాలి నాణ్యత క్షీణిస్తుండటాన్ని ఎదుర్కోవడానికి విధించిన నిబంధనలను ఉల్లంఘించడం వంటి అనేక సంఘటనలను వెల్లడించింది. మైనింగ్, సంబంధిత కార్యకలాపాలను పూర్తిగా మూసివేయాలని ఆదేశించే గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ (జీఆర్‌ఏపీ) యొక్క దశ-3 అమలులో ఉన్న కాలంలో కూడా కంపెనీ మైనింగ్ కొనసాగించిందని ప్యానెల్ కనుగొంది. అలాగే, అనధికార ర్యాంప్‌ల నిర్మాణం , నదీగర్భంలో 15-20 అడుగుల లోతు వరకు తవ్వకాలను కూడా నివేదిక గుర్తించింది. ఈ నివేదికను పరిగణనలోకి తీసుకున్న ఎన్‌జిటి పిటిషన్‌పై తమ స్పందనను దాఖలు చేయడానికి సంబంధిత అన్ని పార్టీలకు నాలుగు వారాల గడువు ఇచ్చింది . ఈ అంశాన్ని మార్చి 17కి జాబితా చేసింది.

అత్యాచార దుండగుడు కుల్దీప్ సింగ్ సెంగర్ బెయిల్ రద్దు చేయాలి

- జంతర్‌మంతర్ వద్ద బాధితురాలు, కుటుంబ సభ్యులు, విద్యార్థులు ఆందోళన

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

బిజెపి మాజీ ఎమ్మెల్యే కుల్దీప్ సింగ్ సెంగర్ బెయిల్ రద్దు చేయాలని ఉన్నావో అత్యాచార బాధితురాలు, ఆమె కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. అత్యాచార కేసులో సెంగర్‌కు ఢిల్లీ హైకోర్టు జీవిత ఖైదును నిలిపివేయడాన్ని వ్యతిరేకిస్తూ ఆదివారం నాడిక్కడ జంతర్ మంతర్‌లో విద్యార్థులతో కలిసి బాధితురాలు, ఆమె కుటుంబం ఆందోళన చేపట్టారు. విద్యార్థి సంఘాలు, జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయ విద్యార్థులు వారికి మద్దతు తెలిపారు. "ఉన్నావ్ నిరసన బాధితురాలికి సంఘీభావం ప్రకటించండి", "అత్యాచార సంస్కృతిని అంతం చేయాలని డిమాండ్ చేయండి", "రేపిస్ట్ బిజెపి మాజీ ఎమ్మెల్యే కుల్దీప్ సింగ్ సెంగర్ బెయిల్ రద్దు చేయండి" అనే బ్యానర్లతో ఆందోళన చేపట్టారు. శాంతియుతంగా జరుగుతున్న ఆందోళన వద్దకు మెడలో కాషాయ కండువాలు ధరించిన కుల్దీప్ సింగ్ సెంగర్‌కు మద్దతుదారుల బృందం ఒక్కసారిగా దూసుకొచ్చింది. "నేను కుల్దీప్ సెంగర్‌కు మద్దతు ఇస్తున్నాను" అని రాసి ఉన్న బ్యానర్‌ను ప్రదర్శించారు. దీంతో అక్కడ ఒక్కసారిగా ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. దీంతో పోలీసులు జోక్యం చేసుకుని వారిని అక్కడి నుండి పంపించేశారు.. ఈ సందర్భంగా బాధితురాలు మాట్లాడుతూ "సుప్రీంకోర్టు న్యాయం చేస్తుందని నాకు నమ్మకం ఉంది. నేను ప్రతి మహిళ తరపున గొంతు విప్పుతున్నాను. సిబిఐ ఇంతకు ముందే ఇలా చేసి ఉంటే, నాకు న్యాయం జరిగి ఉండేది. కోర్టు బెయిల్ తిరస్కరించేది. నా తండ్రిని చంపారు.. నా కుటుంబ సభ్యులు చంపబడ్డారు. కుటుంబ సభ్యులు, సాక్షుల భద్రతను తొలగించారు. నా భర్తను ఉద్యోగం నుండి తొలగించారు. మేము నిరుద్యోగులం. మేము ఎక్కడికి వెళ్తాము? నా పిల్లలు ఇంట్లో సురక్షితంగా లేరు" అని పేర్కొన్నారు. బాధితురాలి తల్లి మాట్లాడుతూ "నన్ను రక్షించాల్సిన వారే నాపై దౌర్జన్యం చేశారు. న్యాయం కోసం పోరాడుతూ నా భర్త, కుటుంబాన్ని కోల్పోయాను. అయినా నాకు సుప్రీంకోర్టుపై నమ్మకం ఉంది. ఈ కేసులో న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నాను" అని అన్నారు. జెఎన్‌యుఎస్‌యు అధ్యక్షురాలు అదితి మాట్లాడుతూ నిందితులను రక్షించే విధానాన్ని ఖండించారు. "హత్రాస్ నుండి ఉన్నావ్ వరకు అత్యాచారం చేసిన వారిని దండలు వేసి రక్షించడం, న్యాయం కోరినందుకు మహిళా బాధితులను చంపడం, బెదిరించడం, నిర్బంధించడం వంటివి పదే పదే మనం చూస్తున్నాం" అని అన్నారు. కుల్దీప్ సింగ్ సెంగర్‌కు జైలు శిక్ష నిలిపివేయడం వెంటనే రద్దు చేయాలని, బాధితురాలికి రక్షణ కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు.

నేడు సుప్రీంలో విచారణ..

ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వులను సవాలు చేస్తూ ఇద్దరు న్యాయవాదులు దాఖలు చేసిన పిటిషన్, సిబిఐ దాఖలు చేసిన పిటిషన్‌ను నేడు (సోమవారం) సుప్రీంకోర్టు విచారించనుంది. కాజ్ లిస్ట్ ప్రకారం, ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జెకె మహేశ్వరి, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్‌లతో కూడిన ముగ్గురు న్యాయమూర్తుల ధర్మాసనం విచారించే అవకాశం ఉంది.

ఇళ్లు కూల్చివేతపై ఆగ్రహం

- బెంగళూరు నార్త్ జిల్లాలో ఘటన
- కర్ణాటక ప్రభుత్వం తీరు సరికాదన్న డివైఎఫ్ఐ నేతలు

బెంగళూరు : కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం బెంగళూరులో జరిపిన కూల్చివేతలను డివైఎఫ్ఐ బృందం ఆదివారం పరిశీలించింది. కూల్చివేతలు జరిగిన ఉత్తర బెంగళూరులోని కోగిలు ప్రాంతంలోని వసీ లేవుట్, ఫకీర్ కాలనీని ఎంపి (రాజ్యసభ), డివైఎఫ్ఐ అధ్యక్షులు ఎఎ రహీమ్ నేతృత్వంలోని బృందం పర్యటించింది. ఈ నెల 20న తెల్లవారుజామున గ్రేటర్ బెంగళూరు అథారిటీ అధికారులు భారీగా పేదల ఇళ్లు కూల్చేశారు. ముందస్తు నోటీసు లేకుండా జెసిబీలు తీసుకొచ్చి నివాసాలను ధ్వంసం చేశారు. ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకపోగా కనీసం డాక్యుమెంట్లు, వస్తువులు తీసుకోవడానికి కూడా అవకాశం ఇవ్వలేదని హనుమంతరావు ఆవేదన వ్యక్తం చేశారు.. 30 సంవత్సరాలకు పైగా 400 పేద కుటుంబాలు అక్కడే నివసిస్తున్నారన్నారు. బాధితులతో రహీం మాట్లాడి, వారి సమస్యలను ఆలకించారు. బాధితులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం క్రూరమైన కూల్చివేతలతో వందలాది కుటుంబాలను నిరాశ్రయులను చేసిందని విమర్శించారు. ఈ కూల్చివేతలను అమానవీయ పద్ధతిలో చేపట్టడాన్ని ఆయన ఖండించారు. తదుపరి కూల్చివేతలను ప్రభుత్వం తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. బాధితులందరికీ తక్షణమే పునరావాసం కల్పించాలని రహీం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అయితే అధికారులు సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్రాజెక్ట్ కోసం ఈ చర్య తీసుకున్నామని ప్రకటించారు. దీనిపై కేరళ సిఎం పినరయ్ విజయన్ కూడా కాంగ్రెస్ ప్రభుత్వ తీరును విమర్శించారు. ప్రభుత్వం తక్షణం పునరావాసం కల్పించాలని, నష్టపరిహారం ప్రకటించాలన్నారు.

మయన్మార్‌లో ఐదేళ్ల తర్వాత తొలి దశ ఎన్నికలు ప్రారంభం

- ఎన్నికలకు దూరంగా అంగ్‌సాన్ సూకీ

యాంగూన్ : మయన్మార్‌లో ఐదేళ్ల సైనిక పరిపాలన తర్వాత మొదటిసారిగా సాధారణ ఎన్నికలు ఆదివారం ప్రారంభమయ్యాయి. దేశంలోని పలు ప్రాంతాల్లో అంతర్గత ఘర్షణల మధ్య తొలి దశ పోలింగ్ నిర్వహించారు. ఈ ఎన్నికల్లో మొదటిసారిగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను వినియోగించడం విశేషం. మయన్మార్ రాజధాని నేపిదావ్‌తో పాటు యాంగూన్ వంటి ప్రధాన నగరాల్లోని పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎన్నికల నేపథ్యంలో యాంగూన్ వీధుల్లో సైనిక వాహనాలు మోహరించాయి. ప్రతిఘటన గ్రూపుల నుండి ముప్పు పొంచి ఉందన్న హెచ్చరికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద భారీగా భద్రతా బలగాలను మోహరించారు.

అంగ్ సాన్ సూకీ దూరం

మయన్మార్ ప్రజాస్వామ్య నాయకురాలు, 80 ఏళ్ల అంగ్ సాన్ సూకీ ఈ ఎన్నికల్లో పాల్గొనడం లేదు. 2021 ఫిబ్రవరిలో సైనిక తిరుగుబాటు తర్వాత ఆమెను నిర్బంధించిన జుంటా ప్రభుత్వం ఆమెకు 27 ఏళ్ల జైలు శిక్ష విధించింది. ఆమె నేతృత్వంలోని 'నేషనల్ లీగ్ ఫర్ డెమోక్రసీ' (ఎన్‌ఎల్‌డి) పార్టీని సైన్యం 2023లో రద్దు చేసింది. దీంతో ఈ ఎన్నికల విశ్వసనీయతపై అంతర్జాతీయంగా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రధాన ప్రతిపక్ష పార్టీలు ఈ ఎన్నికలను బహిష్కరించాలని పిలుపునిచ్చాయి. సైనిక మద్దతు ఉన్న 'యూనియన్ సాలిడారిటీ అండ్ డెవలప్‌మెంట్ పార్టీ' విజయం సాధించేలా ఈ ఎన్నికలను రూపొందించారని విమర్శకులు ఆరోపిస్తున్నారు.

విస్తీర్ణం హెచ్చు తగ్గులపై నచ్చజెప్పేదెలా?

(మొదటిపేజి తరువాయి)

విఆర్‌ఓలు పలువురి భూ యజమానులకు సంబంధించిన విస్తీర్ణాన్ని అంతా కలిపి ఒకే జాయింట్ ఎల్‌పిఎమ్ కింద నెంబరును కేటాయించారు. దీంతో రైతులు బ్యాంకుల్లో రుణాలు తీసుకోవాలన్నా, ఆయా భూములను మార్టిగేజ్ చేసేందుకు వీలు కాక, చివరికి అమ్ముకోవాలన్నా రిజిస్ట్రేషన్ సమస్య తలెత్తడంతో భూ యజమానులు తీవ్ర ఇక్కట్లకు గురయ్యారు. ఇదే సందర్భంలో భూ యజమాని ఫోటో, లేక పేర్లు తప్పు లాంటి చిన్న చిన్న సవరణలకు సంబంధించిన అర్జీలను కొంత మేర పరిష్కరించినప్పటికీ మేజర్ సమస్యలు నేటికీ కొనసాగుతూనే ఉన్నాయి. దరఖాస్తు చేసుకున్న రైతులకు సంబంధించి కొంత మేర ప్రభుత్వ యంత్రాంగంలో కదలిక వచ్చినప్పటికీ , నిరక్ష్యరాస్యులైన భూ యజమానులు సవరణ కోసం దరఖాస్తు చేయని వారి భూములు నేటికీ యథాతదంగానే రికార్డుల్లో కొనసాగుతున్నాయి. జాయింట్ ఎల్‌పిఎమ్‌ల సమస్య భూ యజమానులకు శాపంగా మారిందనడంలో ఎటువంటి సందేహం లేదు.

హలో కార్మికా చలో విశాఖ

విజయనగరంలో కోలాటం ప్రదర్శిస్తున్న మహిళలు

పాతగాజువాకలో రెడ్ షర్ట్ వలంటీర్ల కవాతును ప్రారంభిస్తున్న సిఐటియు సీనియర్ నాయకులు ఎన్.రామారావు

కోలాటంతో కదలిక..

ప్రజాశక్తి-విజయనగరం టౌన్, పార్వతీపురం మన్యం

విజయనగరంలో కోలాటంతో ప్రచారం చేస్తూ సిఐటియు మహాసభను జయప్రదం చేయాలని కోరుతున్నారు.ఆదివారం కోట జంక్షన్ నుంచి మూడులాంతర్లు మీదుగా గంటస్తంభం వరకు ఈ కోలాట ప్రదర్శన జరిగింది. కార్మికులు రెడ్ షర్ట్‌లు, మహిళలు ఎరుపు చీరలు ధరించి పాల్గొన్నారు.ప్రదర్శనను ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి టివి రమణ మాట్లాడారు. రాజాంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కె సురేష్ ఆధ్వర్యాన బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎస్ కోటలో ఆటో ప్రచారం చేశారు. పార్వతీపురం మన్యంజిల్లా గుమ్మలక్ష్మీపురంలో ర్యాలీ నిర్వహించారు

చీరాలలో సిఐటియు అఖిల భారత మహాసభల ప్రచార జాతా

చీరాలలో జాతాకు అడగడుగున ఆహ్వానం

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

సిఐటియు అఖిల భారత మహాసభ జయప్రదం చేయాలని కోరుతూ రెండోవరోజు కొనసాగిన ప్రచార జాతాకు అడగడుగున వివిధ రంగాల కార్మికులు ఆహ్వానం పలికారు. ఈ ప్రచార జాతా కార్యక్రమం ఆదివారం బాపట్ల జిల్లా చీరాల నుంచి సాగింది. కారంచేడు, ఇంకొల్లు, పంగులూరు, అద్దంకి, బల్లికురవ, మార్టూరు, పర్చూరు మండలాల పరిధిలో సాగింది.

కాకినాడ కలెక్టరేట్ వద్ద ప్రారంభమైన జాతా

కాకినాడలో విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

కాకినాడ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రచార జాతాను సిఐటియు జిల్లా అధ్యక్షుడు దువ్వా శేషబాబ్జి జెండా ఊపి ప్రారంభించారు. కలెక్టరేట్ వద్ద ప్రారంభమైన జాతా కాకినాడ సిటీలో వార్పు రోడ్డు, వన్ టౌన్ పోలీస్ స్టేషన్ మీదుగా కుంభాభిషేకం రేవు వద్దకు చేరుకుంది. అనంతరం కాకినాడ సీ పోర్ట్, డీప్ వాటర్ పోర్టులకు వెళ్లింది. అక్కడ వందలాదిమంది పోర్టు కార్మికుల మధ్య జాతా విశిష్టతను, మహాసభ ప్రచారం చేశారు.

నంద్యాల జిల్లా డోన్ జాతాను ప్రారంభిస్తున్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై.ఎల్లయ్య

నంద్యాలలో మూడు జాతాలు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

సిఐటియు ఆలిండియా మహాసభ సందర్భంగా మూడు ప్రచార జాతాలు నంద్యాల జిల్లాలో కొనసాగుతున్నాయి. మొదటి జాతా ఈ నెల 27వ తేదీ శ్రీశైలం నియోజకవర్గం వెలుగోడులో ప్రారంభమైన ఆటో జాతా నందికొట్కూరు, పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల మండలంలో శనివారం ముగిసింది. ఈ నెల 27న నంద్యాల జిల్లా కేంద్రంలో ప్రారంభమైన జీపు జాతా నంద్యాల, శ్రీశైలం, ఆళ్లగడ్డ నియోజకవర్గాల్లోని ఆయా మండలాల్లో కొనసాగింది. డోన్ నుండి ఆదివారం మరోజాతాను జిల్లా ఉపాధ్యక్షులు వై.యల్లయ్య, శివరాంలు ప్రారంభించారు. ఈ జాతా డోన్, ప్యాపిలి, జలదుర్గం వరకు సాగింది. రాత్రికి కొలిమిగుండ్లకు చేరుకుంది. అక్కడే రాత్రి బస చేసిన జీపు జాతా సోమవారం నుండి కొలిమిగుండ్ల, బనగానపల్లె, బేతంచెర్ల మండలాల్లో సాగనుంది. డోన్‌లో ప్రారంభమైన జాతాలో సిఐటియు నాయకులు ఉన్నారు.

చెమట చుక్కల సంతకం..

శ్రమ కవనంలో వెల్లివిరిసిన సాహితీ సౌరభం

గేయాన్ని ఆలపిస్తున్న నల్లి ధర్మారావు

శ్రమ కవనానికి హాజరైన కవులు, రచయితలు

ప్రజాశక్తి - ప్రత్యేక ప్రతినిధి

శ్రమ కవనంలో సాహితీ సౌరభం వెల్లివిరిసింది. సిఐటియు అఖిల భారత మహాసభ సందర్భంగా ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో గళం వినిపించేందుకు, పదం పాడేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన కవులు, గాయకులు, సాహితీవేత్తలు, సాహితీ ప్రియులతో 'శ్రామిక్ ఉత్సవ్' ప్రాంతం సందడిగా మారింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారంతా కవితలు, కథలు, నవలలపై స్పందనలు, జరుగుతున్న చర్చలు, అంతకు మించి మారుతున్న పరిస్థితులు, కలానికి పదును పెట్టాల్సిన పరిస్థితులపై చర్చించుకున్నారు. అనంతరం ప్రారంభమైన శ్రమ కవనంలో పాల్గొని కవితలు, గేయాలు వినిపించారు.

'సిరా సుక్కలతో రాసేది చరిత్ర కాదు... మా కండరాల కష్టం చిందించిన చెమట చుక్కలే మా సంతకం. అరచేతి పగుళ్ల సంచుల్లోంచి పుట్టించిన అక్షరాలే మా హక్కుల సాక్ష్యం' అంటూ కార్మికుల కష్టనష్టాలు, వాటికోసం శ్రమజీవులు చేసే పోరాటాలే చరిత్రను సృష్టిస్తాయంటూ వర్ణించారు. కార్మికుల శ్రమ, వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, అందులో నుంచి పోరాటాల్లోకి దిగిన తీరును కర్నూలుకు చెందిన కవి పిల్లా కుమారస్వామి వివరించారు.

'అప్పన్న తనామనా అందరికీ దండాలన్నా... అదాని గూగులుకి అప్పనంగా భూములన్నా... పంచ గ్రామాలోళ్ల పట్టాలడిగితే ఏళ్లు గడిచినాగానీ ఏలినోళ్లు తేల్చరు.. అడిగిందే తడువుగా అడుగులకు మడుగులొత్తుతూ అదానికి రాసిచ్చేస్తారు కొండలు' అంటూ సహజ వనరులను కార్పొరేట్లకు ప్రభుత్వం కట్టబెట్టే తీరుపై ప్రముఖ కవి, గాయకుడు నల్లి ధర్మారావు ఆలపించిన పాట సభికులను కట్టిపడేసింది. ఇలా ఒకరు ఇద్దరు కాదు.. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వందలాదిగా కదిలివచ్చిన కవులు, గాయకులు ఉదయం పది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు తమ గళం వినిపించారు.

శ్రామిక ఉత్సవ్‌లో గర్బా నృత్యాన్ని ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్న గుజరాత్ కళాకారులు

యానాం రీజెన్సీ కార్మికుల
వీరోచిత పోరాటం

జనవరి నాటికి 13 ఏళ్లు

ప్రజాశక్తి- కాకినాడ ప్రతినిధి

తీవ్రమైన నిర్బంధాన్ని, అణచివేతను ప్రతిఘటిస్తూ, కార్మికులు కలసికట్టుగా సాగించిన వీరోచిత పోరాటం- యానాం రీజెన్సీ సిరామిక్స్ కార్మికుల పోరాటం. పరిశ్రమలో 2012 జనవరి 27న జరిగిన ఘటనకు 2026 జనవరితో 13 ఏళ్లు అవుతున్నాయి. నాటి ఘటన కార్మికుల కళ్ల ముందు ఇంకా కదలాడుతూనే ఉంది. యాజమాన్యం నిరంకుశ ధోరణి కారణంగా పోలీసు కస్టడీలో మృతి చెందిన మచ్చా మురళీమోహన్ కుటుంబంతో పాటు పోలీసుల కాల్పుల్లో తీవ్రంగా గాయపడిన కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వాల నుంచి ఎటువంటి సాయమూ అందలేదు. నాటి నుంచి నేటివరకూ సిఐటియు ఆధ్వర్యాన కార్మికులు న్యాయం కోసం పోరాడుతూనే ఉన్నారు.

యూనియన్ ఏర్పాటును వ్యతిరేకించిన యాజమాన్యం

1984లో యానాంలో స్థాపించిన రీజెన్సీ సిరామిక్స్ ఫ్యాక్టరీలో సుమారు మూడు వేల మందికి పైగా కార్మికులు పని చేసేవారు. ఫ్యాక్టరీ లాభాలను ఆర్జిస్తున్నా కార్మికులకు కనీస వేతనం, చట్టాల అమలు వంటివి లేవు. ప్రశ్నించే వారిపై యాజమాన్యం కక్ష సాధింపులకు దిగేది. దీంతో, కార్మికులు 2011లో రీజెన్సీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్‌ను ఏర్పాటు చేసుకున్నారు. మచ్చా మురళీమోహన్‌ను అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. ఇది గిట్టని యాజమాన్యం మురళీమోహన్‌తో సహా సుమారు 50 మందిని విధుల నుంచి తొలగించింది. తప్పనిసరి పరిస్థితుల్లో 2012 జనవరి రెండు నుంచి కార్మికులు సమ్మెకు దిగారు. అయినా, యాజమాన్యం తన అణచివేత చర్యలను ముమ్మరం చేసిందే తప్ప... పరిస్థితిని చక్కదిద్దే పని చేయలేదు. పుండు మీద కారం చల్లినట్టు జనవరి 27న యాజమాన్యం పోటీ కార్మికులను పనిలోకి దింపింది. అడ్డుకున్న కార్మికులపై తీవ్రమైన లాఠీఛార్జి చేయించింది. ఈ క్రమంలోనే కార్మిక నాయకుడు మచ్చా మురళీమోహన్ లాకప్ డెత్‌కు గురయ్యారు. ఇది కార్మికుల్లో తీవ్ర ఆగ్రహావేశాలకు దారి తీసింది. యూనియన్ ఏర్పాటును అడ్డుకోవటంతో పాటు సంఘ నాయకుడిని పొట్టన పెట్టుకోవటంతో ప్రవాహంలా కదలి ఫ్యాక్టరీని చుట్టుముట్టారు. పోలీసులు పెద్దసంఖ్యలో మోహరించి, కార్మికులపై విరుచుకుపడ్డారు. కాల్పులకు తెగించారు. పోలీసు కాల్పుల్లో తొమ్మిది మంది కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు.

కార్మికులపై తప్పుడు కేసులు

ఈ సంఘటనలో పలువురు కార్మికులపై పోలీసులు తప్పుడు కేసులు బనాయించారు. 55 మందిని అక్రమంగా అరెస్టు చేసి సబ్ జైలుకు తరలించారు. రెండు నెలల పాటు శిక్షను అనుభవించిన కార్మికులు కండిషన్ బెయిల్‌పై విడుదలయ్యారు. కార్మికులు రోజూ కాకినాడ, పాండిచ్చేరిలోని స్టేషన్లలో సంతకాలు చేయాల్సి వచ్చింది. ఆ కాలంలో సిఐటియు కార్మికులకు ఆశ్రయం కల్పించింది. కోర్టు ఖర్చులను సైతం భరించింది. 225 మంది కార్మికులపై ఇంకా కేసులు నడుస్తున్నాయి. చట్టాలను, కార్మిక హక్కులను గౌరవించని యాజమాన్యాలు ఎంతటి దౌర్జన్యానికైనా తెగిస్తాయనటానికి ఈ సంఘటన ఒక ఉదాహరణ. అణచివేత చర్యలతో కార్మిక పోరాటాలను అడ్డుకోలేరని చెప్పటానికి యానాం రీజెన్సీ కార్మికుల వీరోచిత పోరాటం తిరుగులేని నిదర్శనం.

తుది విజయం కోసం పోరాటం



సిఐటియు ఆధ్వర్యంలో అనేక కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీలు అఖిలపక్షంగా ఏర్పడ్డాయి. రీజెన్సీ కార్మికులకు అండగా నిలబడ్డాయి. అఖిలపక్షం కృషి వల్లే సిబిఐ రంగంలోకి వచ్చింది. రీజెన్సీ ఘటన అనంతరం వందల సంఖ్యలో కార్మికులు చెదిరిపోయారు. మూడు నాలుగు నెలల అనంతరం వారు స్వస్థలాలకు చేరుకోగలిగారు. నేటికీ కేసు కొనసాగుతోంది. మురళీమోహన్ హత్య కేసులో తీర్పు నేటికీ రాలేదు. కాల్పుల్లో గాయపడిన వారికీ న్యాయం జరగలేదు. పరిహారమూ లభించలేదు. తుది విజయం కోసం ఇంకా పోరాడుతూనే ఉన్నాం.

- దువ్వా శేషబాబ్జి, సిఐటియు జిల్లా అధ్యక్షుడు, కాకినాడ

పిలుస్తోంది కార్మిక ఉద్యమాల విశాఖ...

శ్రామిక ఉత్సవ్‌లో కళా ప్రదర్శనలు అదరహో...

ప్రజాశక్తి- భీమునిపట్నం (విశాఖపట్నం)

అక్కడ కార్మిక ఉత్తేజం ఉరకలెత్తింది. కష్టజీవుల బతుకు ముఖచిత్రం ప్రతిబింబించింది. వివిధ నృత్య రూపాలు సందడి నింపాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై చైతన్యం రేకెత్తించాయి. మానవ జీవితంలో శ్రమ పాత్రను కళ్లెదుట చూపాయి. విశాఖలో జరగనున్న సిఐటియు అఖిలభారత మహాసభ సన్నాహాల్లో భాగంగా నిర్వహిస్తున్న 'శ్రామిక ఉత్సవ్'లో ఆవిష్కృతమైన దృశ్యాలు ఇవి! 'పిలుస్తోంది కార్మిక ఉద్యమాల విశాఖ.. అమరుల త్యాగాలతో ఎరుపెక్కే పతాక' అంటూ కళాకారులు మంగరాజు అధ్వర్యంలో బృందం ఆలపించిన గేయం విశాఖలో జరుగుతున్న కార్మికోద్యమాల విశిష్టతను, ఆయా ఉద్యమాలకు నాయకత్వం వహిస్తున్న సిఐటియు గొప్పతనాన్ని కళ్లముందుంచింది. 'శ్రమ జీవే జగతికి మూలం.. శ్రమటోడ్చక తరగదు కాలం' అంటూ ఈ దేశానికి, ప్రపంచానికి సంపద సృష్టించే శ్రమ జీవుల త్యాగాన్ని గుర్తు చేస్తూ కళాకారులు ఆలపించిన పాట ఎంతగానో ఆకట్టుకుంది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్స్ వల్ల కార్మికవర్గానికి ఏ విధంగా నష్టం జరుగుతుంది, కార్పొరేట్లు ఎలా లాభపడతారు, కార్మికులు ఎన్నో త్యాగాలు చేసి సాధించుకున్న చట్టాలు ఎలా నీరుగారుతున్నదీ తెలిపేలా ప్రజానాట్యమండలి కళాకారులు చంటి రాసిన 'లేబర్ కోడ్‌ల ఉచ్చు, కార్మిక భవితకు చిచ్చు' అన్న పాట కార్మికుల హక్కులను పాలకులు ఎలా హరిస్తున్నదీ తెలియజెప్పింది. 'కష్టజీవి కళ్లల్లోన.. కూలి నాలి గుండెల్లోన, కార్మికులకు అండగా లేచినట్టు సంఘమిది' అంటూ ప్రజానాట్య మండలి కళాకారుడు జగన్ నేతృత్వంలో కళాకారుల బృందం పాడిన పాట ఉత్సవ్‌లో పాల్గొన్న వారిని హత్తుకుంది. కార్మికుల హక్కులకు నష్టం వాటిల్లిన ప్రతి సందర్భంలోనూ సిఐటియు ఎలా అండగా ఉన్నదీ వివరించే పాటను కళాకారులు చక్కగా ఆలపించారు. 'ఆజాదీ.. ఆజాదీ' పాటకు విశాఖ యువ కళాకారులు లయబద్ధంగా నర్తించారు. మతోన్మాద పాలన నుంచి స్వేచ్ఛ కావాలని నినదించారు. అసంఘటిత రంగ కార్మికులకు సిఐటియు అండగా ఉంటున్న విధానాన్ని పాట రూపంలో మరికొంత మంది కళాకారులు తెలియజెప్పారు. 'ఏమౌతుందో మన భారత దేశం, ఏమవనుందో మన అందరి భవితవ్యం' అంటూ గాయకుడు అప్పన్న ఆధ్వర్యంలో కళాకారులు ఆలపించిన గేయం ప్రస్తుతం దేశంలో ప్రతి ఒక్కరూ ఆందోళన చెందేలా జరుగుతున్న పరిణామాలను తెలియజెప్పింది. మత్స్యకారుల జీవన విధానాన్ని స్పృశించేలా భీమిలికి చెందిన కళాకారుడు పోతురాజు అధ్వర్యంలో కళాకారులు ప్రదర్శించిన 'జాలరి నృత్యం'కు చప్పట్ల వర్షం కురిసింది. ప్రజానాట్య మండలి రాష్ట్ర నాయకులు పి.మంగరాజు, ఐవి, జగన్, అప్పన్న, జిల్లా నాయకులు మౌలాలి, చంటి, రమణ తదితర కళాకారులు ఆలపించిన విప్లవ గేయాలు ఆకట్టుకున్నాయి. రేలారేరేలా జానకిరామ్ బృందం జానపద గీతాలు, నృత్యాలు శ్రామిక ఉత్సవ్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గుజరాత్ కళాకారుల గర్బా నృత్య ప్రదర్శనను ప్రజలు ఆసక్తిగా తిలకించారు.

నెల్లూరులో మహిళల కోలాట బృందం

విజయవాడ వన్‌టౌన్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న సిఐటియు నాయకులు

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68